ఐదేళ్ల వైసీపీ పాలనలో జిల్లాపై తీవ్ర నిర్లక్ష్యమే కొనసాగింది. గత ఎన్నికల ప్రచారంలోనూ, అంతకు ముందు ఓదార్పు యాత్ర పేరుతో జిల్లాలో పర్యటన సాగించిన సమయంలోనూ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హామీలు గుప్పించారు. తీరా గెలిచాక మాట తప్పి మడమ తిప్పేశారు. ముఖ్యమంత్రి హోదాలో జిల్లాకు వచ్చిన ప్రతిసారీ అనేక ప్రగతి పనులు చేస్తానని ప్రగల్భాలు పలికారు. కానీ శాశ్వత అభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక రంగాలకు సంబంధించి ఏఒక్క అంశంలోనూ నిర్దిష్ట చర్యలు తీసుకోలేదు. సాగు, తాగునీటి రంగాలను తీవ్ర నిర్లక్ష్యం చేశారు. పారిశ్రామిక ప్రగతిని పట్టించుకోకుండా గాలికొదిలేశారు. చివరకు గత ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీ అందించిన పశ్చిమప్రాంత ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జిల్లా విభజన చేశారు. మరోసారి ఎన్నికలలో తన పార్టీని గెలిపించాలంటూ మేమంతా సిద్ధం పేరుతో కార్యకర్తలను, ప్రజలను కలుసుకొనేందుకు ఆది, సోమవారాల్లో జగన్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు ఏమి చేశావు జగన్? గతంలో ఇచ్చిన హామీలు ఒక్కటైనా నేరవేర్చావా? అసలు అవి కనీసం గుర్తున్నాయా? అని ప్రజానీకం ప్రశ్నిస్తోంది.





ముందుకు కదలని రాయవరం వద్ద వైద్యశాల నిర్మాణ పనులు



వెక్కిరిస్తున్న ట్రిపుల్ ఐటీ శిలాఫలకం



ఊసేలేని ఎంఎస్ఎంఈ పార్కు (నిమ్జ్)

గుర్తున్నాయా జగన్..!

ఒక్క హామీనీ నెరవేర్చని సీఎం



పూర్తిగాని వెలిగొండను ప్రారంభించి చుక్కనీరు లేని కాలువను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి (ఫైల్)

వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే శిలాఫలకం ఆవిష్కరణ

గుండ్లకమ్మ గేట్ల మరమ్మతులకు దిక్కులేదు

ఊసేలేని పారిశ్రామిక కారిడార్, నిమ్జ్

ఒక్క ఇటుకా పడని వర్సిటీ, ట్రిపుల్ ఐటీ నిర్మాణాలు

ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జిల్లా విభజన

పశ్చిమాన నిత్యం దాహం కేకలు

ముడిపడని వాటర్ గ్రిడ్

ఒంగోలులో తాగునీటి పథకాలదీ అదే పరిస్థితి

నేడు, రేపు ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

మరోసారి ఓట్ల కోసం సిద్ధం పేరుతో రాక


ఒంగోలు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : ప్రకాశం జిల్లాలో పేరులో తప్ప అభివృద్ధి, ప్రజల జీవితాల్లో వెలుగులు లేవన్నది నిర్వివాదాంశం. వ్యవసాయం, పాడి పరిశ్రమ ఇక్కడి ప్రజల జీవనాధారం కాగా అందుకు ఉపకరించే సాగునీటి సౌకర్యం పరిమితం. అత్యధిక ప్రాంతాల్లో తాగునీటి ఇక్కట్లు ఏడాది పొడవునా ఉంటాయి. ఇక శ్రమచేసే ప్రజానీకం ఉన్నప్పటికీ పనులు లేక ఉపాధి మార్గాలు కనిపించక జిల్లా నుంచి వలసలు భారీగా ఉంటున్నాయి. విద్య, వైద్యం, మెరుగైన రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. ఇలాంటి పరిస్థితులు ఉన్న జిల్లాలో గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో ఆయా రంగాలలో చేసిన కృషి వల్ల కొంత ఊరట కలిగింది. అయితే వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఏఒక్క రంగంపైనా దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. అన్నింటా తీవ్ర నిర్లక్ష్యమే కొనసాగింది. గత ఎన్నికల ప్రచారంలోనూ, అంతకు ముందు ఓదార్పు యాత్ర పేరుతో జిల్లాలో పర్యటించిన సమయంలోనూ, ఇతరత్రా పలు సందర్భాల్లో జిల్లా అభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక రంగాల అభివృద్ధిపై జగన్ అనేక హామీలు ఇచ్చారు. ప్రజల సమస్యలపై మాట్లాడారు. అయితే అధికారంలోకి వచ్చాక వాటిలో ఏ ఒక్క దానినీ పట్టించుకున్న పరిస్థితి లేదు.

సాగునీటి రంగంపై నిర్లక్ష్యం

కీలకమైన సాగు నీటిరంగంపై అవసరమైన స్థాయిలో కూడా జగన్ ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. వెలిగొండపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించింది. గత టీడీపీ ప్రభుత్వ కాలంలో ఆ ప్రాజెక్టు నిర్మాణంపై దాదాపు రూ.1,500 కోట్లు ఖర్చు చేయగా వైసీపీ హయాంలో కేవలం రూ.950 కోట్లు మాత్రమే వెచ్చించారు. 2022లోనే కృష్ణాజలాలను వెలిగొండకు తెచ్చే అవకాశం ఉన్నప్పటికీ నిధులు విడల్చకపోవడంతో నీటిని తీసుకురాలేకపోయారు. నిర్వాశితుల పునరావాసాన్ని అసలు పట్టించుకోలేదు. ఎన్నికల్లో లబ్ధి కోసం నీరు ఇవ్వకుండా, నిర్వాశితులను తరలించకుండా టన్నెళ్లు జాతికి అంకితం పేరుతో గత నెలలో శిలాఫలకాలను ఆవిష్కరించి వెళ్లారు. తూర్పుప్రాంతంలో కీలకంగా ఉన్న గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్వహణను గాలికొదిలేశారు. కనీసం గేట్ల మరమ్మతులు కూడా పట్టించుకోక వరుసగా రెండేళ్లు అవి కొట్టుకుపోయి ఆయకట్టుకు నీరు లేక కోట్లాది రూపాయాలను రైతులు నష్టపోయే పరిస్థితిని కల్పించారు. అలాగే మోపాడు రిజర్వాయర్ కట్టలకు రంధ్రాలు పడి నీరు పోతున్నా.. అనేక ఎత్తిపోతల పథకాలు మూలనపడ్డా, వందలాది చెరువులు మరమ్మతుల కోసం ఎదురుచూస్తున్నా పట్టించుకున్న పరిస్థితి లేదు.

ప్ర'గతి'లేని పారిశ్రామిక రంగం

జిల్లాలో ఉపాధి అవకాశాలు ఏమాత్రం లేక వలసలు తీవ్రమైన నేపథ్యంలో గతంలో కాంగ్రెస్ కాలంలో కనిగిరి ప్రాంతంలో నిమ్జ్, టీడీపీ హయాంలో దొనకొండ పారిశ్రామిక కారిడార్, ఎంఎస్ఎంఈ పార్కులు, ఇతరత్రా మంజూరయ్యాయి. భూసేకరణ ప్రక్రియ జరిగింది. పలు కంపెనీల వారు పెట్టుబడులు పెట్టేందుకు పరిశీలన చేశారు. కానీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. అంతో ఇంతో ఉపాధి కల్పిస్తున్న గ్రానైట్ పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టారు.



గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోవడంతో వృథాగా పోతున్న నీరు (ఫైల్)

ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా జిల్లా విభజన

జిల్లా విభజన ప్రజల ఆకాంక్షలకు పూర్తి విరుద్ధంగా జరిగిందన్న విమర్శలు అన్ని ప్రాంతాల నుంచి వచ్చాయి. జిల్లా కేంద్రం ఒంగోలుకు 30నుంచి 50 కి.మీ. దూరం లోపు ఉన్న అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ఇతర జిల్లాల్లో చేర్చి 100 నుంచి 150 కి.మీ దూరం ఉండే పశ్చిమ ప్రాంతాన్ని ప్రకాశంలోనే ఉంచారు. గత ఎన్నికలలో పశ్చిమప్రాంత ప్రజలు వైసీపీకి పట్టం కట్టారు. అక్కడి ప్రజలు మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా కోసం పోరాడారు. అయినా జగన్ ప్రభుత్వం చెవికెక్కపోవడంతో సుదూర ప్రాంతంలో ఉన్న ఒంగోలుకు ఆప్రాంత ప్రజానీకం రావాల్సి వచ్చి అగచాట్లు పడుతున్నారు.అలాగే రెవెన్యూ, పోలీస్ డివిజన్ల ఏర్పాటు పలు ప్రాంతాల ప్రజలకు అసౌకర్యంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరోసారి వచ్చే ఎన్నికల్లో ఓట్ల కోసం 'మేమంతా సిద్ధం' పేరుతో జగన్ ఆది, సోమవారాల్లో జిల్లాలో పర్యటించనున్నారు. నెల్లూరు జిల్లా పర్యటన ముగించుకొని శనివారం రాత్రి పొన్నలూరు మండలం జువ్విగుంట క్రాస్ రోడ్డు వద్ద బస చేసిన జగన్ ఆది, సోమవారాల్లో కనిగిరి, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి జగన్ మాయ చేయడానికి వస్తున్నాడని ప్రజలు అంటున్నారు.

విద్య, వైద్యంపై చిన్న చూపు

ఉన్నత స్థాయి విద్య, వైద్య సౌకర్యాలు లేక పొరుగు నగరాలకు, ఇతర రాష్ట్రాలకు విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో గత టీడీపీ ప్రభుత్వ కాలంలో జిల్లాకు ట్రిపుల్ ఐటీ, యూనివర్సిటీ మంజూరయ్యాయి. వాటి నిర్మాణాలకు అప్పటి సీఎం చంద్రబాబు శంకుస్థాపనలు కూడా చేశారు. అయితే ఈ ఐదేళ్ల కాలంలో వాటికి ఒక్క ఇటుక కూడా పెట్టిన దాఖలాలు లేవు. మార్కాపురంలో రూ.500 కోట్లతో చేపట్టిన వైద్య కళాశాలలో ఈఏడాది తరగతులు ప్రారంభించాల్సి ఉన్నా ఒక్క భవన నిర్మాణం కూడా పూర్తి కాలేదు. దోర్నాలలో చేపట్టిన గిరిజన సూపర్ స్పెషాలిటీ వైద్యశాల పనుల్లోనూ పురోగతి లేదు.

ఒంగోలు డెయిరీకి సమాధి

వ్యవసాయం తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న పాడి పరిశ్రమను మరింత సంక్షోభంలోకి నెట్టారు. జిల్లాకు తలమానికంగా ఉన్న ఒంగోలు డెయిరీని ఏకంగా మూసేసి సమాధి కట్టారు. తాను అధికారంలోకి వస్తే ఒంగోలు డెయిరీని లాభాల బాటలో నడిపిస్తానని, పాడిరైతులకు బోనస్ ఇస్తానని చెప్పిన జగన్ తీరా అధికారంలోకి వచ్చాక దానికి సమాధి కట్టారు. గుజరాత్‌కు చెందిన అమూల్ సేవలో తరిస్తూ దాదాపు రూ.1,500 కోట్ల ఆస్తులు ఉన్న డెయిరీని కట్టబెట్టారు.

తాగునీటికి కటకట

అత్యంత కీలకమైన తాగునీటి విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించింది. పశ్చిమప్రాంతంలో వందలాది గ్రామాల్లో వేసవి, వర్షాకాలం తేడా లేకుండా జనం నీటి కోసం ఇక్కట్లు పడుతున్నారు. పలు పట్టణాల్లోనూ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ ఐదేళ్లలో దాదాపు రూ.250 కోట్ల వరకు ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఖర్చుచేయాల్సిన పరిస్థితి నెలకొనడం జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. కేంద్ర భాగస్వామ్యంతో అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ (జేజేఎం) పథకానికి రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు సకాలంలో రాక సగం పనులు కూడా పూర్తి కాలేదు. ఇక పశ్చిమప్రాంతంలో దాహార్తిని తీర్చేందుకు గత టీడీపీ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో చేపట్టిన వాటర్‌గ్రిడ్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది. తూర్పు ప్రాంతంలో ప్రత్యేకించి ఒంగోలుకు 2020 అక్టోబరులో రూ.410 కోట్లతో భారీ పథకాన్ని మంజూరు చేసినా ఇంత వరకూ పనులు ప్రారంభించ లేదు. కొత్తపట్నం ప్రాంతంలో రూ.35 కోట్లతో ప్రకటించిన పథకానికి మంజూరు ఉత్తర్వులు రాలేదు.

ఈత.. కడుపు కోత





- నీటి కుంటలోకి దిగి ఇద్దరు యువకుల దుర్మరణం
- బావమరిదిని రక్షించే క్రమంలో బావ మృతి
- ఇండ్లచెరువులో విషాదం



యువకులు మృతిచెందిన నీటికుంట (ఇన్‌సెట్లో) మృతులు పత్తి వెంకటేశ్వర్లు, మన్నెం వెంకటేశ్వర్లు (ఫైల్)

దొనకొండ, ఏప్రిల్ 6 : ఈత సరదా ఇద్దరి ప్రాణాలు తీసింది. వారి కుటుంబ సభ్యులకు కడుపుకోతను మిగిల్చింది. స్నేహితులతో కలిసి నీటి కుంటలోకి దిగి మునిగిపోయిన బావమరిదిని కాపాడబోయి వరుసకు బావ అయిన యువకుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మండలంలోని పెద్దగుడిపాడు సమీపంలో శనివారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. ఇండ్లచెరువు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పెద్దగుడిపాడు సమీపంలోని పొలాల్లో వ్యవసాయం నిమిత్తం తవ్విన నీటి కుంట వద్దకు మోటార్ సైకిళ్లపై ప్రతిరోజూ ఈతకు వెళ్తుంటారు. ఈక్రమంలో శనివారం వారితోపాటు బంధుత్వంలో వరుసకు బావ, బామ్మర్దులైన మన్నెం వెంకటేశ్వర్లు (25), పత్తి వెంకటేశ్వర్లు (20) ఇద్దరూ కుంట వద్దకు ఈతకు వెళ్లారు. అందరూ సరదాగా ఈత కొడుతుండగా పత్తి వెంకటేశ్వర్లుకు ఈత రాకపోవడంతో నడుముకు తాడు కట్టుకొని నీళ్లలోకి దిగాడు. అకస్మాత్తుగా తాడు తెగిపోవడంతో వెంకటేశ్వర్లు నీళ్లలో మునిగిపోయాడు. దీంతో భయపడిన మిగిలిన యువకులు గట్టుపైకి చేరారు. ఈ సమయంలో మన్నెం వెంకటేశ్వర్లు నీళ్లలో మునిగిపోయిన పత్తి వెంకటేశ్వర్లును రక్షించే క్రమంలో రెండుసార్లు లోతుకు వెళ్లి వెతికినా అతని జాడ కన్పించలేదు. దీంతో ఆందోళనతో మూడోసారి కుంటలో మరింత లోతుకు వెళ్లి తిరిగి పైకి రాలేదు. గట్టుమీద ఉన్న వారు బంధువులకు, గ్రామస్థులకు సమాచారం అందించారు. వారంతా హుటాహుటిన అక్కడికి చేరుకొని కుంటలోకి దిగి వెతుకులాడారు. కొద్దిసేపటికి మన్నెం వెంకటేశ్వర్లు, పత్తి వెంకటేశ్వర్లు మృతదేహాలను బయటకు తీశారు. సమాచారం అందుకున్న ఏఎస్సై శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే గ్రామానికి తరలించిన మృతదేహాలను పరిశీలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు

చేతికంది వచ్చిన కొడుకులు అప్పటి వరకు కళ్లముందు ఉండి గంటల వ్యవధిలోనే అనంతలోకాలకు వెళ్లడంతో ఇరు కుటుంబాల తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. పత్తి వెంకటనారాయణ, సాలమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు పత్తి వెంకటేశ్వర్లు ఉన్నారు. వెంకటేశ్వర్లు ఎనిమిదో తరగతి వరకూ చదువుకున్నాడు. పొలం పనుల్లో తల్లిదండ్రులకు చేదోడువాదుడుగా ఉంటున్న అతని మృతితో ఆ కుటుంబం రోదనలు మిన్నంటాయి. మన్నెం కోటయ్య, పుల్లమ్మ దంపతుల ఒకేఒక్క కుమారుడైన మన్నెం వెంకటేశ్వర్లు బీటెక్ చదివారు. చేతికందిన వారసుడు చేజారిపోయాడని వారు బోరున విలపిస్తున్నారు. ఒకే గ్రామం, ఒకే వీధిలోని బంధువులైన వీరిద్దరూ మృతి చెందడం అందరినీ తీవ్రంగా కలిచి వేసింది.

భగభగ



- ఠారెత్తిస్తున్న భానుడు
- పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు
- పలుచోట్ల 44 డిగ్రీలకుపైన నమోదు
- తల్లడిల్లుతున్న వృద్ధులు, చిన్నారులు



ఒంగోలు (కలెక్టరేట్), ఏప్రిల్ 6 : భానుడు భగభగ మండుతున్నాడు. ఏప్రిల్ ఆరంభంలోనే ఠారెత్తిస్తున్నాడు. ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోతున్నాయి. ప్రధానంగా పశ్చిమప్రాంతంలో ఎండల తీవ్రత అధికంగా ఉంటోంది. శనివారం జిల్లాలోని అనేక ప్రాంతాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో గడపదాటి బయటకు వచ్చేందుకు కూడా ప్రజలు భయపడిపోయారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత కొనసాగింది. ఆసమయంలో పట్టణాల్లోని ప్రధాన రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. ఉక్కపోతతో వృద్ధులు, పిల్లలు తల్లడిల్లిపోయారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో శుక్రవారం 37 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా శనివారం అది 39 డిగ్రీలకు చేరింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తోకపల్లిలో 44.80 డిగ్రీలు, పునుగోడులో 44.70. వెలిగండ్లలో 44.57, వెస్టువీరాయపాలెంలో 44.50. గుంటుపల్లిలో 44.21, వైచెర్లోపల్లిలో 44.04, తిప్పాయపాలెంలో 44.82 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇలా జిల్లాలోని అధిక ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగింది.



మద్దులూరు రోడ్డులో మూసివేసిన మద్యం దుకాణం

మద్యం అమ్మకాలపై ఈసీ ఆంక్షలు

- గడచిన ఏడాది ప్రకారమే ఏరోజుకారోజు విక్రయాలు

కొండపి, ఏప్రిల్ 6: మద్యం అమ్మకాలపై ఈసీ నిబంధనలు విధించింది. గడిచిన ఏడాది ఇదేరోజున ఆయా దుకాణాల్లో ఎంత విలువైన మద్యం అమ్మారో, అంతే మొత్తం విక్రయించాలని ఆంక్షలు పెట్టింది. ఆ నిబంధన శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చిందని మద్యం దుకాణాల సిబ్బంది శనివారం తెలిపారు. కొండపిలో రెండు మద్యం దుకాణాలు ఉన్నాయి. రోజూ రాత్రి 9 గంటల వరకు మద్యం అమ్మకాలు సాగుతాయి. సహజంగా సాయంత్రం 6 నుంచి మద్యం అమ్మకాలు అధికంగా ఉంటాయి. యథాప్రకారం శనివారం సాయంత్రం ఆరు గంటలకు మందుబాబులు దుకాణాలు వద్దకు చేరుకోగా, సిబ్బంది మాత్రం అప్పటికే ఈరోజు అమ్మకం కోటా అయిపోయిందని మూసివేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తాము కోటా ప్రకారం సీసాలను అమ్మేశామని, ఒక వ్యక్తికి ఒక సీసా మాత్రమే విక్రయించామని సిబ్బంది తెలిపారు. మొత్తంగా ఎన్నికల సంఘం మద్యం విక్రయాలను కట్టడి చేసేందుకు ఈ నిబంధన విధించిందని అంటున్నారు.

ఇరిగేషన్ కార్యాలయ సూపరింటెండెంట్‌పై వేటు

- సస్పెండ్ చేసిన కలెక్టర్ దినేష్‌కుమార్
- మద్యం సేవించి శిక్షణకు హాజరుకావడమే కారణం
- 59 మంది పీవోలు, ఏపీవోలకు షోకాజ్ నోటీసులు

ఒంగోలు (కలెక్టరేట్), ఏప్రిల్ 6 : ఒంగోలులోని ఇరిగేషన్ ప్రాజెక్టుల కార్యాలయ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎం. రామారావును కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఈమేరకు శనివారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చారు. ఒంగోలులో శుక్రవారం పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామారావు మద్యం సేవించి హాజరయ్యారు. శిక్షణ తరగతుల సమయంలో గుర్తించిన కలెక్టర్ సీరియస్‌గా తీసుకున్నారు. విచారణకు సంబంధిత అధికారులను ఆదేశించారు. వారు ఇచ్చిన నివేదిక మేరకు రామారావును సస్పెండ్ చేశారు. శిక్షణకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా ఉన్న 59 మంది పీవోలు, ఏపీవోలకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

వైసీపీ బరితెగింపు

అనుమతులు లేకుండా సిద్ధం హోర్డింగ్‌లు

టీడీపీ ఫిర్యాదుతో తొలగించిన అధికారులు

లోపలి పేజీల్లో



నేడు హైదరాబాద్‌లో టీడీపీ కొండపివాసుల ఆత్మీయ సమావేశం

టంగుటూరు, ఏప్రిల్ 6 : హైదరాబాద్‌లో నివాసం ఉండే కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం ఈనెల 7న జరుగుతుందని ఆపార్టీ ప్రతినిధి బ్రహ్మయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పలు రకాల పనులు, చేతివృత్తులు, ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాలు చేస్తూ అక్కడ స్థిరపడ్డ కొండపి నియోజకవర్గ కుటుంబ సభ్యులను కలిసేందుకే ఈప్రత్యేక సమావేశం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, టీడీపీ యువనేత మాగుంట రాఘవరెడ్డి, టీడీపీ ఐటీ వింగ్ ప్రొఫెషనల్ అధ్యక్షురాలు పొడపాటి తేజశ్వని హాజరుకానున్నట్లు బ్రహ్మయ్య వివరించారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని ఎస్‌కేఎస్ఆర్ గార్డెన్స్‌లో ఉదయం 10గంటలకు ఈసమావేశం ప్రారంభమవుతుందన్నారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న కొండపి నియోజకవర్గంలోని టంగుటూరు, కొండపి, జరుగుమల్లి, సింగరాయకొండ, పొన్నలూరు, మర్రిపూడి మండలాల వారంతా హాజరుకావాలని నియోజకవర్గ పార్టీ అధినాయకుల తరుపున బ్రహ్మయ్య కోరారు.

నూకసాని బాలాజీకి భరోసా !

● పిలిపించుకొని మాట్లాడిన లోకేష్

ఆంధ్రజ్యోతి, ఒంగోలు


లోకేష్‌కు బొకే అందజేస్తున్న బాలాజీ

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ రాజకీయ భవితవ్యంపై టీడీపీ భరోసా ఇచ్చింది. ప్రస్తుత ఎన్నికల్లో ఆయనకు పోటీచేసే అవకాశం ఆపార్టీ కల్పించలేకపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం లోకేష్ ఆహ్వానం మేరకు బాలాజీ ఉండవల్లిలో లోకేష్‌ను కలిశారు. ఎన్నికల్లో పోటీకి అవకాశం ఇవ్వలేకపోయినా భవిష్యత్తులో ఇటు పార్టీ, అటు ప్రభుత్వపరంగా మంచి అవకాశం ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. అనంతరం ఒంగోలు లోక్‌సభ పరిధిలో ఆయా నియోజవర్గాల్లో పార్టీ ప్రచార కార్యక్రమాల తీరుతెన్నులపై బాలాజీ ద్వారా ఆయన సమాచారం తెలుసుకున్నారు. ఇటీవల మార్కాపురం వచ్చిన చంద్రబాబు దృష్టికి బాలాజీ విషయాన్ని జిల్లాలోని టీడీపీ నాయకులు తీసుకెళ్లిన విషయం విదితమే.

ఘనంగా అన్నమయ్య ఆరాధన

ఒంగోలు(కల్చరల్),ఏప్రిల్ 6: పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య 521వ ఆరాధన మహోత్సవాన్ని శనివారం అన్నమాచార్య సంగీత సాహిత్య సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సంతపేట సాయిబాబా మందిరంలోని అన్నమాచార్య విగ్రహానికి సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఇనమనమెళ్లూరి మురళీకృష్ణ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించి అన్నమయ్య బోధించిన భక్తితత్త్వం తెలుగుభాషకు చేసిన అవిరళ కృషి అన్నారు. ప్రరసం అధ్యక్షుడు పొన్నూరి వేంకట శ్రీనివాసులు ప్రసంగిస్తూ అన్నమయ్య సకల వేదసారాన్ని తన సంకీర్తనలలో పొందిపరిచి మనకు అందజేశారని, వాటికి వాడవాడలా ప్రచారం కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సమితి ఉపాధ్యక్షురాలు కె.త్రిపురసుందరి మాట్లాడుతూ అన్నమయ్య అచ్చ తెలుగు సంకీర్తనల ద్వారా తెలుగుభాషకు పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో సాయిబాబా మందిర నిర్వాహకులు అళహరి చెంచలరావు, పి.జానకిరామ్, తరంగ గాయకులు సుబ్బయ్య, ఓరుగంటి ప్రసాద్ పాల్గొన్నారు.

కొట్లాటపై కేసు నమోదు

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 6 : ఇరువర్గాల మధ్య జరిగిన కొట్లాటపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ సుబ్బారావు తెలిపిన వివరాల మేరకు.. కె.తక్కెళ్ళపాడు అంబేడ్కర్‌నగర్‌కు చెందిన కొప్పోలు వెంకట్రావు, నాగార్జున కుటుంబాల మధ్య మట్టి వివాదం చోటుచేసుకొంది. ఈక్రమంలో వెంకట్రావుపై నాగార్జున కుటుంబ సభ్యులు దాడి చేశారు. దీంతో వెంకట్రావు ఒంగోలు రిమ్స్‌లో చేరారు. అక్కడి అవుట్ పోస్ట్ పోలీసుల నుంచి వచ్చిన స్టేట్‌మెంట్ మేరకు నాగార్జున మరో నలుగురిపై కేసు నమోదు చేశారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


జెండాను ఆవిష్కరిస్తున్న యోగయ్య

ఒంగోలు(కలెక్టరే ట్), ఏప్రిల్ 6 : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి వైసీ.యోగయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థుల విజయానికి శ్రేణులందరూ పనిచేయాలని కోరారు. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర భవిష్యత్ ఉంటుందన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వ కాలంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు పేదలపై భారాలు మోపి రోడ్డునపడేసిందన్నారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో కూటమిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శెగ్గం శ్రీనివాసరావు, డి.శివాజి, రాయపాటి అజయ్, కృష్ణవేణి, అమరసింహం, బొద్దులూరి ఆంజనేయులు, ఐ.సీతారామయ్య, పెరిక లక్ష్మణ్, విజయారావు, తీగల సత్యవతి, ఎస్.రాజేష్ వర్మ, రాధాకృష్ణమూర్తి, గుర్రం రంగనాథ్, కుంచాల శివ పాల్గొన్నారు.

పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.236

సంతనూతలపాడు, ఏప్రిల్ 6: పేర్నమిట్ట సమీపంలో ఒంగోలు-1వ పొగాకు బోర్డు వేలం కేంద్రంలో శనివారం పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.236 పలికింది. చిలంకూరు నుంచి 1170 పొగాకు బేళ్లు రాగా 889 బేళ్లు అమ్ముడయ్యాయి. 281 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. కనిష్ఠ ధర కిలో రూ.220 పలికింది. సరాసరి ధర రూ.229.87 వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

వెల్లంపల్లిలో రూ.232

మద్దిపాడు: వెల్లంపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు గరిష్ఠ ధర కిలో రూ.232పలికింది. శనివారం అద్దంకి క్లష్టర్ నుంచి 702 బేళ్ళు అమ్మకానికి తీసుకురాగా 585 బేళ్ళను కొనుగోలు చేశారు. 117 పొగాకు బేళ్ళు తిరస్కరణకు గురైనట్లు వేలం కేంద్రం సూపరింటెండెంట్ రామకృష్ణ తెలిపారు. కనిష్ఠ ధర రూ.220 పలకగా సరాసరి ధర కిలో రూ.229.08 వచ్చినట్లు ఆయన చెప్పారు.

ఆగిన ఎస్సీ కమ్యూనిటీహాలు నిర్మాణం

● ఐదేళ్లుగా పట్టించుకోని ప్రభుత్వం


అర్ధంతరంగా ఆగిన కమ్యూనిటీ హాలు

కొండపి, ఏప్రిల్ 6: వైసీపీ విధ్వంసకర పాలనకు సాక్షి భూతంగా నిలుస్తోంది కొండపి ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీహాలు కమ్ కల్యాణ మండపం. టీడీపీ హయాంలో కొండపిలోని ఎస్సీ కాలనీలో స్థానికులకు బహుళ ప్రయోజనకరంగా కమ్యూనిటీ హాలు, మినీ కల్యాణమండపం నిర్మాణానికి రూ.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. పనులు కూడా ముమ్మరంగా సాగతున్న తరుణంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అంతే ప్రభుత్వం వచ్చిందే తడవుగా ఈ భవన నిర్మాణ పనులను ఆపివేసింది.చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టరు పనులు ఆపేసి వెళ్ళిపోయాడు. ఐదేళ్లుగా పిల్లర్ల దశలో ఉన్న ఈ కట్టడంలో పిచ్చిచెట్లు, చిల్లచెట్లు మొలిచిపోయాయి. తిరిగి టీడీపీ అధికారంలోకి వస్తేనే ఈ భవనం పూర్తి అవుతుందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రజాసేవకే 'దామచర్ల' కుటుంబం అంకితం

టీడీపీ కూటమి ఒంగోలు అభ్యర్థి జనార్దన్ ● మిరియాలపాలెం, పప్పుబజార్‌లో ఇంటింటి ప్రచారం


పప్పుబజార్‌లో ఓటర్లతో మాట్లాడుతున్న జనార్దన్


మిర్యాలపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న దామచర్ల

ఒంగోలు(కార్పొరేషన్), ఏప్రిల్ 6 : ప్రజలకు నిస్వార్థమైన సేవల చేయడానికే దామచర్ల కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందని, తమ కుటుంబమంతా ప్రజాసేవకే అంకితమైనట్లు టీడీపీ కూటమి ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని 22వ డివిజన్‌లోని మిరియాలపాలెం సెంటర్, పప్పుబజార్‌లో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన దామచర్ల తెలుగుదేశం పార్టీ అధికారంలో కి వచ్చిన వెంటనే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. 2014లో ఒంగోలు నగర ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచిన తాను నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. వేసవిలోను తాగునీ టికి ఇబ్బంది లేకుండా నిరుపయోగంగా ఉన్న బావులను బాగుచేయించినట్లు చెప్పారు. అంతేగాకుండా రూ.163 కోట్లతో గుండ్లకమ్మ నుంచి నేరుగా ఒంగోలుకు నీరు వచ్చేలా పనులు చేపట్టినట్లు వివరించారు. అలాగే చెత్తసమస్యకు పరిష్కారం కోసం గుత్తికొండవారి పాలెం వద్ద డంపింగ్ యార్డు ఏర్పాటు, నగరంలో పార్కుల అభివృద్ధి, ఓపె న్‌జిమ్‌లు, పోతురాజు కాలువ ఆధునికీకరణ పనులతో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చినట్లు చెప్పారు. దాంతోపాటు రోడ్ల నిర్మాణం, కొద్దిపాటి వర్షం కురిసినా మునిగిపోయే నగరాన్ని ఇప్పుడు ఆదర్శవంతంగా అభివృద్ధి చేశానని తెలిపారు. తాను చేసిన అభివృద్ధి ప్రజల కళ్ళ ముందు ఉందని, మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని దామచర్ల కోరారు. గడిచిన ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఒంగోలు నియోజకవర్గం అభివృ ద్ధి శూన్యమని విమర్శించారు. అధికారం అడ్డుపెట్టుకుని సంపాదించిన అవినీతి సొమ్ముతో ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ మోసపు మాటలు, అబద్ధపు హామీలు మరోసారి నమ్మవద్దని సూచించారు. 2014-2019 కాలంలో జరిగిన అభివృద్ధిని, గడిచిన ఐదేళ్ళలో జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలు ఒక్కసారి గుర్తించాలన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూమలకు రక్షణ లేకుండా పోయిందని, భూకబ్జాలు, బెదిరింపులు, అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని పోలీసులతో బెదిరింపులు, అన్యాయంపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం వైసీపీకి వెన్నతోపెట్టిన విద్య అన్నారు. మరలా వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలు సంతోషంగా జీవించే పరిస్థితి లేదని, బతుకుదెరువు కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్ళాల్సిందేని పేర్కొన్నారు. ప్రజలు ఇప్పటికైన వాస్తవాలు గుర్తించి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని దామచర్ల విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, నాయకులు కొరారి నాగేశ్వరరావు, మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, డివిజన్ కార్పొరేటర్ అంబూరి శ్రీనివాసరావు, బండారు మదన్, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, కాట్రగడ్డ శింగయ్య, సుబ్రహ్మణ్యం, హరికృష్ణ, రాఘవేంద్ర, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

నగరంలోని 48వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు అడ్వకేట్ దండూరి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నాగరాజు, 9వ డివిజన్‌కు చెందిన వైసీపీ యువత కందుల కోటి, చల్లా స్టాలిన్, కడియం స్టాలిన్, షేక్ రజాక్‌తో పాటు మరో 25 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. దామచర్ల నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనార్దన్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసా

టీడీపీ కూటమి సంతనూతలపాడు అభ్యర్థి బీఎన్ ● దొడ్డవరంలో ఇంటింటి ప్రచారం ● చీమకుర్తిలో అన్నా క్యాంటీన్ ప్రారంభం


దొడ్డవరంలో ప్రచారం నిర్వహిస్తున్న విజయ్‌కుమార్


అన్నాక్యాంటీన్ ప్రారంభించి వడ్డిస్తున్న బీఎన్

మద్దిపాడు, ఏప్రిల్ 6: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం దొడ్డవరం గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసింది చంద్రబాబు అని గుర్తుచేశారు. డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబం ఉన్నతికి దోహదపడుతుందని చెప్పారు. టీడీపీ ప్రజల పార్టీ అని, అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు మండలంలో సహజ వనరులను మిగల్చకుండా దోపిడీ చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు అన్ని గేట్లు పూర్తిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు ఇస్తామని తెలిపారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో జరిగే ఎన్నికల్లో మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, అడకా స్వాములు, కుంచాల రామాంజి, పల్లెపు రామాంజనేయులు, వడ్డెంపూడి శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షుడు నున్న బాలసుబ్రహ్మణ్యం, బీజేపీ మండల అధ్యక్షుడు చిన్నపల్లి వెంకటరమణ, కొత్త భరత్‌రావు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ ప్రారంభం

చీమకుర్తి: చీమకుర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉచితంగా అన్నదానాన్ని నిర్వహించే అన్నా క్యాంటీన్‌ను శనివారం టీడీపీ కూటమి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బీఎస్.విజయ్‌కుమార్ ప్రారంభించారు. దీని కార్యనిర్వాహకులు, టీడీపీ సీనియర్ నాయకులు సూరంపల్లి హనుమంతరావును విజయ్‌కుమార్ అభినందించారు. కార్యక్రమలో పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, గొట్టిపాటి రాఘవరావు, కాట్రగడ్డ రమణయ్య, రావిపాటి రాంబాబు, ఉన్నం సుబ్బారావు, నర్రా నాగరాజు, కంకణంపాటి బుజ్జిబాబు, భువనగిరి వెంకాయమ్మ, చుంచు సుబ్బయ్య, గంగుల శివపార్వతి, భిక్షాలు, మోమిన్ పాల్గొన్నారు.

సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదులు సత్వర పరిష్కారం

● కలెక్టర్ దినేష్‌కుమార్


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ గరుడ్‌సుమిత్‌సునీల్

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 6: సి-విజిల్ యాప్‌లో వస్తున్న ఫిర్యాదులలో 95శాతం పైగా కేసులను వంద నిమిషాలలోపే పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. శనివారం ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్‌మీనా ఎన్నికల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 5036 ఫారం-6 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందని, వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు అంతకు ముందు ముకేష్‌కుమార్‌మీనా మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారానికి, అక్రమంగా నగదు, ఇతర వస్తువుల తరలింపును అడ్డుకునేందుకు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేలా తరలిస్తున్న డబ్బు, ఇతర వస్తువులను సమర్థవంతంగా నిలువరించి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు ఈఎస్ఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని, కలెక్టర్లతో మరింత సమన్వయం చేసుకోవాలని ఎస్పీలను ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఎస్పీ గరుడ్ సుమిత్‌సునీల్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డీఆర్వో శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి విశ్వేశ్వరరావు, జిల్లా ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటుహక్కు వినియోగించుకునేలా చూడాలి

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దివ్యాంగులు, వయోవృద్ధులు సులభతరంగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శనివారం సాయంత్రం కమిటీసభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్స్, ర్యాంపుల ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దనే ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ సదుపాయంపై అవగాహన కల్పించాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో ఆర్.శ్రీలత, దివ్యాంగుల సంక్షేమశాఖ అధికారి అర్చన, డీఈవో సుభద్ర, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమశాఖ సహాయాధికారి ఎం.ఉదయ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మండల అధ్యక్షుడు రవిరెడ్డికి చేదు అనుభవం

● జగన్‌ను కలవకుండా అడ్డుకున్న సిబ్బంది


అభివాదం చేస్తున్న సీఎం జగన్

సింగరాయకొండ, ఏప్రిల్ 6: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న బస్సుయాత్రలో వైసీపీ మండల అధ్యక్షుడు రవిరెడ్డికి చేదుఅనుభవం ఎదురైంది. కావలిలో బహిరంగ సభను ముగించుకొని జాతీయ రహదారిపై నుంచి పొదిలిలో జరిగే సభలో పాల్గొనడానికి బయల్దేరిన సీఎం జగన్‌రెడ్డికి స్థానిక కందుకూరు రోడ్డు ఫ్లైఓవర్ వద్ద శనివారం రాత్రి వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మంత్రి ఆదిమూలపు సురేష్, నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం బస్సుయాత్ర నిర్వహిస్తున్న బస్సుపైకి ఎక్కి జగన్ ప్రజలకు అభివాదం చేశారు. కందుకూరు, పొన్నలూరు, వెంకుపాలెం మీదుగా జువ్విగుంట క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన బస ప్రాంతానికి బయల్దేరారు. కాగా జగన్‌కు స్వాగతం పలకటానికి వెళ్లిన వైసీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. మండలంలో వైసీపీ రాష్ట్ర వైద్యవిభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డికి, మండలపార్టీ కన్వీనర్ రవికుమార్‌రెడ్డికి గత కొంతకాలంగా పొసగడం లేదు. ఈ తరుణంలో శనివారం రాత్రి చెవిరెడ్డి, మంత్రి సురేష్‌తో పాటు అశోక్‌కుమార్‌రెడ్డి కూడా సీఎం యాత్ర నిర్వహిస్తున్న బస్సులోకి వెళ్లి జగన్‌ను కలిశారు. బస్సుకు ఎదురుగా వెళ్తున్న రవికుమార్‌రెడ్డిని మాత్రం అక్కడకు వెళ్లకుండా రోప్‌పార్టీ సిబ్బంది పక్కకు నెట్టివేశారు. దీనిని చూసి వైసీపీ శ్రేణులు అయ్యో.. రవికుమార్‌రెడ్డి అంటూ విచారం వ్యక్తం చేయగా.. వైరి వర్గం మాత్రం తగిన శాస్తి జరిగిందంటూ నవ్వుకున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 6 ప్రతి : ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పలువురు పేర్కొన్నారు. శనివారం ఈదుమూడిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు, నేషనల్ గ్రీన్ క్రాప్ క్లస్టర్ కోఆర్డినేటర్ కాకి స్వర్ణలత ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుల జీవన విధానంలో పర్యావరణం ఎంతో ముఖ్యమైనదన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాయు కాలుష్యాన్ని తగ్గించాలన్నారు. నీటి వనరులు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కల్పనాకుమారి, హెచ్‌ఎం ఎస్.సాంబశివరావు, టి.వెంకటసుబ్బమ్మ, శంకర్రావు, టి.లక్ష్మీనారాయణ, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

19న జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవాలు : డీఈవో

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 6 : జిల్లా స్థాయి ప్రేరణ ఉత్సవాలు ఈనెల 19వ తేదీన ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.సుభద్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 6వతేదీన జరగాల్సిన ఈఉత్సవాలను 19వతేదీకి వాయిదా పడ్డాయన్నారు. జిల్లాలోని సెకండరీ సీనియర్ సెకండరీ పాఠశాలల్లో ఇప్పటి వరకు పాఠశాల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించారు. ఈనెల 12లోపు పోటీలు నిర్వహించి ఇద్దరు విజేతలను ఎంపిక చేసి వారి వివరాలను మండల విద్యాధికారులకు అందజేయాలి. ప్రేరణ పోర్టల్‌లో 9నుంచి 12వ తరగతి వరకు విద్యార్థుల పేర్లు నమోదు చేయాలని హెచ్ఎంలను ఆదేశించారు.

అధ్యాపకులకు ముగిసిన శిక్షణ

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 6 : ఒంగోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన చరిత్ర, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు 36 మంది ఈ శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ వల్ల విద్యార్థులకు నైపుణ్యాలు పెంచుకోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో నోడల్ రిసోర్స్ సెంటర్ కో ఆర్డినేటర్ ఎన్.మంజులభారతి, రిసోర్స్‌పర్సన్లు బి.శ్రీనివాసరావు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసిన అధ్యాపకులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

పేస్‌లో అవగాహన సదస్సు


సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 6: ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ విద్యార్థులకు క్లౌడ్ సెక్యూరిటీ టెక్నాలజీపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హెక్సాగాన్ క్యాపబిలిటీ సెంటర్ ఆఫ్ ఇండియా సీనియర్ క్లౌడ్ కన్సల్టెంట్ యలవర్తి హృషికేష్ హాజరై క్లౌడ్ సెక్యూరిటీ ప్రాముఖ్యత, ప్రస్తుతం ఉన్న టెక్నాలజీతో ఉన్నత ఉద్యోగ అవకాశాలపై ప్రసంగించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ మార్కెట్లో క్లౌడ్ సెక్యూరిటీపై పుష్కలంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నందున విద్యార్థులు అందులో నైపుణ్యం సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే.మూర్తి, కన్వీనర్ కె.శ్రీనివాసరావు, కో కన్వీనర్ వై.అనూష, బి.సౌజన్య ఎల్.శిరీష, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీరామ్ వైద్యశాలలో ఉచిత వైద్యసేవలు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 6: ఒంగోలులోని శ్రీరామ్ మల్టీసూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో చెవి, ముక్కు, గొంతు, చిన్న పిల్లల విభాగాల్లో ఈ నెల మొత్తం ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆ వైద్యశాల అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఈఎన్‌టీ వైద్యులు డాక్టర్ నడికట్టు మౌనికరెడ్డి, ముక్కు, గొంతు విభాగం పిడియాట్రీషియన్ డాక్టర్ కుట్టుబోయిన వెంకటేష్‌లు అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షించి తగిన సలహాలు, సూచనలు అందిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 6: బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక కర్నూలురోడ్డులోని ఫెడరల్ బ్యాంకు వద్ద ఫెడరల్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల బ్యాంకు యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలను ఖండించారు. బ్యాంకు ఉద్యోగుల అనధికార బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు రాజేశ్వరరావు, రామచంద్రరావు, పార్థసారథి, ఆంజనేయులు, ఒంగోలు కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ రాజీవ్, బ్రహ్మయ్య, కృష్ణారెడ్డి, హసన్, ఏడుకొండలు, ప్రవీణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ దరఖాస్తుకు 10 వరకు గడువు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 6: పాలిటెక్నిక్ కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-24 దరఖాస్తు గడువును ఈనెల 10 వరకు పొడిగిస్తూ సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు గడువును పెంచారు. పాలిసెట్ ప్రవేశపరీక్ష తేదీలో ఎటువంటి మార్పు లేదని, ఈనెల 27న జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైజ్‌లో ముగిసిన వర్క్‌షాపు


విద్యార్థులకు బహుమతిని అందజేస్తున్న నిర్వాహకులు

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 6: ఒంగోలులోని రైజ్ కృష సాయి గ్రూపు విద్యా సంస్థల్లో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ, సీఎస్ఈ-డీఎస్, సీఎస్ఈ-ఎ విభాగాలకు చెందిన విద్యార్థులకు హైదరాబాద్ బ్రైనోవిజన్ సంస్థ మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాపు శనివారంతో ముగిసినట్లు కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ ట్రైనర్ ఈశ్వర్ విద్యార్థులకు వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ మోడ్రన్ టూల్స్‌ని ఉపయోగించే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో విభాగాధిపతి కె.నారాయణరావు, డైరెక్టర్ ఏవీ.భాస్కరరావు, గౌరవచైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్ తదితరులు పాల్గొన్నారు.

మద్దాలికి మయూరి గౌరవపురస్కారం


పురస్కారాన్ని అందుకుంటున్న మాధవరావు

ఒంగోలు(కల్చరల్), ఏప్రిల్ 6: శ్రీఅభయ కళారాధన సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దాలి మాధవరావుకు హైదరాబాద్‌కు చెందిన మయూరి ఆర్ట్స్ సంస్థ ఇండియన్ హానరబుల్ అవార్డ్ 2024 బహూకరించింది. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ భవన్‌లో ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి డాక్టర్ సాయి వెంకట్, ప్రముఖ టీవీ యాంకర్ నటకమారి, డేవిడ్ రాజు మునుకోటి, డాక్టర్ అర్జున్ తదితర అతిథుల చేతులమీదుగా పురస్కారాన్ని అందజేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు రాధ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో రెండు దశాబ్దాలుగా రెండు వేలకు పైగా సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మాధవరావుకు పురస్కారం అందజేయటం ఆనందంగా ఉందన్నారు. మాధవరావును జిల్లాకు చెందిన పలు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు అభినందించారు.

ఎస్ఎస్ఎన్‌లో ప్రతిభావంతులకు ఉచిత విద్య

ఒంగోలు(విద్య), ఏప్రిల్ 6: ఒంగోలులోని ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల్లో పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ ఏడాది నుంచి ఉచిత విద్యను అందించనున్నట్లు ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్ యల్లటూరి రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో మొత్తం సీట్లలో 30శాతం ఉచిత విద్యకు కేటాయించినట్లు పేర్కొన్నారు. స్థానిక మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో మొత్తం 802 సీట్లు ఉండగా 80శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు 240 సీట్లు, లాయర్‌పేటలోని జూనియర్ కళాశాలలో 710 సీట్లకు 210 సీట్లు ఉచిత విద్యకు కేటాయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అదుపు తప్పి ఢీకొన్న కార్లు


ప్రమాదానికి గురైన కారు

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 6 : ఉప్పుగుండూరు సమీపములోని నాగన్నవాగు మూల మలుపు వద్ద గల జాతీయ రహదారిపై అదుపుతప్పి రెండు కార్లు ఢీకొన్నాయి. స్థానికుల వివరాల మేరకు.. బాపట్ల జిల్లా చిన్నగంజాంకు చెందిన కోటి పద్మారావు తన కారులో శనివారం సాయంత్రం ఒంగోలు వెళుతున్నారు. అలాగే ఒంగోలుకు చెందిన గోరంట్ల రవికుమార్, అతని మిత్రులు కారులో చీరాల వైపు వెళుతుండగా రెండుకార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. అయితే రెండు కార్లు దెబ్బతిన్నాయి.

ముస్లింలకు అండగా ఉంటాం

• టీడీపీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల



జనార్దన్‌ను ఆత్మీయ ఆలింగనం చేసుకుంటున్న వృద్ధురాలు

ఒంగోలు, ఏప్రిల్ 6 : ముస్లింలకు అండగా టీడీపీ ఎల్లప్పుడూ ఉంటుందని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శనివారం రాత్రి నగరంలోని 7వ డివిజన్‌లోని కమ్మపాలెంలో షేక్ సుబ్బేదార్ హజరత్ వలి(బాచి)ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు దామచర్ల హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ముస్లింలకు అండగా ఉన్నట్లు చెప్పారు. త్వరలో జరిగే ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు దాచర్ల వెంకటరమణయ్య, షేక్ రషీద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని

ఆక్రమించిన వైసీపీ నాయకుడు

• చర్యలకు దిగిన అధికారులు





గ్రామకంఠం స్థలంలో ఉన్న గడ్డివామి, నోటీసు అందజస్తున్న వీఆర్వో

మద్దిపాడు, ఏప్రిల్6: మద్దిపాడు మండలంలోని పెదకొత్తపల్లి గ్రామంలో గ్రామకంఠం స్థలాన్ని వైసీపీకి చెందిన ఓ కుటుంబం ఆక్రమించింది. ఆక్రమణదారులు ప్రభుత్వ భూమిలో గడ్డివామి వేసి వాడుకుంటున్నారు. గ్రామస్థులు అటువైపు వెళ్లినా దౌర్జన్యానికి దిగుతున్నారు. ప్రభుత్వం తమదేనంటూ గ్రామానికి చెందిన నాతాని వెంకటసుబ్బయ్య కుటుంబసభ్యులు గుడి వెనుక వైపు ఉన్న గ్రామకంఠం స్థలాన్ని ఆక్రమించుకుని వరిగడ్డి వామిని వేశారు. దీనిపై గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో శనివారం పెద్దకొత్తపల్లి గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, వీఆర్వో వెంకటస్వామి స్పందించి ఆక్రమణలను తొలగిస్తామని చెప్పారు. రికార్డు ప్రకారం ప్రభుత్వ భూమిగా నమోదు అయి ఉందన్నారు. ఈమేరకు ఆక్రమణదారులకు నోటీలు అందజేశారు.

పోలింగ్ సిబ్బందికి వసతులు కల్పించండి

• జేసీ గోపాలకృష్ణ





సమావేశంలో మాట్లాడుతున్న జేసీ గోపాలకృష్ణ

సంతనూతలపాడు, ఏప్రిల్ 6: ఎన్నికల సమయంలో పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి, ఓటర్లకు అవసరమైన మౌలికవసతులను కల్పించాలని జేసీ, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. సంతనూతలపాడులోని ఎండ్లూరు డొంకవద్దనున్న ఎస్ఎస్ఎన్ కాలేజీలో శనివారం నాలుగు మండలాల తహసీల్దారు, ఎంపీడీవోలు, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, టాయిలెట్స్, విద్యుత్తు, ఫర్నిచర్ ఏర్పాటు వంటి సౌకర్యాలు, ముందురోజు మహిళా సిబ్బందికి విడిగా వసతి సౌకర్యం కల్పించాలని తెలిపారు. సౌకర్యాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ స్లిప్‌ల పంపిణీ, ఇతర ఎన్నికల విధుల్లో వలంటీర్లను భాగస్వాములను చేయవద్దని చెప్పారు. దివ్యాంగులకు, 85 ఏళ్లపైబడిన వృద్ధులకు హోం ఓటింగ్ సౌకర్యం కల్పించేందుకు ముందుగానే వారి వివరాలను సేకరించి, ఎన్నికల సంఘం కల్పించిన ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

చెక్ పోస్టులను తనిఖీ చేసిన ఎస్పీ

ఒంగోలు క్రైం/మద్దిపాడు, ఏప్రిల్ 6: జిల్లా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను శనివారం ఎస్పీ జి.సుమిత్‌సునీల్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిచారు. మద్దిపాడు, ముండ్లమూరు పోలీసు స్టేషన్‌ల పరిధిలో చెక్‌పోస్టులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల నిబంధన ప్రకారం చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పీ

సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ప్రజలను ప్రలోభాలకు గురిచేసే నగదు, నగలు, మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అడ్డుకోవాలని చెప్పారు. ఎన్నికల నిబంధనల ప్రకారం రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్ళకూడదని, ఎలాంటి ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంతో పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాల తనిఖీలు చేయాలని సూచించారు. మద్దిపాడులో జరిగిన తనిఖీలలో ఎస్ఐ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

ఒంగోలు(కలెక్టరేట్), ఏప్రిల్ 6 : ఒంగోలులోని సుజాతనగర్‌లోని మసీద్ ఏ ఉమర్ మసీదులో ముస్లింలకు బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఖలీఫాతుల్లాబాషా ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. బ్రిలియంట్ కంప్యూటర్స్ అధినేత షేక్ న్యాయమతుల్లాబాషా, శ్రీకృష్ణా బస్సు ట్రావెల్స్ అధినేత, స్థానిక కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాల్, వ్యాపారవేత్త కంది మురళీలు ముఖ్యఅతిథులుగా హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు షేక్ ఆదిల్, షేక్ అహిత్, పఠాన్‌సాజిద్ ఖాన్, బాబీ, కొమ్ము శ్రీనివాసరావు, రావులపల్లి నాగేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో

ఒంగోలు(కల్చరల్): సూర్యశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక కర్నూలురోడ్డులోని మసీద్ ఏ కౌసర్ (మసీదు)లో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ట్రస్టు సెక్రటరీ షేక్ సర్దార్‌బాషా ఆధ్వర్యంలో ప్రవాస భారతీయురాలు చేరుకూరి స్వర్ణ ఆర్థిక సహకారం అందించారు. కార్యక్రమంలో నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, సినీనటుడు డి.మస్తాన్‌రావు, జనసేన నాయకుడు శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధుల నుంచి వలంటీర్ తొలగింపు

పుల్లలచెరువు, మార్చి 12: వైసీపీ ప్రచారంలో పాల్గొన్న దోర్నాల మండలం చిన్న దోర్నాల గ్రామ వలంటీర్లను విధుల నుంచి శాశ్వతంగా తొలగించినట్లు వై.పాలెం ఎన్నికల అధికారి పి.శ్రీలేఖ శనివారం తెలిపారు. క్లస్టరు నెం.11లో పనిచేస్తున్న ఎలకపాటి అల్లూరయ్య వైసీపీ ప్రచారంలో పాల్గొన్నారు. సివిజిల్ ద్వారా స్థానికులు ఫిర్యాదు చేయడంతో దోర్నాల ఎంపీడీవో నివేదిక ప్రకారం వలంటీరును విధుల నుంచి తొలగించినట్లు ఆమె తెలిపారు.

విలేజ్ సర్వేయర్‌పై దాడి..కేసు నమోదు

పొదిలి, ఏప్రిల్ 6 : గొల్లపల్లి గ్రామంలో విధి నిర్వహణలో ఉన్న విలేజ్ సర్వేయర్‌పై దాడి జరిగిన ఘటన శనివారం జరిగింది. గొల్లపల్లి గ్రామ సచివాలయంలో విలేజ్ సర్వేయర్‌గా షేక్ మస్తాన్‌వలి పనిచేస్తున్నాడు. ఆయనపై అదే గ్రామానికి చెందిన పేరం సత్యనారాయణరెడ్డి అనే వ్యక్తి మద్యంమత్తులో దాడి చేసి గాయపరిచినట్లు ఐఎస్ఐ కోటయ్య తెలిపారు. మస్తాన్‌వలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

వైసీపీ బరితెగింపు..!

అనుమతులు లేకుండా సిద్ధం హోర్డింగ్‌ల ఏర్పాటు • టీడీపీ ఫిర్యాదుతో తొలగించిన అధికారులు





దర్శిలోని గడియారస్తంభం, బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు

దర్శి, ఏప్రిల్ 6 : వైసీపీ నాయకులు బరితెగిస్తున్నారు. ఎన్నికల నిబంధనలను తుంగలోతొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సీఎం జగన్ ఆదివారం రాత్రి దర్శిలో రోడ్‌షో నిర్వహించనున్న నేపథ్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో అనుమతులు లేకుండానే శనివారం వైసీపీ సిద్ధం హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. గడియార స్తంభం సెంటర్ వద్ద బహిరంగ ప్రదేశంలో కాంప్లెక్స్‌లపైన ఈ ప్రచార బోర్డులు ఉంచారు. టీడీపీ నేతలు ఈ విషయమై ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు నగర పంచాయతీ అధికారులు హోర్డింగ్‌లను తొలగించారు. ఒకపక్క, ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నా, హెచ్చరిస్తున్నా వైసీపీ నాయకులు ఎక్కడో ఒక చోట నిబంధలు ఉల్లంఘించి ప్రచార బోర్డులను ఏర్పాటు చేస్తున్నారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల తెలిసినా అధికారులు కూడా మెతక వైఖరి అవలంబిస్తున్నారన్న విమర్శలున్నాయి. దీనిపై ఎన్నికల అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావును వివరణ కోరగా.. వైసీపీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేసిన విషయాన్ని కొందరు టీడీపీ నాయకులు ఫిర్యాదు చేయగానే తొలగించాలని నగర పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వారు వెంటనే తొలగించారన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం ఆయన చేశారు.

టీడీపీతోనే బీసీలకు సముచిత స్థానం

• బొమ్మాజీ అనిల్



బీసీసదస్సులో మాట్లాడుతున్న బొమ్మాజీ అనిల్

నాగులుప్పలపాడు, ఏప్రిల్ 6: తెలుగుదేశం పార్టీ హయాంలోనే బీసీలకు సముచిత స్థానం దక్కిందని ఆ పార్టీ నాయకుడు, ఎస్ఎన్‌పాడు అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ సోదరుడు బొమ్మాజీ అనిల్ పేర్కొన్నారు. గురువారం రాత్రి అమ్మనబ్రోలులో కనపర్తి, వినోదరాయునిపాలెం, చవటపాలెం, ఓబన్నపాలెం గ్రామాల పరిధిలోని బీసీప్రతినిధులు, నాయకులతో నిర్వహించిన జయహో సీబీసదస్సులో ఆయన ప్రసగించారు. టీడీపీ అంటేనే బీసీల పుట్టినిల్లు అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆనాడు దివంగత అన్న ఎన్టీఆర్ 24శాతం రిజర్వేషన్ కల్పించగా, చంద్రబాబు నాయుడు 34 శాతంకి పెంచి బీసీ కులాల గౌరవాన్ని రెట్టింపు చేశారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుందన్నారు. గడచిన ఐదేళ్లలో దాడులు పెరిగిపోయాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ 10శాతం తగ్గించి అవమానించిందని చెప్పారు. బీసీల ద్రోహి జగన్‌రెడ్డి అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీసీలందరూ ఐక్యంగా ఉండి తెలుగుదేశం పార్టీని గెలింపించుకోవాలన్నారు. మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, పరికరాలు అందజేశారని చెప్పారు. చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు 50 ఏళ్ళకే పెన్షన్ అందించారని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరటం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే బీసీ అభివృద్ధి సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి బీఎన్.విజయ్‌కుమార్‌ను గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్, అడకా స్వాములు, బి.సెల్వం, కాకర్ల లక్ష్మీవరప్రసాద్, గుమ్మడి సాయిబాబా, ఈదర వెంకటకృష్ణారావు, వలేటి పాండురంగారావు, ఐటీడీపీ మండల అధ్యక్షులు బెల్లం వెంకటేశ్వర్లు, చాట్ల నారాయణ, మసిముక్కు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో అయోమయం..!

» మూడుచోట్ల అలవిగాని సమస్యలు

» ఆగని వలసలు.. కనిపించని అసమ్మతి నేతలు

» బాచిన వైపు మళ్లీ చూపు

» కాంగ్రెస్ కండువాతో ఆమంచి భేటీలు



కాంగ్రెస్ కండువాతో ఆమంచి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు :

అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో నెలకొన్న పరిస్థితులు వైసీపీ నాయకత్వాన్ని కలవరపాటుకు గురిచేస్తున్నాయి. నివారించేందుకు మార్గం కన్పించక ఆ పార్టీ అధినాయకత్వం తలలుపట్టుకుంటోంది. సరికొత్త ఆలోచనలు చేస్తోంది. మూడు నియోజకవర్గాల్లో కిందిస్థాయిలో టీడీపీలోకి వలసలు ఆగకపోగా, కూటమి అభ్యర్థులు దూకుడు పెంచారు. దీంతో సమీకరణలు మారిపోతున్నాయి. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థుల వ్యూహాత్మక కార్యక్రమాలు, ప్రచారాలు వైసీపీని కకావికలం చేస్తున్నాయి. అధికార పార్టీ అభ్యర్థుల ప్రచార కార్యక్రమం దేవుడెరుగు వలసల నివారణ కోసం నానాతంటాలు పడినా ఫలితం దక్కడం లేదు. మరోవైపు చీరాలలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్ కండువాలతో నాయకులతో భేటీలు ప్రారంభించడం చర్చనీయాంశమైంది. ఈనేపథ్యంలో పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల వైసీపీ అభ్యర్థుల్లో మార్పు జరగవచ్చనే ప్రచారం ఆ పార్టీ శ్రేణులను మరింత గందరగోళానికి గురిచేస్తోంది.

తిరిగి బాచిన వైపు వైసీపీ దృష్టి

ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరిన అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య ఆయన కుమారుడు చైతన్య వైపు వైసీపీ అధిష్ఠానం మళ్లీ దృష్టిసారించిందన్న చర్చ అద్దంకి నియోజకవర్గ వైసీపీ శ్రేణుల్లో జరుగుతోంది. టీడీపీలో చేరిన గరటయ్య.. చైతన్యకు దర్శి టికెట్ ఆశించారు. అక్కడ టికెట్ లభించకపోవటంతో అసంతృప్తితో ఉన్నారు. ఈనేపథ్యంలో వైసీపీ అభ్యర్థులను వ్యతిరేకిస్తున్న నియోజకవర్గంలోని కొందరు ఆపార్టీ శ్రేణులు గరటయ్యకు టచ్‌లోకి వెళ్లినట్లు తెలిసింది. అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి హనిమిరెడ్డిని మార్చే అవకాశాలు లేవని అధిష్ఠానం సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. పర్చూరు వైసీపీ అభ్యర్థిగా చైతన్య రంగంలోకి వస్తే బాగుంటుందని ప్రస్తుతం అక్కడి అభ్యర్థి బాలాజీ వ్యతిరేకులు గరటయ్యకు సూచించారు. అద్దంకి అభ్యర్థి హనిమిరెడ్డిని కూడా మార్పు చేస్తేనే ఫలితం ఉంటుందన్న అభిప్రాయాన్ని ఆ నియోజకవర్గంలోని గరటయ్య అనుచరులు వ్యక్తంచేసినట్లు తెలిసింది. గరటయ్యను, ఆయన కుమారుడిని పార్టీలోకి తీసుకొనే రెండింటిలో ఒక చోట అవకాశం ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని ఒకరిద్దరు నాయకులు ఆపార్టీ ముఖ్యనేత బాలినేని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే గరటయ్య చైతన్య ఎవరూ వైసీపీ నాయకులకు టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం లేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కాపు సామాజికవర్గానికి కేవలం పర్చూరు నుంచే అవకాశం లభించింది. అందువలన బాలాజీని మార్చే ప్రతిపాదనను జగన్ అంగీకరించకపోవచ్చని ఆపార్టీలోని ముఖ్య నాయకుల అంచనా. రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో అద్దంకి అభ్యర్థి మార్పుపై సీఎం వద్ద ప్రతిపాదించే ధైర్యం ఎవ్వరూ చేయలేకపోతున్నట్లు తెలిసింది. పైగా గతంలో అద్దంకి నుంచి పోటీ చేయించాలని భావించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఈపర్యాయం పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకొని ద్వారం మూసేశారు. ఈ తాజా ప్రచారంలో నిజమెంత ఉన్నా రెండు నియోజకవర్గాల్లోని ఆపార్టీ శ్రేణులను తీవ్ర అయోమయానికి గురిచేశాయి. అయితే అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరే వైసీపీ కీలక నాయకుల పరంపర కొనసాగుతూనే ఉంది.

పర్చూరులో వలసల పరంపర

పర్చూరు నియోజకవర్గంలో టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. వైసీపీకి చెందిన కొందరు ముఖ్యనాయకులు, ఆయా గ్రామాల్లో కీలక నేతలు ఒక్కొక్కరుగా సైకిలెక్కుతున్నారు. తాజాగా చినగంజాం మండలంలో వైసీపీకి ఆయువుపట్టుగా ఉన్న ఒక ప్రజాప్రతినిధి, అన్ని గ్రామాల్లోని ఆయన అనుచర ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ముఖ్య వైసీపీ నేతలు టీడీపీలో చేరబోతున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండలంలోని టీడీపీ నాయకులకు సర్దిచెప్పుకోగా పార్టీలో చేరబోతున్న వైసీపీ నాయకులు శనివారం ఆయనతో భేటీ అయి మంతనాలు జరిపారు. ఇంకోవైపు వైసీపీ అభ్యర్థి బాలాజీని వ్యతిరేకించే ఆపార్టీలోని ముఖ్య నాయకులు చాలామంది రాజకీయంగా సైలెంట్ అయ్యారు. కొందరు నియోజకవర్గం వదిలివెళ్లగా, మరికొందరు టీడీపీ నాయకులకు టచ్‌లోకి వెళ్లారు. రానున్న నాలుగైదు రోజుల్లో పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అవుతుందంటే అతిశయోక్తి లేదు.

కాంగ్రెస్ కండువాతో ఆమంచి

వైసీపీకి రాజీనామా చేసిన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ శనివారం కాంగ్రెస్ కండువా మెడలో వేసుకొని ప్రత్యక్షమయ్యారు. చీరాల నుంచి పోటీకి సిద్ధమవుతున్న ఆయన కాంగ్రెస్ కండువా వేసుకొని నియోజకవర్గ మద్దతుదారులతో భేటీ అవుతుండటంతో ఆయన ఆపార్టీలో చేరడం ఖాయమైనట్లు భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన రంగంలోకి రానున్నట్లు తేలడంతో స్థానికంగా వైసీపీ నాయకుల్లో వణుకుమొదలైంది. ఆమంచి పోటీలో లేకుంటే వైసీపీకి సహకరించాలనుకున్న ఆయన అనుచరుల్లో ఎక్కువ మంది ప్రస్తుతం కృష్ణమోహన్‌వైపే దృష్టి సారించారు. ఈ మూడు నియోజకవర్గాల సమీకరణల్లో భారీ మార్పులు జరుగుతుడటంతో వైసీపీ పరిస్థితి మరింత డీలా పడిందని చెప్పవచ్చు.

అనుమానాస్పద స్థితిలో గర్భిణి మృతి

కొమరోలు, ఏప్రిల్6 : కొమరోలు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఎదురు వీధిలో నివసిస్తున్న లంకోజి ప్రసన్న(30) అనే నాలుగు నెలల గర్భవతి అనుమానాస్పంద స్థితిలో మృతిచెందింది. శనివారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. తెలిసిన సమాచారం మేరకు కొమరోలు గ్రామానికి చెందిన లంకోజి నారాయణ, మోట్టుపల్లి గ్రామానికి చెందిన ప్రసన్నలకు 15 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరు కార్పెంటర్ పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఓక పాప కూడ ఉంది. శనివారం ఉదయం నారాయణ పాపను తీసుకొని కార్పెంటర్ పనిపై వెళ్లారు. సాయంత్రం పని ముగించుకుని ఇంటికి వచ్చేసరికి బాత్‌రూంలో రక్తపు మడుగో భార్య మృతిచెంది ఉంది. వెంటనే సమాచారాన్ని ప్రసన్న కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు ఘటనా స్థలంలోని సన్నివేశాన్ని చూసి అనుమానం వ్యక్తంచేస్తూ కొమరోలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

బ్రహ్మంగారి ఆలయంలో చోరీ

కురిచేడు, ఏప్రిల్ 6 : కురిచేడు దర్శి రోడ్డులో నూతనంగా నిర్మించి ప్రతిష్ట చేసిన వీరబ్రహ్మేంద్రస్వా మి దేవాలయంలో శుక్రవారం రా త్రి చోరీ జరిగింది. ఆలయ తాళాలు పగుల కొట్టి ఆలయంలోని హుండీని పక్కనే ఉన్న చేలల్లోకి తీసికెళ్లి పగులగొట్టి అందులోని డబ్బులను దొంగిలించారు. ఉదయాన్నే వచ్చిన పూజారి జూపూడి భువనాచారి తాళాలు పగులగొట్టి ఉండటం గమనించి ఆలయ కమిటీ వారికి తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఒంగోలు నుంచి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్ఐ శ్రీకాం త్ తెలిపారు.

సర్వీస్ నుంచి ఉద్యోగి తొలగింపు

పుల్లలచెరువు, మార్చి 12: టీడీపీ కండువా కప్పుకున్న ఉద్యోగిని విధుల నుంచి తొలగిస్తూ, వై.పాలెం ఎన్నికల అధికారి పి.శ్రీలేఖ శనివారం తెలిపారు. వై.పాలెం(దరిమడుగు) మహాత్మజ్యోతిరావ్‌పూలే బీసీ హస్టల్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ముండ్లా నరసింహులు ఇటీవల టీడీపీ కండువా కప్పుకున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు రాఘవరెడ్డితో కలిసి టీడీపీ కండువా కప్పుకున్నట్లు పత్రికల్లో రావడంతో సర్వీస్ నుంచి తొలగించినట్లు తెలిపారు.

అత్తపై అల్లుడు దాడి.. తీవ్రగాయాలు

అద్దంకి, ఏప్రిల్ 6: అత్తపై అల్లుడు రోకలిబండతో దాడి చేయటంతో తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పలపాడులో చోటుచేసుకుంది. స్థానికు ల కథనం మేరకు.. కుటుంబకలహాల నేపథ్యంలో భార్య ప్రసన్న కొంతకాలంగా పుట్టింటి వద్ద ఉంటుంది. ఈనేపథ్యంలో శనివారం సాయంత్రం శివన్నారాయణ అత్త నాగలక్ష్మిపై రోకలిబండతో దాడి చేశాడు. తీవ్రగాయాలయిన నాగలక్ష్మిని 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నాగులపాడు ఉపసర్పంచ్ రాజీనామా

అద్దంకి, ఏప్రిల్ 6: మండలంలోని నాగులపాడు ఉపసర్పంచ్, 6వ వార్డు సభ్యురాలు మంగమూరి వెంకటవరలక్ష్మి శనివారం రాజీనామా చేశారు. వార్డు సభ్యురాలు, ఉపసర్పంచ్ పదవులకు కుటుంబ, ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఎంపీడీవోకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. వెంకటవరలక్ష్మి రాజీనామాను ఆమోదించినట్లు ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. పంచాయతీ ఎన్నికల సమయంలో జరిగిన ఒప్పందాల అమలులో వచ్చిన తేడాల వల్ల రాజీనామా చేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఎవరు ఎట్టా పోతే నాకేంటి..?

• ప్రారంభమైన బ్యారన్ నిర్మాణ పనులు



బ్యారన్ నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు

టంగుటూరు, ఏప్రిల్ 6 : ఎవరు ఎట్టా పోతే నాకేంటి? నాపని జరిగితే చాలు అన్నట్లుగా ఉంది మండలంలోని కాకుటూరివారిపాలెంలో నేతల పరిస్థితి. కాకుటూరివారిపాలెంలో జరిగిన సంఘటన కారణంగా ఇటీవల టంగుటూరు ఎస్సైపై ఏసీబీ దాడి, ఆయన జైలుపాలు, సెలవులో వెళ్లిపోయిన పంచాయతీ కార్యదర్శి. ఇన్ని విషయాలకు మూలం ఒకే ఒక సంఘటన. అదే నిర్మాణంలో ఉన్న రెండు పొగాకు బ్యారన్ల వివాదం. ఊరి నడిబొడ్డున ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం అధికార పార్టీ అండ ఉందన్న అహంతో రెండు పొగాకు బ్యారన్ల నిర్మాణాలు రైతు ప్రారంభించారు. కొంత ప్రయివేట్, కొంత ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పదేళ్ల నాడు పంచాయతీ వారు నాటిన చెట్టును నరికేసి ఆస్థలంలో రెండు బ్యారన్ల నిర్మాణాలు ప్రారంభించారు. ఈవిషయమై చుట్టపక్కల గృహస్తులంతా తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్‌కి, పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాల ద్వారా తమ వ్యతిరేకత చాటారు. దీంతో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అప్రమత్తమయ్యారు. ఈ విషయమై ముందుగా ఎంపీడీవో సుబ్రహ్మణ్యంకు, ఆతర్వాత ఎస్సైప నాగేశ్వరరావుకు ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్లిన పంచాయతీ కార్యదర్శిని ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ బ్యారన్ల అక్రమ నిర్మాణ విషయం సర్పంచ్ వచ్చి ఫిర్యాదు ఇవ్వాలని సూచించారు. రాత్రి చీకటి పడడంతో సర్పంచ్ తనయుడు కొమ్మినేని వెంకట్రావు సర్పంచ్ వద్ద నుంచి ఫిర్యాదు తీసుకొచ్చి ఎస్సైకి ఇచ్చేందుకు ప్రయత్నించగా ఎస్సై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు ఇవ్వడానికి నీవెవ్వడ్రా, నీకేమి సంబంధం, ఆమె రావాలని సర్పంచ్ తనయుడిని నానా దుర్భాషలాడాడు. ఇందుకు వెంకట్రావు సమాధానం చెబుతూ సార్, నేను సర్పంచ్ కుమారుడను, ఆమె వయస్సు ఏడుపదులు, పైగా చీకటి పడింది. అందుకే ఆమె నుంచి ఫిర్యాదు నేనే తెచ్చానని చెప్పాడు. ఫిర్యాదు తీసుకునేందుకు ససేమిరా అన్న ఎస్సై వెంటనే నువ్వు బయటకు వెళ్లిపోవాలని హుంకరించాడు. జరిగిన సంఘటనను తీవ్ర అవమానంగా భావించిన వెంకట్రావు తన కుటుంబ సభ్యులతో చర్చించుకున్నారు. ఈసంఘటనే ఎస్సైపై ఏసీబీ దాడికి కారణమయ్యింది. ఇంత జరిగినా సరే ఆరైతు తన పని ఆపలేదు. శుక్రవారం మళ్లీ బ్యారన్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఎవరెమన్నారో, అందుబాటులో మెటీరియల్ లేదో, కూలీలు లేరో ఏమో కాని శనివారం పని జరగలేదు. బ్యారన్ల నిర్మాణ పనులు చూస్తున్న జనం ఆశ్చర్యపోతున్నారు.

సాగర్ నీటితో చెరువులను నింపాలి : ఆర్డీవో

ఒంగోలు కలెక్టరేట్, ఏప్రిల్ 6: ఒంగోలులో తాగునీటి సమస్య తలెత్తకుండా సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను సాగర్ నీటితో నింపాలని ఆర్డీవో సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఒంగోలులోని ఆర్డీవో కార్యాలయంలో తాగునీటి సమస్యపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో అయన మాట్లాడారు. ఎన్ఎస్‌పీ కాలువలో వచ్చే సాగర్ నీరును రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్‌శాఖ, పోలీసు సిబ్బందితో సాగర్ నీరు దుర్వినియోగం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

తర్లుపాడు, ఏప్రిల్ 6: మండలంలోని పోతలపాడు, నాగెళ్లముడుపులో వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా పత్రాలను ఎంపీడీవో చంద్రశేఖర్‌రావుకు శనివారం అందజేశారు. పోతలపాడులో ఆరుగురు, నాగెళ్లముడుపులో 10 మంది వలంటీర్లు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు.



మార్కాపురం మున్సిపల్ కార్యాలయం

వైసీపీ నేతల 'చెత్త' ఆలోచన

- కొలువు నేతల వద్ద.. వేతనం మున్సిపాలిటీ వద్ద
- పడకేస్తున్న పారిశుధ్యం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

మార్కాపురం వన్‌టౌన్, ఏప్రిల్ 6: మార్కాపురం మున్సిపాలిటీలో వైసీపీ నేతల చెత్త ఆలోచనలతో సాధారణ పారిశుధ్య కార్మికులు చిన్నబుచ్చు కుంటున్నారు. ఒకరేమో నిత్యం చెత్త కుప్పల వద్ద తమ జీవితాలు పణంగా పెట్టి పట్టణానికి స్వచ్ఛత సొబగులు అద్దుతుంటే కొందరేమో నేతల పంచన చేరి కడుపులో చల్ల కదలకుండా వారి సేవల్లో తరిస్తున్నారు.

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 181 మంది ఒప్పంద పారిశుధ్య కార్మికులతో పాటు రెగ్యులర్ ఉద్యోగులు మరో 17మంది పనిచేస్తున్నారు. ఒప్పంద కార్మికులకు నెలకు రూ.21వేలు ప్రభుత్వం వేతనం ఇస్తోంది. ఒప్పంద కార్మికులను ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు మార్చుకోవడం పరిపాటిగా మారింది. ముఖ్యనాయకులు ప్రాపకం ఉంటేనే ఉద్యోగం ఉంటుంది. ఇక ముఖ్యనేతలు సైతం తమ అనునాయకులకు మున్సిపాలిటీలో కొలువు చూపిస్తున్నారు. పేరుకు అక్కడ కొలువు ఉన్నా.. నిత్యం వారు మాత్రం ఈ నేతల వద్ద స్వామిసేవలో తరించాల్సిందే.

ముఖ్యనేతల ప్రాపకం కోసం ఆరాటం

పారిశుధ్య కార్మికులు నిత్యం చీపుర్లు పట్టి రోడ్లు ఊడ్చడం, పారలతో కాలువలు శుభ్రం చేయడం వంటి కష్టంతో కూడుకున్న పని చేయాలి. అదే నేతల వద్ద అయితే పని తక్కువగా ఉంటుందని భావించే కొందరూ అటువైపు మొగ్గు చూపుతున్నారు. వేతనం కోసం హాజరు, పారిశుధ్య విభాగ అధికారుల వద్ద ఉదయం వేయించుకోవటం ఆ వెంటనే నేతల వద్ద హాజరుకావటం ఆనవాయితీగా మారింది. ఈ విధంగా 30 మంది వరకు సిబ్బంది విధులకు డుమ్మా కొడుతున్నారు. వీరు అధికార పార్టీ ముఖ్య నాయకుల వద్ద పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు కారు డ్రైవర్లుగా, ఇంకొందరు ఇళ్లల్లో, మరి కొందరు వ్యక్తిగత సహాకులుగా పనిచేస్తున్నారు. ఒక అధికార పార్టీ నాయకుడి వద్ద ఒక కార్మికుడు డ్రైవర్‌గా కొనసాగుతున్నాడు. ఒక నాయకుడైతే సుమారు ముగ్గురిని వ్యక్తిగత సహాకులుగా పెట్టుకున్నట్లు సమాచారం. మరో మాజీ కౌన్సిలర్ అయితే సమీప బంధువుల ఇద్దరిని పారిశుధ్య విభాగంలో విధుల్లో చేర్పించారు. ఈ పరాన్నజీవులు గత పదేళ్ల నుంచి పురపాలక సంఘంలో వేతనాలు తీసుకుంటున్నా ఒక్క రోజు కూడా పనిచేసిన దాఖలాలు లేవు. ఉన్నతాధికారులు ఎవరైనా పురపాలక సంఘానికి వచ్చినప్పుడు మాత్రమే అందరు కార్మికులు దర్శనమిస్తారు.

పర్యవేక్షణ పెరిగినా మారని తీరు

గతంలో మున్సిపాలిటీ పర్యవేక్షణ విభాగం అంటే ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వారి కింద ప్రాంతాల వారీగా కొందరు సూపర్‌వైజర్లు ఉండేవారు. వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు తర్వాత పర్యవేక్షణ భారీ ఎత్తున పెరిగింది. 21 వార్డు సచివాలయాలు ఉండగా ప్రతి సచివాలయంలో శానిటరీ అసిస్టెంట్ పోస్టు ఉంది. మున్సిపాలిటీలోని కార్మికులందరినీ వార్డు పరిమాణాన్ని బట్టి కేటాయించి పనులు నిర్వహిస్తున్నారు. గతంలో పోల్చితే శానిటరీ అసిస్టెంట్‌ల ద్వారా పర్యవేక్షణ పెరిగినా విధులకు డుమ్మా కొట్టి నేతల వద్ద పనిచేసే వారిని మాత్రం అదుపు చేయలేకపోతున్నారు. ఎవరైనా శానిటరీ అసిస్టెంట్లు ఇదేంపద్దతి అని ప్రశ్నిస్తే అధికార నాయకుల నుంచి ఒత్తిళ్లు ఎదురవుతున్నాయి. దీంతో చేసేదేమి లేక వారు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అంతిమంగా పురపాలక సంఘం పారిశుధ్యం పడకేసింది.





9వ వార్డులో, రజక వీధిలో పేరుకుపోయిన చెత్త

నానాటికి తీసికట్టుగా పారిశుధ్యం

మార్కాపురం పట్టణంలోని పారిశుధ్య పరిస్థితి నానాటికి తీసికట్టుగా మారుతోంది. ఏ ప్రాంతంలో చూసినా, చెత్త పేరుకుపోతోంది. కొన్ని వార్డుల్లో పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. ఆయా ప్రాంతాలలో తిరగాలంటేనే ముక్కు పుటాలు అదురుతున్నాయి. ఇంత జరుగుతున్నా పురపాలక పారిశుధ్య విభాగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. జనాభాకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బంది ఉన్నా.., వారికి అసలు పనికంటే అధికార పార్టీ నేతల వద్ద సేవలకే సమయం సరిపోతుంది. పదుల సంఖ్యలో ఇలా సిబ్బంది పారిశుధ్య విధులకు దూరంగా ఉండటంతో పరిస్థితి అదుపు తప్పుతోంది. సాధారణంగా వేసవి కాలంలో ఏ ప్రాంతంలోనైనా దోమల ఉధృతి తక్కువగా ఉంటుంది. కానీ మార్కాపురం మాత్రం అందుకు మినహాయింపు. ఏడాది పొడువునా ఇక్కడ దోమలు రాజ్యమేలటం గమనర్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

అవీ..ఇవీ..

ఓటర్లకు అవగాహన ర్యాలీ



ఓటర్ల అవగాహనా ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

త్రిపురాంతకం, ఏప్రిల్ 6: ఓటర్ల అవగాహన ర్యాలీని మండల కేంద్రంలో అధికారులు శనివారం నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం నుండి ప్రధాన రహదారి గుండా ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఓటు విలువను, ప్రాముఖ్యతను గ్రామస్తులకు అధికారులు వివరించారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు రామకృష్ణ శివప్రసాద్, నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో సాంబశివరావు, ఎంఈవో రాజశేఖరరెడ్డి, ఆర్‌ఐ ముకుందహరి, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులు ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పీడీ రవీంద్రరెడ్డి

గిద్దలూరు, ఏప్రిల్ 6 : మండలంలోని దిగువమెట్ట చెంచుగూడెంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బీ.రవీంద్రరెడ్డి మాట్లాడుతూ చెంచుగూడెంలో ఉన్న ప్రతి ఒక్క ఓటరు మే 13న జరిగే ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చెంచుగూడెంలో మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ పాకెట్లను అందించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకుంటామని చెంచు గిజనులతో ప్రతిజ్ఞ చేయించారు.

గర్భిణి అనుమానాస్పద మృతి



మృతిచెందిన ప్రసన్న

కొమరోలు, ఏప్రిల్6 : కొమరోలు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఎదురు వీధిలో నివసిస్తున్న లంకోజి ప్రసన్న(30) అనే నాలుగు నెలల గర్భవతి అనువూనాస్పంద స్థితిలో మృతిచెందింది. శనివారం రాత్రి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. తెలిసిన సమాచారం మేరకు కొమరోలు గ్రామానికి చెందిన లంకోజి నారాయణ, మండలంలోని మోట్టుపల్లి గ్రామానికి చెందిన ప్రసన్నలకు 15 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరు కార్పెంటర్ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరికి ఒక పాప కూడ ఉంది. శనివారం ఉదయం నారాయణ పాపను తీసుకొని కార్పెంటర్ పనిపై వెళ్లారు. సాయంత్రం పని ముగించుకుని ఇంటికి వచ్చేసరికి బాత్ రూంలో రక్తపు మడుగో భార్య మృతిచెంది ఉంది. వెంటనే సమాచారాన్ని ప్రసన్న కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు ఘటనా స్థలంలోని సన్నివేశాన్ని చూసి అనుమా నం వ్యక్తంచేస్తూ కొమరోలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సర్వీస్ నుంచి ఉద్యోగి తొలగింపు

పుల్లలచెరువు, మార్చి 12: టీడీపీ కండువా కప్పుకున్న ఉద్యోగిని విధుల నుంచి తొలగిస్తూ, వై.పాలెం ఎన్నికల అధికారి పి.శ్రీలేఖ శనివారం తెలిపారు. వై.పాలెం(దరిమడుగు) మహత్మజ్యోతిరావ్‌పూలే బీసీ హస్టల్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ముండ్లా నరసింహులు ఇటీవల టీడీపీ కండువా కప్పుకున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు రాఘవరెడ్డితో కలిసి టీడీపీ కండువా కప్పుకున్నట్లు పత్రికల్లో రావడంతో సర్వీస్ నుంచి తొలగించినట్లు తెలిపారు.

విధుల నుంచి వలంటీర్ తొలగింపు

పుల్లలచెరువు, మార్చి 12: వైసీపీ ప్రచారంలో పాల్గొన్న దోర్నాల మండలం చిన్న దోర్నాల గ్రామ వలంటీర్లను విధుల నుంచి శాశ్వతంగా తొలగించినట్లు వై.పాలెం ఎన్నికల అధికారి పి.శ్రీలేఖ శనివారం తెలిపారు. క్లస్టరు నెం.11లో పనిచేస్తున్న ఎలకపాటి అల్లూరయ్య వైసీపీ ప్రచారంలో పాల్గొన్నారు. సివిజిల్ ద్వారా స్థానికులు ఫిర్యాదు చేయడంతో దోర్నాల ఎంపీడీవో నివేదిక ప్రకారం వలంటీరును విధుల నుంచి తొలగించినట్లు ఆమె తెలిపారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

తర్లుపాడు, ఏప్రిల్ 6: మండలంలోని పోతలపాడు, నాగెళ్లముడుపులో వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా పత్రాలను ఎంపీడీవో చంద్రశేఖర్‌రావుకు అందజేశారు. పోతలపాడులో ఆరుగురు, నాగెళ్లముడుపులో 10 మంది వలంటీర్లు రాజీనామా చేశారు.

విలేజ్ సర్వేయర్‌పై దాడి..కేసు నమోదు

పొదిలి, ఏప్రిల్ 6 : మండలంలోని గొల్లపల్లి గ్రామంలో విధి నిర్వహణలో ఉన్న విలేజ్ సర్వేయర్‌పై దాడి జరిగిన ఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామ సచివాలయంలో విలేజ్ సర్వేయర్‌గా షేక్ మస్తాన్‌వలి పనిచేస్తున్నాడు. ఆయనపై అదే గ్రామానికి చెందిన పేరం సత్యనారాయణరెడ్డి అనే వ్యక్తి మద్యంమత్తులో దాడి చేసి గామపరిచినట్లు ఐఎస్ఐ కోటయ్య తెలిపారు. మస్తాన్‌వలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

కుంగిన చప్టా - పొంచిఉన్న ప్రమాదం



ధ్వంసమై కుంగిన చప్టా

గిద్దలూరు, ఏప్రిల్ 6 : పట్టణంలోని క్లబ్ రోడ్డు నుంచి జాతీయ రహదారి కాలువపై ఏర్పాటు చేసిన చప్టా ధ్వంసమై కుంగిపోయింది. ఈ రోడ్డులో ట్రాన్స్‌పోర్టు ఆఫీసులు, హోల్‌సేల్ వ్యాపారులు ఉన్నాయి. దీంతో అధిక లోడు ఉన్న లారీలు నిత్యం వచ్చి పోతుంటాయి. కాలువపై నిర్మించిన చప్టా కుంగిపోవడంతో లారీలు వచ్చిన సందర్భంలో పూర్తిగా ధ్వంసమై ప్రమాదం జరుగుతుందని వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. కొన్నేళ్లుగా చప్టా రోజురోజుకు కుంగిపైన ఉన్న సిమెంటు దిమ్మెలు పగిలిపోతుండడం, ఒక దానికి ఒకటి దూరంగా జరుగుతుండడంతో రాత్రివేళలో ద్విచక్ర వాహనచోదకులు, పాదాచారులు కిందపడి గాయాల పాలవుతున్నారు. అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.

బాలాజీకి భరోసా

పిలిపించుకొని మాట్లాడిన లోకేష్

ఆంధ్రజ్యోతి, ఒంగోలు

తెలుగుదేశం పార్టీ ఒంగోలు లోక్‌సభ అధ్యక్షుడు నూకసాని బాలాజీ రాజకీయ భవితవ్యంపై టీడీపీ భరోసా ఇచ్చింది. ప్రస్తుత ఎన్నికల్లో ఆయనకు పోటీచేసే అవకాశం ఆపార్టీ కల్పించలేకపోవడం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం లోకేష్ ఆహ్వానం మేరకు బాలాజీ ఉండవల్లిలో లోకేష్‌ను కలిశారు. ఎన్నికల్లో పోటీకి అవకాశం ఇవ్వలేకపోయినా భవిష్యత్తులో ఇటు పార్టీ, అటు ప్రభుత్వపరంగా మంచి అవకాశం ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. అనంతరం ఒంగోలు లోక్‌సభ పరిధిలో ఆయా నియోజవర్గాల్లో పార్టీ ప్రచార కార్యక్రమాల తీరుతెన్నులపై బాలాజీ ద్వారా ఆయన సమాచారం తెలుసుకున్నారు. ఇటీవల మార్కాపురం వచ్చిన చంద్రబాబు దృష్టికి బలాజీ విషయాన్ని జిల్లాలోని ఆపార్టీ నాయకులు తీసుకెళ్లిన విషయం విదితమే.

టీడీపీ గెలుపు- అభివృద్ధికి మలుపు : ఎరిక్షన్‌బాబు

త్రిపురాంతకం, ఏప్రిల్ 6: టీడీపీ గెలుపు-అభివృద్ధికి మలుపు అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం ఆయన మండలంలోని విశ్వనాథపురంలో టీడీపీ, జనసేన, బీజేపీ మండల నాయకులతో కలిసి పర్యటించారు. సూపర్ సిక్స్ పథకాలు, బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. గత ఐదేళ్లలో వైసీపీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకుందామని పిలుపునిచ్చారు. టీడీపీ గెలిచిన వెంటనే మార్కాపురం జిల్లా వస్తుందని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎం.వలరాజు, ఎం.శ్రీనివాసరెడ్డి, డి.చలమయ్య, ఏ.నాసరరెడ్డి, ఎంఅల్లూరిరెడ్డి, కె.ఏడుకొండలు, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



విశ్వనాథపురంలో పర్యటిస్తున్న ఎరిక్షన్‌బాబు



ప్రచారం చేస్తున్న డాక్టర్ చల్సియా, అజిత్, రవీంద్ర

పుల్లలచెరువు : ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టీడీపీ ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం ఎర్రగొండపాలెం పట్టణంలోని ఇందిర నగర్, రవీంద్ర వైద్యశాల సమీపంలో డాక్టరు మన్నె రవీంద్ర ఎరిక్షన్‌బాబు కుమార్తె చెల్సియా, కుమారుడు అజిత్, టీడీపీ నాయకులు ఇంటింటికి ప్రచారం చేశారు ఈ సందర్భంగా డాక్టర్ మన్నె రవీంద్ర మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎడాదికి మూడు గ్యాసు సిలిండర్లు, నెలకు 18 నుంచి 60 ఏళ్ల లోపు మహిళకు 1500 ఆర్థిక సహాయం, రైతులకు ఏడాదికి 20 వేలు సహాయం, నిరుద్యోగులకు నెలకు 3 వేల భృతి అందజేస్తారని అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు వేసిన రోడ్లు తప్ప ఎక్కడ రోడ్డులు లేవని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు చేకూరి సుబ్బయ్య ఎరిక్షన్‌బాబు కుమార్తె డాక్టరు చెల్సియా , కుమారుడు అజిత్, టీడీపీ నాయకులు గోళ్ల సుబ్బారావు, వేగినాటి శ్రీనివాస్, కొత్తభాస్కర్, నెమలిపురి సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరాచకపాలనకు చరమగీతం

- టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి



మార్కాపురంలో ప్రచారంలో పాల్గొన్న కందుల రామిరెడ్డి, నేతలు

మార్కాపురం, ఏప్రిల్ 6: రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు రానున్న ఎన్నికలలో ప్రజలు చరమగీతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారని టీడీపీ మార్కాపురం పోల్‌మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి అన్నారు. పట్టణంలోని 24, 25వ వార్డులో శనివారం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే ఏపీలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తల్లికి వందనం పథకంలో భాగంగా ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరికీ రూ.15వేలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధి కింద 15 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు, దీపం పేరుతో ఏడాదికి 3 ఉచిత సిలెండర్లు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితం ప్రయాణం, ప్రతిరైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున్, కందుల వసంతలక్ష్మి, మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ రాధిక తదితరులు పాల్గొన్నారు.జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, టీడీపీ నాయకులు యక్కలి కాశీవిశ్వనాథం, కందుల విఘ్నేష్, రోహిత్, బీజేపీ నాయకులు పి.వి.కృష్ణారావు, బొంతల కృష్ణ, జనసనే నాయకులు జావీద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసగించిన జగన్మోహన్‌రెడ్డి

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి

కంభం, ఏప్రిల్ 6 : రాష్ట్రంలో రైతుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి వారిని దగా చేశాడని గిద్దలూరు ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం కంభం మండలంలోని లింగోజీపల్లి, తెల్లదిన్నె, ఎల్.కోట, ఔరంగబాద్, నడింపల్లి, సైదాపురం, కందులాపురం, సూరేపల్లి, రావిపాడు, జంగంగుంట్ల, కాగితాలగూడెం, హజరత్‌గూడెం, దర్గ, దేవనగరం, పెద్దనల్లకాల్వ, చిన్ననల్లకాల్వ, లింగాపురం, యర్రబాలెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రాగానే అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ.15వేలు అందజేయనున్నట్లు తెలిపారు. మహిళ సంక్షేమం కోసం మహాశక్తి పథకం, బీసీల రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం వంటి సూపర్‌సిక్స్ పథకాలను అమలుజేయనున్నట్లు తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మండల, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన దర్గా గ్రామ వైసీపీ నాయకులు

కంభం : కంభం మండలం దర్గా గ్రామంలో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి ఇంచుమించు 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. టీడీపీ యువనాయకుడు మేకల పవన్ ఆధ్వర్యంలో వీరు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ అశోక్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీలో చేరిన వారిలో కప్పల సుబ్బారావు, గొట్టం తిరుపయ్య, ఏ.శ్రీనివాసులు, నారుబోయిన కోటయ్య, జింకా పోలురాజు, జింకా మహేష్, జింకా శివ, మేకల బ్రహ్మయ్య, మేకల పెద్దిరాజు, దండు మహేష్, మాదాల వెంకటరమణ, గాలి పీరయ్య, గాలి బ్రహ్మయ్య, ఎ.సుబ్బారావు, ప్రశాంత్, చిన్న బ్రహ్మయ్య, సురేష్, కాశయ్య, పెద్దకాశయ్య, నడిపి కాశయ్య, చిన్నకొండయ్య, ఆవులయ్య, పిచ్చయ్య, తదితరులు ఉన్నారు.



ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన నేతలు

కంభం : దర్గా గ్రామంలో టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దేమా రవి ఆధ్వర్యంలో 35 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారందరికీ అశోక్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంభం : కంభం మండలం రావిపాడు గ్రామంలో వైసీపీని వీడి పలువురు కార్యకర్తలు టీడీపీలో చేరారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిలో ఎక్కులూరి శ్రీరాములు, కలగట్ల యజరాములు, సయ్యద్ భాషా, వీరిశెట్టి వెంకటసుబ్బయ్య తదితరులున్నారు. లింగోజిపల్లి గ్రామంలో రావూరి చిన్నవెంకటరాజులు, సత్యనారాయణ, నడింపల్లి నుంచి కైరంకొండ రంగసాయి, కందులాపురంలో మాజీ వార్డు సభ్యులు ముదర్సు శ్రీనివాసులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన



కరపత్రాలను పంపిణీ చేస్తున్న రోహిత్‌రెడ్డి

తర్లుపాడు, ఏప్రిల్ 6: తర్లుపాడులోని ముదిరాజ్ కాలనీ, ఎస్సీ కాలనీలలో టీడీపీ యువనాయకులు కందుల రోహిత్‌రెడ్డి శనివారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అమలులోకి వచ్చిన తర్వాత అమలు చేయనున్న సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పలు పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మార్కాపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉడుముల చిన్నపురెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు పి.గోపినాథ్‌చౌదరి, టీడీపీ నాయకులు జి.సుబ్బయ్య, ఈర్ల వెంకటయ్య, జి.నరసింహులు, ఎస్.లక్ష్మయ్య, కె.శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాల అమలు

డాక్టర్ ఉగ్ర విజయాన్ని కాంక్షిస్తూ శ్రేణుల ప్రచారం

కనిగిరి, ఏప్రిల్ 6 : టీడీపీ ప్రభుత్వంతోనే ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని పార్టీ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ అన్నారు. మున్సిపాల్టీ పరిధిలోని 20వ వార్డులో శనివారం రాత్రి టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే లక్షలాదిమంది యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. అంతేకాకుండా ఉన్నత విద్యనభ్యసించి తల్లిదండ్రులపై ఆధారపడకుండా యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు అందిస్తామన్నారు. 2014లో అధికారంలో వచ్చిన టీడీపీ హయాంలో కూడా నిరుద్యోగ భృతి అందించినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు, ప్రతి మహిళకు నెలకు రూ.15వందలు, చదువుకునే పిల్లలకు ఏడాదికి రూ.15వేలు అందిస్తామన్నారు. అంతేకాకుండా ఏడాదికి ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం చంద్రబాబు కల్పించనున్నట్లు చెప్పారు. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో కనిగిరి ప్రాంత అభివృద్ధి లేదన్నారు. ఏం అభివృద్ధి చేశారో ప్రచారానికి వచ్చే వారిని ప్రజలు నిలదీయాలన్నారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేసుకుంటున్న ఉగ్రను గెలిపించుకుంటే కనిగిరికి మంచినీటితో పాటు అభివృద్ధిలో చేస్తారన్నారు. ఓట్లు దండుకునేందుకు వచ్చే వైసీపీ నేతల కల్లబొల్లి హామీలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో నాయకులు రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, బుల్లా బాలబాబు, గుడిపాటి ఖాదర్, చిలకపాటి లక్ష్మయ్య, షేక్ నజిముద్దీన్, జేపీ రాజు, కొట్టే ప్రసాద్, ఆసుల వెంకటేశ్వర్లు, తెలుగు మహిళలు కరణం అరుణ, షేక్‌వాజిదాబేగం, దొరసాని, నారాయణమ్మ, తులసి, కే నీరజ, అమ్ములమ్మ, సమీరా, ఫాతిమా, దనలక్ష్మి పాల్గొన్నారు.



20వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఫిరోజ్, శ్రేణులు

హనుమంతునిపాడు మండలంలో..

మండలంలోని హనుమంతాపురం పంచాయతీ పరిధిలోని నారాయపల్లి, రంగంపేట గ్రామాల్లో సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌సిక్స్ పథకాల పత్రాలను, టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర కనిగిరి ప్రాంత అభివృద్ధి కోసం అమలు చేయనున్న 5 ప్రణాళికల పత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. వచ్చే ఎన్నికలో ఉగ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ మాజ అధ్యక్షుడు గాయం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, మురహరి నరసయ్య, కందుల వెంకటసుబ్బారెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు చలికినీడు రాజేష్ పాల్గొన్నారు.

వైసీపీ బరితెగింపు

- అనుమతులు లేకుండా సిద్ధం హోర్డింగ్‌లు
- టీడీపీ ఫిర్యాదుతో తొలగించిన అధికారులు



గడియార స్తంభం వద్ద ఫ్లెక్సీలు

దర్శి, ఏప్రిల్ 6 : వైసీపీ నాయకులు బరితెగిస్తున్నారు. ఎన్నికల నిబంధనలను తుంగలోతొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సీఎం జగన్ ఆదివారం రాత్రి దర్శిలో రోడ్‌షో నిర్వహించనున్న నేపథ్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో అనుమతులు లేకుండానే శనివారం వైసీపీ 'సిద్ధం' హోర్డింగ్‌లను ఏర్పాటు చేశారు. గడియార స్తంభం సెంటర్ వద్ద బహిరంగ ప్రదేశంలో కాంప్లెక్స్‌లపైన ఈ ప్రచార బోర్డులు ఉంచారు. టీడీపీ నేతలు ఈ విషయమై ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు నగర పంచాయతీ అధికారులు హోర్డింగ్‌లను తొలగించారు. ఒకపక్క ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నా, హెచ్చరిస్తున్నా వైసీపీ నాయకులు ఎక్కడో ఒక చోట నిబంధలు ఉల్లంఘించి ప్రచార బోర్డులను ఏర్పాటు చేస్తున్నారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల తెలిసినా అధికారులు కూడా మెతక వైఖరి అవలంబిస్తున్నారన్న విమర్శలున్నాయి. దీనిపై ఎన్నికల అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావును వివరణ కోరగా.. వైసీపీ హోర్డింగ్‌లను ఏర్పాటు చేసిన విషయాన్ని కొందరు టీడీపీ నాయకులు ఫిర్యాదు చేయగానే తొలగించాలని నగర పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వారు వెంటనే తొలగించారన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

టీడీపీలోకి భారీగా చేరికలు



డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన వెలిగొండ, పెదఇర్లపాడు వాసులు, డాక్టర్ లక్ష్మి సమక్షంలో టీడీపీలో చేరిన నాయుడుపాలెం గ్రామస్థులు,

20 కుటుంబాలు టీడీపీలో చేరిక

ఆహ్వానం పలికిన డాక్టర్ ఉగ్ర

వెలిగండ్ల, ఏప్రిల్ 6 : వెలిగండ్ల మండలంలో వలసల పరంపర కొనసాగుతూనే ఉన్నది. తాజాగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మండలంలోని అగ్రహా రం, కంకణంపాడు, పాపిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 20 కుటుంబాలు కనిగిరి టీడీపీ కార్యాలయానికి చేరుకోగా వారిని సాదరంగా స్వాగతం పలికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో జగన్ విఫలమయ్యారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీలో చెరిన వారిలో అద్దంకి నారాయణ, నన్నసాని రమేష్, నరేంద్ర, నేమియా, బాలు, సోబిరాల రమేష్, పొట్టిల్ల మాల్లికార్జున ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు చిలకల వెంకటేశ్వర్లు, చిలకల కృష్ణారెడ్డి, కొండు భాస్కరరెడ్డి, కర్నాటి భాస్కర్ రెడ్డి, సాన జయపాల్ రెడ్డి, మహేష్, నాసర్, మస్తాన్, కామిరెడ్డి, లక్ష్మీనారయణ, నారయణరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీని వీడిన పెదఇర్లపాడు గ్రామస్థులు

పీసీపల్లి : మండలంలోని పెద ఇర్లపాడు ఎస్సీ కాలనీకి చెందిన 11 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీ చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరినవారిలో ఇరపాడు వెసీపీ నాయకుడు ఓంకారం, ఎస్సీ సెల్ నాయకుడు ఎబినేజర్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీని వీడిన చిలకలపల్లి వాసులు

దర్శి : టీడీపీలోకి వైసీపీ నుంచి భారీగా చేరుతున్నారు. టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో దర్శిలో శనివారం దొనకొండ మండలం చిలకలపల్లి గ్రామానికి చెందిన ఓసీలు, ఎస్సీలు, 20 కుటుంబాల ప్రజలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముండ్లమూరుకు చెందిన వైసీపీ నాయకులు పడిగపాటి అంజిరెడ్డి, అంబటి శ్రీనివాసరెడ్డి, కు మ్మిత చెంచిరెడ్డి వైసీపీని వీడారు. డాక్టర్ లక్ష్మి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ పట్ల ప్రజల్లో అభిమానం పెరుగుతోందన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నా విజయానికి మీరంతా కష్టపడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదిస్తున్నారని అన్నారు. టీడీపీ కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య, దొనకొండ టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివకోళ్వరరావు, దర్శి ని యోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు, ముండ్లమూరు మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాస రావు, వీరపనేని రంగా, తెల్లయ్య పాల్గొన్నారు.

60 కుటుంబాలు టీడీపీలో చేరిక

ముండ్లమూరు : మండలంలోని నాయుడుపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పంబా సామేలు, స్టీవెన్, అంకారావు, చిన్న, ఇక్రయ్య, మరో 20 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టీడీపీలో పార్టీలో దేశం అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో పార్టీలో చేరారు. కంభంపాడులో మాజీ ఎంపీటీసీ, సీనియర్ రాజకీయ నాయకుడు గోరంట్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో 18 కుటుంబాలు, భట్లపల్లిలో 12 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ముండ్లమూరులో పడిగపాటి అంజిరెడ్డి, అంబటి శ్రీనివాసరెడ్డి, కుమ్మెత చెంచిరెడ్డితో పాటు పలు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాస రావు, బద్రి గోపాలరెడ్డి, గోడ అంజిరెడ్డి, మాజీ ఏఎంసీ వీరపనేని రంగా, ఏబేసు, ప్రసాద్ పాల్గొన్నారు.



సీఎం బస చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

నేడు జగన్ రాక

దర్శి, ఏప్రిల్ 6 : ఎన్నికల ప్రచారంలోకి భాగంగా ఆదివారం జగన్ దర్శి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. పొదిలి-మార్కాపురం రోడ్డులోని అడ్డరోడ్డు వద్ద సా యంత్రం 4.30 గంటలకు బహిరంగ సభ జరుగుతుంది. 5.30 కి బయలుదేరి పొదిలి, రాజంపల్లి మీదుగా రాత్రి 8 గంటలకు దర్శికి చేరుకుంటారు. అనంతరం దర్శి, కురిచేడు రోడ్డులోని వెంకటచలంపల్లి వద్ద రాత్రికి బస చేస్తారు. సీఎం బస చేసే ప్రాంతాన్ని ఎస్పీ సుమిత్ పరిశీలించారు.

చెక్ పోస్టుల తనిఖీ

ఒంగోలుక్రైం, ఏప్రిల్ 6 : జిల్లా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను శనివారం ఎస్పీ సుమిత్ సునీల్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిచారు. మద్దిపాడు, ముండ్లమూరు పోలీసు స్టేషన్ పరిధిలో చెక్ పోస్టులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం చెక్‌పోస్టుల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రజలను ప్రలోభాలకు గురిచేసే నగదు, నగలు, మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అడ్డుకోవాలని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదు అని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంతో పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాల తనిఖీలు చేయలని సూచించారు.

బ్రహ్మంగారి ఆలయంలో చోరీ



పొలంలో పడేసిన హుండీ

కురిచేడు, ఏప్రిల్ 6 : కురిచేడు దర్శి రోడ్డులో నూతనంగా నిర్మించి ప్రతిష్ఠ చేసిన వీరబ్రహ్మేంద్రస్వా మి దేవాలయంలో శుక్రవారం రా త్రి చోరీ జరిగింది. ఆలయ తాళాలు పగుల కొట్టి ఆలయంలోని హుండీని పక్కనే ఉన్న చేలల్లోకి తీసికెళ్లి పగులగొట్టి అందులోని డబ్బులను దొంగిలించారు. ఉదయాన్నే వచ్చిన పూజారి జూపూడి భువనాచారి తాళాలు పగులగొట్టి ఉండటం గమనించి ఆలయ కమిటీ వారికి తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఒంగోలు నుంచి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో షబ్బేఖదర్

రాత్రంతా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు



బిలాల్ మసీద్

పామూరు, ఏప్రిల్ 6 : రంజాన్ మాసంలోని ఓరాత్రిలో పవిత్ర గ్రంథం ఖురాన్ పూర్తి స్థాయిలో అవిష్కరణమైంది. ఆ రాత్రిని గౌరవించాలని అల్లాహ్ స్వయంగా తన వాణి వినిపించారని ముస్లింల విశ్వాసం. ఖురాన్‌లోని 30వ పేరా 97వ సూరాలో ఐదు ఆయత్ షబ్బేఖదర్ రాత్రి విశిష్టతలను తెలియ చేస్తున్నాయి. ఆ ఒక్క రాత్రి ప్రార్థన చేయడం వల్ల వెయ్యి రాత్రుల పుణ్యఫలం లభిస్తుందని పవిత్ర హదీసులు బోధిస్తున్నాయి. శనివారం రాత్రంత్రా ముస్లింలు మసీదుల్లో జాగారం చేసి తమ తప్పులను క్షమించాలని సన్మార్గంలో నడిపించాలని కోరుకుంటూ అల్లాహ్‌ను ప్రార్థించారు. రంజాన్ నెలలోనే విశ్వ ప్రపంచానికి మోక్షం కలిగించాలని మహమ్మద్ ప్రవక్త అల్లాహ్‌ను వేడుకున్నారు. గత ప్రవక్తల కాలంలో లేని పుణ్య రాత్రిని తీసుకొచ్చినట్లు అల్లాహ్ స్వయంగా దైవవాణి వినిపించారు. పవిత్ర రాత్రి ప్రార్థన వెయ్యిరాత్రుల పుణ్యాన్నిస్తుందని తెలిపారు. రంజాన్ మాసంలో ఫలానా రోజునే షబ్బేఖదర్ రాత్రి వస్తుందనే స్పష్టత లేదు. ఈ మాసాన్ని ముడు భాగాలుగా విభజించారు. మహాప్రవక్త స్వయంగా ఈ రాత్రి అన్వేషణ కోసం ప్రయత్నం చేశారని రంజాన్ మాసంలో 21 నంచి 30 రోజుల మధ్యలో ఆ రాత్రి పుణ్యాలు కనిపించాయని హదీసులు బోధిస్తున్నాయి. మహమ్మద్ ప్రవక్త అనుచరులు చెప్పిన వివరాలు ప్రకారం ఎక్కువ సార్లు షబ్బేఖదర్ రంజాన్ మాసంలోని 27వ రోజునే వస్తుందనే విశ్వాసం. షబ్బేఖదర్ రాత్రి దైవదూతలు దివి నుంచి భువికి వస్తారని పవిత్ర ఖురాన్ గ్రంథం చెప్తున్నదని ముస్లిం మత గురువులు తెలిపారు. దైవదూతలు భూమీద ఎవరైతే నమాజ్‌లు, జికిర్, ఇబాదత్ చేస్తుంటారో వారి వద్దకు వెళ్లి గుమిగూడి, కౌగిలించుకొని, కరచలనం చేసి వారితో కలిసి నమాజ్‌లో పాల్గొంటారు. రాత్రి ప్రార్థనలతో అల్లాహ్ నుంచి పాపాలకు క్షమాపణలు లభిస్తాయని, దేవదూతలు మద్దతు పలికిన ప్రార్థనలుగా అల్లాహ్ ఆమోదిస్తారని ముస్లింల నమ్మకం. ఈ రాత్రంతా పవిత్రంగా మసీదుల్లో జాగారం చేసి అల్లాహ్‌ను వేడుకుంటారు. ఈ సందర్భంగా పట్టణంలోని 7 మసీదులతో పాటు మండలంలోని వగ్గంపల్లి, నుచ్చుపొద, లక్ష్మీనరసాపురం, కందులవారిపల్లి, గ్రామాల్లోని మసీదులను రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున రంజాన్ ఉపవాసాలను ఆచరిస్తున్న భక్తుల కోసం సహర్ ఏర్పాట్లు చేశారు.



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి లోకేశ్వరరావు

ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

దర్శి, ఏప్రిల్ 6 : ఎన్నికల విధులను అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని దర్శి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు సూచించారు. ఈఆర్‌వో కార్యాలయంలో శనివారం ఆయన అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ తూచా తప్పకుండా అమలు జరిగే విధంగా అందరూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. కోడ్ ఉల్లంఘన జరిగితే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యవైఖరి అవలంబిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో దర్శి తహసీల్దార్ జీ సుజాత, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ దేవప్రసాద్, ఎంపీడీవో హనుమంతరావు, నగర పంచాయతీ కమిషనర్ వై మహేశ్వరరావు, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

పామూరు, ఏప్రిల్ 6 : నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం నేడు అగ్రరాజ్యాల సరసన చే రిందని నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ 44వ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 375 సీట్లు ఎన్డీఏ కు 400 సీట్లు సాధించే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగి తిరిగి అధికారంలోకి వచ్చె విదంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జె చినసుబ్బయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కే వెంకట సుబ్బారావు, కే హరగోపాల్, డీ పవన్‌కుమార్, పాడే అరవింద్, ఉప్పు మహేంద్ర పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ



విచారిస్తున్న డీఎస్పీ ప్రసాద్

తాళ్లూరు, ఏప్రిల్ 6 : కుల దూషణ కేసును పోలీసులు విచారించారు. శివరాంపురం గ్రా మ ఎస్సీ కులస్తులకు చెందిన పంటను అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాలు ధ్వంసం చేయడంతో కులంపేరుతో దూషించిన ఘటనపై నమోదైన కేసును చీరాల డీఎస్పీ బేతపూడి ప్రసాద్ శనివారం విచారణ చేపట్టారు. ఆ గ్రామానికి చెం దిన ఆబోతు విమలమ్మకు మోదేపల్లి గ్రామ సర్వే నంబరు 372/11లోని 19సెంట్ల భూమిలో మొక్కజొన్న సాగు చేపట్టారు. ఆదేగ్రామానికి చెందిన అగ్ర కులస్తులు ఆలోకం హరిబాబుమరో ముగ్గురు ఫిబ్రవరిలో మొక్కజొన్నను దున్నారు. దీనిపై ప్రశ్నించగా వారిని కులంపేరుతో దూషించారు. దీనిపై అద్దంకి పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. ముందుగా పోలీసులను ఆశ్రయించినా పట్టించుకోపోవడంతో దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్ర బాధితుల పక్షాన నిలబడ్డారు. డీఎస్పీ ప్రసాద్ సంఘటనా స్థలానికి వచ్చి ధ్వంసమైన పైరును, సాక్షులను విచారించారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య పొలాన్ని కాజేయాలన్న కుట్రతో వేసిన పంటలను ధ్వంసం చేశారని డీఎస్పీకి తెలిపారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత నాయకులు కాకుమాను రవి పాల్గొన్నారు.

ముమ్మరంగా టీడీపీ ప్రచారం

» ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్న కూటమి అభ్యర్థి డాక్టర్ లక్ష్మి » నీరాజనాలు పలుకుతున్న ప్రజలు



తూర్పుకంభంపాడులో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ లక్ష్మి

దర్శి, ఏప్రిల్ 6 : టీడీపీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. దర్శి పట్టణంలోని 18వ వార్డులో శనివారం టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమె ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీ ఇంటి ఆడపడుచుగా మీ వద్దకు వచ్చానని తనను ఆదరిస్తే మీకు అండగా ఉంటానని లక్ష్మి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో మహిళలు లక్ష్మికి ఘనస్వాగతం పలికారు. పూలవర్షం కురిపించడంతో పాటు శాలువాలు కప్పి సన్మానించారు. లక్ష్మి మహిళలతో ఆప్యాయంగా మాట్లాడారు. పలు ఇళ్ల వద్ద వృద్ధులతో కలిసి కూర్చొని మాట్లాడారు. దివంగత మాజీ మంత్రి హనుమంతరావు మనవరాలు పోటీ చేస్తుండడం తమకు సంతోషంగా ఉందని పలువురు వృద్ధులు వివరించారు. అంతకముందు లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కలవకొలను చంద్రశేఖర్, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు దారం సుబ్బారావు ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. ప్రచార కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిలర్ దారం నాగవేణి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తిండి నారాయణరెడ్డి, జనసేన దర్శి పట్టణ అధ్యక్షుడు సీహెచ్ కొండయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పసుపులేటి చిరంజీవి కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపించండి : డాక్టర్ లక్ష్మి



వృద్ధులతో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మి

ముండ్లమూరు : మా తాత మాజీ మంత్రి, స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు, మా నాన్న స్వర్గీయ గొట్టిపాటి నర్సయ్య కన్న కలలను, వారు ముండ్లమూరు మండలానికి చేసిన సేవలను గుర్తుంచుకొని మీ ఆడ పడుచుగా నన్ను ఆశీర్వదిస్తే జీవితాంతం రుణపడి మీకు సేవ చేస్తానని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆమె శనివారం మండలంలోని తూర్పు కంభంపాడు, భ ట్లపల్లి, నూజెండ్లపల్లి, సుంకరవారిపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా తూర్పు కంభంపాడులో నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పలు వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓ టరతో మాట్లాడుతూ గొట్టిపాటి కుటుంబం అంటే సేవ చేసే కుటుంబం అని మీలో నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు. తాను దర్శిలోనే ఉండి పేద ప్రజల కోసం ఆస్పత్రిని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికీ సేవలందిస్తానన్నారు. 40 సంవత్సరాలుగా గొట్టిపాటి కుటుంబం మీతో కలసి ఉందన్నారు. ఒక్కసారి మాట ఇస్తే నిలబెట్టుకుంటామన్నారు. ఆమెకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తాను లోకల్ కాదని ప్రచారం చేసే వైసీపీ నాయకులకు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలన్నారు. ముండ్లమూరు మండలం అంటే తన తాతకు, తన తండ్రికి, తన బాబాయికి ఎంతో అభిమానం ప్రజల గుండెల్లో కూడు కట్టుకుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీలు కొక్కెర నాగరాజు, వరగాని పౌలు, మాజీ మండల టీడీపీ అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, వీరపనేని రంగా, చాగంటి హనుమంతరావు, చాగంటి రాంబాబు, సర్పంచ్ కూరపాటి నారాయణ స్వామి, మారెళ్ళ ఎంపీటీసీ పాలపర్తి సుబ్బారావు, గోరంట్ల వీరాంజనేయులతో పాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న పువ్వాడి

మహిళల ఆర్థికాభివృద్ధే టీడీపీ లక్ష్యం

పామూరు, ఏప్రిల్ 6 : ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి నిత్యావసరాల వస్తువుల ధరలు, కరెంట్ చార్జీలు పెంచి మహిళలపై ఆర్థిక భారం మోపారని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర ఆదేశాలతో పట్టణంలోని రాచూరివారివీధి, భగత్‌సింగ్ రోడ్, కందుకూరు రోడ్ ప్రాంతాల్లో 280 బూత్ కమిటీ ఇన్‌చార్జి గడ్డం రామారావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి - భవిషత్తుకు గ్యారెంటి, మహిళాశక్తి, సూపర్‌సిక్స్ పదకాలపై శనివారం ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. వైసీపీ అక్రమ పాలనపట్ల అన్నివర్గాల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడ్డారని రానున్న ఎన్నికల్లో వైసీపీకి రాజకీయ సమాధి చేయాలని కోరారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటి పదకాలతో మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుందని మహిళాశక్తి పదకాలు అమలు చేసుకోనేందుకు ముఖ్య మంత్రిగా చంద్రబాబు, కనిగిరి ఎమ్మెల్యేగా ఉగ్రలను ఉన్నుకోవాలన్నారు. ఆర్థిక ప్రయోజనాలను వివరిస్తు కరపత్రాలను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కేవి రమణయ్య,జె చిన సుబ్బయ్య, టీడీపీ నాయకలు ఎం గంగరాజు, మాజీ సర్పంచ్ డీవి మనోహార్, బి నరశింహారావు, ఎస్ సాంబయ్య, షేక్ నాయబ్‌రసూల్, చిన హజరత్, సుభాని,పువ్వాడి వెంకట్‌చౌదరి, దేవరపు మాళోధబ్ఇ, మండ్ల రమణయ్య, గుత్తి మహేష్, ఎం రమాదేవి, జనసేన నాయకలు గుత్తి మహి పాల్గొన్నారు.



టీడీపీ పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రతి పథకం ప్రజా సంక్షేమం కోసమే..

పీసీపల్లి : ప్రజా సంక్షేమం కోసమే సూపర్‌సిక్స్ పథకాలను చంద్రబాబు రూపొందించారని టీడీపీ నాయకులు అన్నారు. మండలంలోని మారెళ్ల, కమ్మవారిపల్లి, చౌటపల్లి గ్రామాలలో శనివారం బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిన టీడీపీ శ్రేణులు మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు 50సంవత్సరాలకే పించను ఇస్తామని చెప్పారు. ఇప్పుడు ఇస్తున్న రూ.3వేల పింఛన్‌ను చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే రూ.4వేలకు పెంచడంతో పాటు ఈ ఏప్రిల్ నుంచే వర్తింపచేయనున్నట్లు వివరించారు. ప్రతి మహిళకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ప్రతి ఇంటికీ ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తారని చెప్పారు. అలాగే ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకున్నా ప్రతిఒక్కరికీ ఏడాదికి 15000 రూపాయలు ఇస్తుందని వారు చెప్పారు. కార్యక్రమంలో విజయ్, పరిమి వెంకటేశ్వర్లు, పువ్వాడి నాగరాజు, పువ్వాడి బ్రహ్మయ్య, నాగోతు ఎనివాసులు, ములకా నాగేశ్వరరావు, పరిమి మాలకొండయ్య, బోయపాటి సుబ్బారావు, ఏనుగంటి శ్రీను, శర్మ, నాగేంద్రబాబు, మల్లికార్జున, వీరపనేని పెద్దన్న, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మన్నం రమణయ్య, మాలకొడయ్య, మాల్యాద్రి, ఎబినేజరు, కోటయ్య, మాలకొండయ్య విష్ణు, సత్తిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చలివేంద్రాన్ని వినియోగించుకోవాలి



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

దొనకొండ, ఏప్రిల్ 6 : వేసవి ఎండలకు ప్రజల దాహార్తి తీర్చేందుకు దొనకొండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వసంతరావు నాయక్ కోరారు. దొనకొండలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజలు సంచరించే మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎంపీడీవో వసంత రావు నాయక్, సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి, దేవానంద్ శనివారం ప్రారంభించారు. వివిధ అవసరాల నిమిత్తం దొనకొండకు వచ్చే గ్రామాల్లోని ప్రజలు దాహార్తి నిమిత్తం ఇబ్బంది పడకుండా ఏర్పాటు చేసే చలివేంద్రాలను పాదచారులు విని యోగించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి డేవిడ్, వార్డు సభ్యులు బొందల రా జు, బట్టు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

ఆదివారం 7 ఏప్రిల్ 2024





క్రోసూరులో...



మహిళల హర్షాతిరేకం..





క్రోసూరులో...



సత్తెనపల్లిలో జన సందోహం

బాబుకు.. బ్రహ్మరథం



- దద్దరిల్లిన క్రోసూరు, సత్తెనపల్లి
- భారీగా తరలివచ్చిన మహిళలు, మైనార్టీలు

క్రోసూరు, సత్తెనపల్లి(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి), ఏప్రిల్ 6: జనమే జనం.. మహిళలు, యువత, పిల్లలు పోటెత్తారు. ప్రజాగళం సభలు దద్దరిల్లాయి. పల్నాట ఎన్నికల శంఖారావం పూరించేందుకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. భారీగా తరలివచ్చిన ప్రజానీకంతో క్రోసూరు, సత్తెనపల్లి ప్రధాన రహదారులు జనసంద్రాన్ని తలపించాయి. అడుగడుగునా ప్రజలు అధినేతకు అపూర్వ స్వాగతం పలికారు. సభలకు జనం పోటెత్తడంతో కూటమి శ్రేణుల్లో సరి కొత్త ఉత్సాహాన్ని నింపింది. చంద్రబాబు ప్రసంగాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఎక్స్‌కవేటర్ల సాయంతో భారీ పూలమాలలతో అభిమానులు, నేతలు చంద్రబాబును ఘనంగా సత్కరించారు. క్రోసూరులోని ఎన్టీఆర్ సెంటర్, సత్తెనపల్లిలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లలో జరిగిన ప్రజాగళం సభల్లో చంద్రబాబు ప్రసంగించారు. క్రోసూరు, సత్తెనపల్లికి ఎన్నోసార్లు వచ్చా.. ఈసారి మాత్రం ఎక్కడాలేని ఉత్సాహం వచ్చిందని జనాన్ని చూసిన అధినేత ఆనందం వ్యక్తం చేశారు. తొలుత చంద్రబాబు హెలికాప్టర్‌లో క్రోసూరుకు వచ్చారు. ఆ తర్వాత రోడ్‌షోగా క్రోసూరు, సత్తెనపల్లిలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ప్రసంగించారు. దారిపొడవునా ప్రజలు బాబుకు నీరాజనాలు పట్టారు. మండు టెండ ని లెక్క చేయకుండా వేలాదిమంది ప్రజలు శనివారం మధ్యాహ్నా మే అందుకూరు కూడలికి తరలివచ్చి నిరీక్షించారు.



సత్తెనపల్లిలో ప్రసంగిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, అభివాదం చేస్తున్న చంద్రబాబు, పక్కన శ్రీకృష్ణ దేవరాయలు

క్రోసూరులో కొమ్మాలపాటి, భాష్యం ప్రవీణ్ అనుచరులు, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఐక్యతని చాటారు. కొమ్మాలపాటి శ్రీధర్ అధ్యక్షతన సభ నిర్వహించాలని భాష్యం ప్రవీణ్‌కి ఆదేశాలు జారీ చేశారు. సభలో చంద్రబాబు ప్రసంగం ప్రారంభిస్తూనే పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఎమ్మెల్సీ పదవిని ప్రకటించారు. క్రోసూరు పర్యటన ముగించుకుని సత్తెనపల్లికి చేరుకోవడానికి ఆలస్యమైనప్పటికీ వేలాది మంది ప్రజలు చంద్రబాబు రాక కోసం నిరీక్షించారు. రాత్రి 10 గంటలైనా ఎంతో ఓపిగ్గా జనం చంద్రబాబు ప్రసంగాన్ని ఆలకించారు.

సత్తెనపల్లిలోనే బస

సత్తెనపల్లిలో శనివారం రాత్రి చంద్రబాబు బస చేశారు. సభ అనంతరం పట్టణంలోని వెంకటేశ్వర గ్రాండ్‌కు వెళ్లారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. పల్నాడు జిల్లాలోని ఏడు అసెంబ్లీ అభ్యర్థులు, లోక్‌సభ అభ్యర్థి లావుతో ఎన్నికల వ్యూహాలపై చంద్రబాబు చర్చించనున్నారు. అనంతరం మధ్యాహ్నాం రెండు గంటల తర్వాత చంద్రబాబు హెలికాప్టర్లో కృష్ణా జిల్లా పామర్రు బయలుదేరి వెళ్తారని టీడీపీ నేతలు తెలిపారు.



ప్రసంగిస్తున్న జంగా, పక్కన యరపతినేని



కపిలవాయికి పసుపు కండువా కప్పుతున్న చంద్రబాబు

- నాది విజన్.. జగన్‌ది పాయిజన్. గంజాయి కావాలంటే జగన్ రావాలి.. గంజాయి పోవాలంటే ఎన్డీయే అధికారంలోకి రావాలి.
- జాబ్ కావాలంటే బాబు రావాలి. మెగా డీఎస్సీ నిర్వహిస్తా. జాబ్ క్యాలండర్‌ను అమలు చేస్తా. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు ఉద్యోగ భృతి ఇస్తాను.
- వంద రోజుల్లో జే బ్రాంబ్ మద్యం, గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిస్తా.
- ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నా. దుల్హాన్.. రంజాన్ కానుకను అందిస్తా.
- కార్మికుల ఉపాధికి గండి కొట్టిన ఫ్యాన్‌కు ఈ ఎన్నికల్లో సమాధి కట్టాలి.
- సీఎం జగన్ జనానికి రూ.10 ఇచ్చి వారి నుంచి వివిధ రూపాల్లో రూ.100 తీసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీలో జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు.
- అధికారంలోకి రాగానే అమరావతిని నిర్మించి, పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించి వలసలు నివారిస్తా. పేదరికంలేని రాష్ట్రంగా తయారు చేస్తా.
- సంపద సృష్టించి అందరికీ పంచే పార్టీ తెలుగుదేశం. సూపర్ సిక్స్‌తో అందరి జీవితాలు మారతాయి.



గోదావరిని తీసుకొచ్చి.. సస్యశ్యామలం చేస్తా



- ఎన్డీఏ విజయంతో భవిష్యత్‌కు బంగారు బాటలు
- ఉచిత ఇసుక అందించి కార్మికులకు ఉపాధి కల్పిస్తా
- క్రోసూరు, సత్తెనపల్లి ప్రజాగళం సభల్లో చంద్రబాబు

ఈ ఏడాది సాగునీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. నేను అధికారంలో ఉండంగా గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వకు తరలించే ఎత్తిపోతల పథకాన్ని చేపడితే ఈ దుర్మార్గపు జగన్ దానిని నిలిపివేశాడు. మళ్లీ అధికారంలోకి రాగనే యుద్ధప్రాతిపదికన గోదావరి జలాల తరలింపు పథకాన్ని పూర్తి చేస్తా. గోదావరి జలాలతో ఆయకట్టును సస్యశ్యామలం చేస్తాను.. అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు క్రోసూరు.. సత్తెనపల్లి ప్రజాగళం సభల్లో స్పష్టం చేశారు. ఆయా సభల్లో ఆయన ప్రసంగిస్తూ అన్నదాతలకు రూ.20 వేలు ఆర్థిక సహాయంతో పాటు ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించేందు కోసం ప్రాజెక్టులు పూర్తి చేస్తానని తెలిపారు. ఎన్నికల వరకు యువకులు సైకిల్‌పై తిరిగి ఎన్డీఏను గెలిపిస్తే భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తానని చెప్పారు. ఇసుక ఉచితంగా అందించి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పిస్తానన్నారు. అమరావతిలో ఎలాంటి అవకతకలు జరగలేదని, కానీ కావాలనే దానిని చంపేశారన్నారు. పెదకూరపాడులో కూడా ఐటీ పార్క్ వస్తుందని హామీ ఇచ్చారు.

టీడీపీలోకి ఎమ్మెల్సీ జంగా, కపిలవాయి

పసుపు కండువా కప్పి ఆహ్వానించిన చంద్రబాబు

పల్నాడు జిల్లాలో వైపీపీకి బిగ్‌షాక్ తగిలింది. ప్రజాగళం సభల్లో వైసీపీ సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. గురజాల నియోజవర్గానికి చెందిన బీసీ నేత ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తన అనుచరులతో సత్తెనపల్లి ప్రజాగళం సభలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా క్రోసూరు సభలో నరసరావుపేటకి చెందిన వైసీపీ ముఖ్య నాయకుడు, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయ్ కుమార్, న్యాయవాది చిన్నపరెడ్డి టీడీపీలో చేరారు. వీరికి చంద్రబాబు పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంగా మాట్లాడుతూ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధికి విజన్ ఉన్న నేత చంద్రబాబు అవసరం ఉందన్నారు. పల్నాడు, రాష్ట్ర దిశ దశ మారాలంటే చంద్రబాబును సీఎంని చేసుకోవాలన్నారు.

వైసీపీలో అయోమయం

- సీటు ఇచ్చినా పోటీకి అభ్యర్థుల వెనుకంజ
- అద్దంకి, పర్చూరు అభ్యర్థుల మార్పుపై ప్రచారం
- ఏమిచేయాలో పాలుపోనిస్థితిలో తాడేపల్లి పెద్దలు

బాపట్ల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కొన్ని సీట్ల విషయంలో వైసీపీ పెద్దలు ఎన్నెన్నో మార్పులు చేశారు. పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో ఎన్ని మార్పులు చేపట్టినా పార్టీ పరిస్థితి మెరుగకపడపోగా నానాటికీ దిగజారుతుంది. ఈ క్రమంలో ఆయా అభ్యర్థులు పోటీకి వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం. సీటు దక్కినా పోటీకి ససేమిరా అంటుండటంతో వైసీపీలో అయోమయం నెలకొంటుంది. ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితులపై తాడేపల్లి పెద్దలకు ఏమిచేయాలో పాలుపోని పరిస్థితిలో ఉన్నారు. ఆయా అభ్యర్థుల మార్పుపై అధిష్ఠానం దృష్టి సారించినట్లు సమాచారం. పర్చూరు సీటు విషయంలో ఇప్పటికి మూడు సార్లు మార్చారు. మళ్లీ మార్పు జరిగితే నాలుగోసారి అవుతుంది. పర్చూరు ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్‌ను తప్పించి ఆ స్థానంలో అదే సామాజిక వర్గానికి చెందిన ఎడం బాలాజీని నియమించారు. అదేవిధంగా అద్దంకి విషయంలో నాలుగేళ్ల పాటు పనిచేసిన బాచిన కృష్ణచైతన్యను తప్పించి పాణెం హనిమిరెడ్డిని ఇన్‌చార్జిగా నియమించారు. అయితే ఈ రెండు సీట్ల విషయంలో వైసీపీ అధిష్ఠానం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ప్రత్యామ్నాయంగా కొత్తపేర్లు తెరపైకి తీసుకొచ్చే ఆలోచనలో తాడేపల్లి పెద్దలు ఉన్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. దర్శికి చెందిన ఓ మాజీ మంత్రి పేరు అద్దంకి సీటు విషయంలో రెండు రోజులుగా ప్రచారంలో ఉంది. నిన్నమొన్నటి వరకు వైసీపీలోనే ఉండి ఇటీవలే టీడీపీ తీర్థం పుచ్చుకున్న ఓ యువనేత కూడా ఉమ్మడి ప్రకాశానికి చెందిన మాజీ మంత్రి ద్వారా సీటు కోసం ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు సమాచారం. సహజంగా అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిత్వం కోసం పెద్దఎత్తున పోటీ ఉండడం సహజం. కానీ అందుకు భిన్నంగా ఖరారు చేసిన అభ్యర్థులు ఈ గుదిబండను వదిలించుకోవాలని చూడడం ఓ విచిత్రం అయితే ప్రత్యామ్నాయ పేర్ల విషయంలో కూడా అదే స్థాయిలో స్తబ్దత వైసీపీలో నెలకొని ఉండడం గమనార్హం.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (సాయంత్రం) 6.27(ఆదివారం)

సహారీ (ఉదయం) 4.40 (సోమవారం)

కోడ్ పక్కాగా అమలు చేయాలి

- జిల్లా అధికారులతో ముఖేశ్‌కుమార్‌మీనా

బాపట్ల, ఏప్రిల్ 6: జిల్లా పరిధిలో ఎన్నికల కోడ్, సీజర్ మేనేజ్‌మెంట్‌ను అధికారులు పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనా ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల అంశాలపై శనివారం ఆయన రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఓటర్ల దరఖాస్తుల పరిష్కారం, కోడ్ ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు, ఇతర ఫిర్యాదుల పరిష్కారం, సీజ్ చేసిన నగదు, మద్యం తదితర అంశాలపై కలెక్టర్, ఎస్పీలతో సమీక్షించారు. సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్, జేసీ శ్రీధర్, ఏఎస్పీ విఠలేశ్వర్, డీఆర్వో సత్తిబాబు, ఆర్‌వోలు, నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయపార్టీలు, అభ్యర్థులు ఇంటింటా ప్రచారాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు ఉండాలని లేకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు జిల్లాలకు రానున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు ఓపికగా విని పరిష్కరించాలన్నారు.



సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ శ్రీధర్



ఎండను తాళలేక ముసుగులు వేసుకొని వెళ్తున్న మహిళలు

భగభగ

- రారెత్తిస్తున్న భానుడు » పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు
- పలుచోట్ల 44 డిగ్రీలకు పైగా నమోదు
- తల్లడిల్లుతున్న వృద్ధులు, చిన్నారులు

ఒంగోలు (కలెక్టరేట్), ఏప్రిల్ 6 : భానుడు భగభగ మండుతున్నాడు. ఏప్రిల్ ఆరంభంలోనే తారెత్తిస్తున్నాడు. ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోతున్నాయి. ప్రధానంగా పశ్చిమప్రాంతంలో ఎండల తీవ్రత అధికంగా ఉంటోంది. శనివారం జిల్లాలోని అనేక ప్రాంతాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో గడపదాటి బయటకు వచ్చేందుకు కూడా ప్రజలు భయపడిపోయారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత కొనసాగింది. ఆసమయంలో పట్టణాల్లోని ప్రధాన రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. ఉక్కపోతతో వృద్ధులు, పిల్లలు తల్లడిల్లిపోయారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో శుక్రవారం 37 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా శనివారం అది 39 డిగ్రీలకు చేరింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో తోకపల్లిలో 44.80 డిగ్రీలు, పునుగోడులో 44.70. వెలిగండ్లలో 44.57, వెస్ట్‌వీరాయపాలెంలో 44.50. గంటువల్లిలో 44.21, వైచెర్లోపల్లిలో 44.04, తిప్పాయపాలెంలో 44.82 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇలా జిల్లాలోని అధిక ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగింది.

ఈత.. కడుపు కోత

- నీటి కుంటలోకి దిగి ఇద్దరు యువకుల దుర్మరణం
- బావమర్దిని రక్షించే క్రమంలో బావ మృతి
- ఇండ్లచెరువులో విషాదం



మృతదేహాల వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు



పత్తి వెంకటేశ్వర్లు



మన్నెం వెంకటేశ్వర్లు


దొనకొండ, ఏప్రిల్ 6 : ఈత సరదా ఇద్దరి ప్రాణాలు తీసింది. వారి కుటుంబ సభ్యులకు కడుపుకోతను మిగిల్చింది. స్నేహితులతో కలిసి నీటి కుంటలో మునిగిన బావమర్దిని కాపాడబోయి వరుసకు బావ అయిన యువకుడు కూడా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మండలంలోని పెద్దగుడిపాడు సమీపంలో శనివారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. ఇండ్లచెరువు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు పెద్దగుడిపాడు సమీపంలోని పొలాల్లో వ్యవసాయం నిమిత్తం తవ్విన నీటి కుంట వద్దకు మోటార్ సైకిళ్లపై ప్రతిరోజూ ఈతకు వెళ్తున్నారు. ఈక్రమంలో శనివారం వారితో పాటు బంధుత్వంలో వరుసకు బావ, బామ్మర్దులైన మన్నెం వెంకటేశ్వర్లు (25), పత్తి వెంకటేశ్వర్లు (20) ఇద్దరూ కుంట వద్దకు ఈతకు వెళ్లారు. అందరూ సరదాగా ఈత కొడుతుండగా పత్తి వెంకటేశ్వర్లుకు ఈత రాకపోవడంతో నడుముకు తాడు కట్టుకొని నీళ్లలోకి దిగాడు. అకస్మాత్తుగా తాడు తెగిపోవడంతో వెంకటేశ్వర్లు నీళ్లలో మునిగిపోయాడు. దీంతో భయపడిన మిగిలిన యువకులు గట్టుపైకి చేరారు. ఈ సమయంలో మన్నెం వెంకటేశ్వర్లు నీళ్లలో మునిగిపోయిన పత్తి వెంకటేశ్వర్లును రక్షించే క్రమంలో రెండుసార్లు లోతుకు వెళ్లి వెతికినా అతని జాడ కన్పించలేదు. దీంతో ఆందోళనతో మూడోసారి కుంటలో మరింత లోతుకు వెళ్లి తిరిగి పైకి రాలేదు. గట్టుమీద ఉన్న వారు బంధువులకు, గ్రామస్థులకు సమాచారం అందించారు. వారంతా హుటాహుటిన అక్కడికి చేరుకొని కుంటలోకి దిగి వెతుకులాడారు. కొద్దిసేపటికి మన్నెం వెంకటేశ్వర్లు, పత్తి వెంకటేశ్వర్లు మృతదేహాలను బయటకు తీశారు. సమాచారం అందుకున్న ఏఎస్సై శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే గ్రామానికి తరలించిన మృతదేహాలను పరిశీలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు

చేతికందిన కొడుకులు అప్పటి వరకు కళ్లముందు ఉండి గంటల వ్యవధిలోనే అనంతలోకాలకు వెళ్లడంతో ఇరు కుటుంబాల తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. పత్తి వెంకటనారాయణ, సాలమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు పత్తి వెంకటేశ్వర్లు ఉన్నారు. వెంకటేశ్వర్లు ఎనిమిదో తరగతి వరకూ చదువుకున్నాడు. పొలం పనుల్లో తల్లిదండ్రులకు చేదోడువాదుడుగా ఉంటున్న అతని మృతితో ఆ కుటుంబం రోదనలు మిన్నంటాయి. మన్నెం కోటయ్య, పుల్లమ్మ దంపతుల ఒకేఒక్క కుమారుడైన మన్నెం వెంకటేశ్వర్లు బీటెక్ చదివారు. చేతికందిన వారసుడు చేజారిపోయాడని వారు బోరున విలపిస్తున్నారు. ఒకే గ్రామం, ఒకే వీధిలోని బంధువులైన వీరిద్దరూమృతి చెందడం అందరినీ తీవ్రంగా కలిచివేసింది.

మద్యం అమ్మకాలపై ఈసీ ఆంక్షలు

గడచిన ఏడాది ప్రకారమే ఏరోజుకారోజు విక్రయాలు



మద్దులూరు రోడ్డులో మూసివేసిన మద్యం దుకాణం

కొండపి, ఏప్రిల్ 6: మద్యం అమ్మకాలపై ఈసీ నిబంధనలు విధించింది. గడచిన ఏడాది ఇదేరోజున అయా దుకాణాల్లో ఎంత విలువైన మద్యం అమ్మారో అంతే మద్యాన్ని మాత్రమే విక్రయించాలని ఈసీ ఆంక్షలు విధించింది. ఆ నిబంధన శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చిందని మద్యం దుకాణాల సిబ్బంది శనివారం తెలిపారు. కొండపిలో రెండు మద్యం దుకాణాలు ఉన్నాయి. రోజూ రాత్రి 9 గంటల వరకు మద్యం అమ్మకాలు సాగుతాయి. సహజంగా సాయంత్రం 6నుంచి మద్యం అమ్మకాలు అధికంగా ఉంటాయి. యథాప్రకారం శనివారం సాయంత్రం ఆరు గంటలకు మందుబాబులు దుకాణాలు వద్దకు చేరుకోగా, సిబ్బంది మాత్రం అప్పటికే ఈరోజు అమ్మకం కోటా అయిపోయిందని మూసివేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తాము కోటా ప్రకారం సీసాలను అమ్మేశామని, ఒక వ్యక్తికి ఒక సీసా మాత్రమే విక్రయించామని సిబ్బంది తెలిపారు. మొత్తంగా ఎన్నికల సంఘం మద్యం విక్రయాలను కట్టడి చేయాలని ఈ నిబంధన విధించిందని అంటున్నారు.

వైసీపీలో అయోమయం..!

- మూడుచోట్ల అలవిగాని సమస్యలు
- ఆగని వలసలు.. కనిపించని అసమ్మతి నేతలు
- బాచిన వైపు మళ్లీ చూపు
- కాంగ్రెస్ కండువాతో ఆమంచి భేటీలు



కాంగ్రెస్ కండువాతో ఆమంచి

ఆంధ్రజ్యోతి, ఒంగోలు :

అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో నెలకొన్న పరిస్థితులు వైసీపీ నాయకత్వాన్ని కలవరపాటుకు గురిచేస్తున్నాయి. నివారించేందుకు మార్గం కన్పించక ఆ పార్టీ అధినాయకత్వం తలలుపట్టుకుంటోంది. సరికొత్త ఆలోచనలు చేస్తోంది. కిందిస్థాయిలో మూడు నియోజకవర్గాల్లో టీడీపీలోకి వలసలు ఆగకపోగా, కూటమి అభ్యర్థులు దూకుడు పెంచారు. దీంతో సమీకరణలు మారిపోతున్నాయి. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థుల వ్యూహాత్మక కార్యక్రమాలు, ప్రచారాలు వైసీపీని కకావికలం చేస్తున్నాయి. అధికార పార్టీ అభ్యర్థుల ప్రచార కార్యక్రమం దేవుడెరుగు వలసల నివారణ కోసం నానాతంటాలు పడినా ఫలితం దక్కడం లేదు. మరోవైపు చీరాలలో మాజీ ఎమ్మెల్యే అమంచి కృష్ణమోహన్ కాంగ్రెస్ కండువాలతో నాయకులతో భేటీలు ప్రారంభించడం చర్చనీయాంశమైంది. ఈనేపథ్యంలో పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల వైసీపీ అభ్యర్థుల్లో మార్పు జరగవచ్చనే ప్రచారం ఆ పార్టీ శ్రేణులను మరింత గందరగోళానికి గురిచేస్తోంది.

తిరిగి బాచిన వైపు వైసీపీ చూపు

ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరిన అద్దంకి మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య, ఆయన కుమారుడు చైతన్య వైపు వైసీపీ అధిష్ఠానం మళ్లీ దృష్టి సారించిందన్న చర్చ అద్దంకి నియోజకవర్గ వైసీపీ శ్రేణుల్లో జరుగుతోంది. టీడీపీలో చేరిన గరటయ్య.. చైతన్యకు దర్శి టికెట్ ఆశించారు. అక్కడ టికెట్ లభించకపోవటంతో అసంతృప్తితో ఉన్నారు. ఈనేపథ్యంలో వైసీపీ అభ్యర్థులను వ్యతిరేకిస్తున్న నియోజకవర్గంలోని కొందరు ఆపార్టీ శ్రేణులు గరటయ్యకు టచ్‌లోకి వెళ్లినట్లు తెలిసింది. అద్దంకి ఎమ్మెల్యే అభ్యర్థి హనిమిరెడ్డిని మార్చే అవకాశాలు లేవని అధిష్ఠానం సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. పర్చూరు వైసీపీ అభ్యర్థిగా చైతన్య రంగంలోకి వస్తే బాగుంటుందని ప్రస్తుతం అక్కడి అభ్యర్థి బాలాజీ వ్యతిరేకులు గరటయ్యకు సూచించారు. అద్దంకి అభ్యర్థి హనిమిరెడ్డిని కూడా మార్పు చేస్తేనే ఫలితం ఉంటుందన్న అభిప్రాయాన్ని ఆ నియోజకవర్గంలోని గరటయ్య అనుచరులు వ్యక్తం చేసినట్లు తెలిసింది. గరటయ్యను, ఆయన కుమారుడిని పార్టీలోకి తీసుకొనే రెండింటిలో ఒక చోట అవకాశం ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని ఒకరిద్దరు నాయకులు ఆపార్టీ నాయకులు బాలినేని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే గరటయ్య, చైతన్య ఎవరూ వైసీపీ నాయకులకు టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం లేదు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కాపు సామాజికవర్గానికి కేవలం పర్చూరు నుంచే అవకాశం లభించింది. అందువలన ఆయన్ను మార్చే ప్రతిపాదనను జగన్ అంగీకరించకపోవచ్చని ఆపార్టీలోని ముఖ్య నాయకుల అంచనా. రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో అద్దంకి అభ్యర్థి మార్పుపై సీఎం వద్ద ప్రతిపాదించే ధైర్యం ఎవ్వరూ చేయలేకపోతున్నట్లు తెలిసింది. పైగా గతంలో అద్దంకి నుంచి పోటీ చేయించాలని భావించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఈపర్యాయం పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకొని ద్వారం మూసేశారు. ఈ తాజా ప్రచారంలో నిజమెంత ఉన్నా రెండు నియోజకవర్గాల్లోని ఆపార్టీ శ్రేణులను తీవ్ర అయోమయానికి గురి చేశాయి. అయితే అద్దంకి ఎమ్మెల్యే రవికుమార్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరే వైసీపీ కీలక నాయకుల పరంపర కొనసాగుతూనే ఉంది.

పర్చూరులో వలసల పరంపర

పర్చూరు నియోజకవర్గంలో టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. వైసీపీకి చెందిన కొందరు ముఖ్యనాయకులు, ఆయా గ్రామాల్లో కీలక నేతలు ఒక్కొక్కరుగా సైకిలెక్కుతున్నారు. తాజాగా చినగంజాం మండలంలో వైసీపీకి ఆయువుపట్టులా ఉన్న ప్రజాప్రతినిధి, అన్ని గ్రామాల్లోని ఆయన అనుచర ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ముఖ్య వైసీపీ నేతలు టీడీపీలో చేరబోతున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండలంలోని టీడీపీ నాయకులకు సర్దిచెప్పుకోగా పార్టీలో చేరబోతున్న వైసీపీ నాయకులు శనివారం ఆయనతో భేటీ అయి మంతనాలు జరిపారు. ఇంకోవైపు వైసీపీ అభ్యర్థి బాలాజీని వ్యతిరేకించే ఆపార్టీలోని ముఖ్య నాయకులు చాలామంది రాజకీయంగా సైలెంట్ అయ్యారు. కొందరు నియోజకవర్గం వదిలివెళ్లగా, మరికొందరు టీడీపీ నాయకులకు టచ్‌లోకి వెళ్లారు. రానున్న నాలుగైదు రోజుల్లో పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అవుతుందంటే అతిశయోక్తి లేదు.

కాంగ్రెస్ కండువాతో ఆమంచి

వైసీపీకి రాజీనామ చేసిన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ శనివారం కాంగ్రెస్ కండువా మెడలో వేసుకొని ప్రత్యక్షమయ్యారు. చీరాల నుంచి పోటీకి సిద్ధమవుతున్న ఆయన కాంగ్రెస్ కండువా వేసుకొని నియోజకవర్గ మద్దతుదారులతో భేటీ అవుతుండటంతో ఆయన ఆపార్టీలో చేరడం ఖాయమైనట్లు భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన రంగంలోకి రానున్నట్లు తేలడంతో స్థానికంగా వైసీపీ నాయకుల్లో వణుకుమొదలైంది. ఆమంచి పోటీలో లేకుంటే వైసీపీకి సహకరించాలనుకున్న ఆయన అనుచరుల్లో ఎక్కువమంది ప్రస్తుతం కృష్ణమోహన్‌వైపే దృష్టి సారించారు. ఈ మూడు నియోజకవర్గాల సమీకరణల్లో భారీ మార్పులు జరుగుతుడటంతో వైసీపీ పరిస్థితి మరింత డీలా పడిందని చెప్పవచ్చు.

వైసీపీ మండలాధ్యక్షుడు రవిరెడ్డికి చేదు అనుభవం

సింగరాయకొండ, ఏప్రిల్ 6 : సీఎం జగన్ నిర్వహిస్తున్న బస్సుయాత్రలో వైసీపీ మండల అధ్యక్షుడు రవిరెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. కావలిలో బహిరంగ సభను ముగించుకొని జాతీయ రహదారిపై నుంచి పొదిలిలో జరిగే సభలో పాల్గొనడానికి బయల్దేరిన సీఎంకు స్థానిక కందుకూరు రోడ్డు ఫ్లైఓవర్ వద్ద శనివారం రాత్రి వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మంత్రి సురేష్, నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం బస్సుపైకి ఎక్కి జగన్ ప్రజలకు అభివాదం చేశారు. కందుకూరు, పొన్నలూరు, వెంకుపాలెం మీదగా జువ్విగుంట క్రాస్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన బస ప్రాంతానికి బయల్దేరారు. కాగా జగన్‌కు స్వాగతం పలకడానికి వెళ్లిన వైసీపీ మండల అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. మండలంలో వైసీపీ రాష్ట్ర వైద్యవిభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డికి, మండలపార్టీ కన్వీనర్ రవికుమార్‌రెడ్డికి కొంతకాలంగా పొసగడం లేదు. ఈ తరుణంలో శనివారం బస్సుకు ఎదురుగా వెళ్తున్న రవికుమార్‌రెడ్డిని మాత్రం అక్కడకు వెళ్లకుండా రోప్‌పార్టీ సిబ్బంది పక్కకు నెట్టివేశారు. దీనిని చూసి వైసీపీ శ్రేణులు అయ్యో.. రవికుమార్‌రెడ్డి అంటూ విచారం వ్యక్తం చేయగా.. వైరి వర్గం మాత్రం తగిన శాస్తి జరిగిందంటూ నవ్వుకున్నారు.





మార్కాపురం మండలం రాయవరం వద్ద పునాదుల్లోనే మెడికల్ కాలేజీ.. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే ప్రారంభిస్తున్న జగన్

గుర్తున్నాయా జగన్..!

- ఒక్క హామీ నెరవేర్చని సీఎం
- పూర్తి కాకుండానే వెలిగొండ శిలాఫలకం ఆవిష్కరణ
- గుండ్లకమ్మ గేట్ల మరమ్మతులకు దిక్కులేదు
- ఊసేలేని పారిశ్రామిక కారిడార్, నిమ్జ్ ... ఒక్క ఇటుకా పడని వర్సిటీ, ట్రిపుల్ ఐటీ నిర్మాణాలు
- ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జిల్లా విభజన
- పశ్చిమాన నిత్యం దాహం కేకలు
- ముడిపడని వాటర్ గ్రిడ్
- ఒంగోలులో తాగునీటి పథకాలదీ అదే పరిస్థితి
- నేడు, రేపు ముఖ్యమంత్రి జిల్లా పర్యటన
- మరోసారి ఓట్ల కోసం సిద్ధం పేరుతో రాక

ఐదేళ్ల వైసీపీ పాలనలో జిల్లాపై తీవ్ర నిర్లక్ష్యమే కొనసాగింది. గత ఎన్నికల ప్రచారంలోనూ, అంతకు ముందు ఓదార్పు యాత్ర పేరుతో జిల్లాలో పర్యటన సాగించిన సమయంలోనూ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హామీలు గుప్పించారు. తీరా గెలిచాక మాట తప్పి మడమ తిప్పేశారు. ముఖ్యమంత్రి హోదాలో జిల్లాకు వచ్చిన ప్రతిసారీ హామీల వర్షం కురిపించారు. కానీ శాశ్వత అభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక రంగాలకు సంబంధించి ఏఒక్క అంశంలోనూ నిర్దిష్ట చర్యలు తీసుకోలేదు. సాగు, తాగునీటి రంగాలను తీవ్ర నిర్లక్ష్యం చేశారు. పారిశ్రామిక ప్రగతిని పట్టించుకోకుండా గాలికొదిలేశారు. చివరకు గత ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీ అందించిన పశ్చిమప్రాంత ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జిల్లా విభజన చేశారు. మరోసారి ఎన్నికలలో తన పార్టీని గెలిపించాలంటూ సిద్ధం పేరుతో కార్యకర్తలను, ప్రజలను కలుసుకొనేందుకు ఆది, సోమవారాల్లో జగన్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు ఏమి చేశావు జగన్? గతంలో ఇచ్చిన హామీలు ఒక్కటైనా నేరవేర్చావా? అసలు అవి కనీసం గుర్తున్నాయా? అని ప్రజానీకం ప్రశ్నిస్తోంది.

ఒంగోలు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : ప్రకాశం జిల్లాలో పేరులో తప్ప అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో వెలుగులు లేవన్నది నిర్వివాదాంశం. వ్యవసాయం, పాడి పరిశ్రమ ఇక్కడి ప్రజల జీవనాధారం కాగా అందుకు ఉపకరించే సాగునీటి సౌకర్యం పరిమితం. అత్యధిక ప్రాంతాల్లో తాగునీటి ఇక్కట్లు ఏడాది పొడవునా ఉంటాయి. ఇక శ్రమచేసే ప్రజానీకం ఉన్నప్పటికీ పనులు లేక ఉపాధి మార్గాలు కనిపించక జిల్లా నుంచి వలసలు భారీగా ఉంటున్నాయి. విద్య, వైద్యం, మెరుగైన రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. ఇలాంటి పరిస్థితులు ఉన్న జిల్లాలో గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో ఆయా రంగాలలో చేసిన కృషి వల్ల కొంత ఊరట కలిగింది. అయితే వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఏఒక్క రంగంపైనా దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. అన్నింటా తీవ్రనిర్లక్ష్యమే కొనసాగింది. గత ఎన్నికల ప్రచారంలోనూ, అంతకు ముందు ఓదార్పు యాత్ర పేరుతో జిల్లాలో పర్యటించినప్పుడు, ఇతర సందర్భాల్లో జిల్లా అభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక రంగాల అభివృద్ధిపై జగన్ అనేక హామీలు ఇచ్చారు. ప్రజల సమస్యలపై మాట్లాడారు. అయితే అధికారంలోకి వచ్చాక వాటిలో ఏ ఒక్కదానినీ పట్టించుకున్న పరిస్థితి లేదు.

సాగునీటి రంగంపై నిర్లక్ష్యం

కీలకమైన సాగు నీటిరంగంపై ఆశించిన స్థాయిలో కాదు కదా కనీసం అవసరమైన స్థాయిలో కూడా జగన్ ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. వెలిగొండపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ కాలంలో ఆ ప్రాజెక్టు నిర్మాణంపై దాదాపు రూ.1,500 కోట్లు ఖర్చు చేయగా వైసీపీ హయాంలో కేవలం రూ.950 కోట్లు మాత్రమే వెచ్చించారు. నిధులు ఇచ్చి పనులు చేసి ఉంటే 2022లోనే కృష్ణాజలాలను వెలిగొండకు తెచ్చే అవకాశం ఉన్నప్పటికీ నిధులు విదల్చకపోవడంతో నీటిని తీసుకురాలేకపోయారు. నిర్వాశితుల పునరావాసాన్ని అసలు పట్టించుకోలేదు. ఎన్నికల్లో లబ్ధి కోసం నీరు ఇవ్వకుండా, నిర్వాశితులను తరలించకుండా టన్నెళ్లు జాతికి అంకితం పేరుతో గత నెలలో శిలాఫలకాలను ఆవిష్కరించి వెళ్లారు. తూర్పుప్రాంతంలో కీలకంగా ఉన్న గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్వహణను గాలికొదిలేశారు. కనీసం గేట్ల మరమ్మతులు కూడా పట్టించుకోక వరుసగా రెండేళ్లు అవి కొట్టుకుపోయి ఆయకట్టుకు నీరు లేక కోట్లాది రూపాయాలను రైతులు నష్టపోయే పరిస్థితిని కల్పించారు. అలాగే మోపాడు రిజర్వాయర్ కట్టలకు రంధ్రాలు పడి నీరు పోతున్నా.. అనేక ఎత్తిపోతల పథకాలు మూలనపడ్డా, వందలాది చెరువులు మరమ్మతుల కోసం ఎదురుచూస్తున్నా పట్టించుకున్న పరిస్థితి లేదు.

తాగునీటికి కటకట

అత్యంత కీలకమైన తాగునీటి విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించింది. పశ్చిమప్రాంతంలో వందలాది గ్రామాల్లో వేసవి, వర్షాకాలం తేడా లేకుండా జనం నీటి కోసం ఇక్కట్లు పడుతున్నారు. పలు పట్టణాల్లోనూ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఈ ఐదేళ్లలో దాదాపు రూ.250 కోట్ల వరకు ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఖర్చుచేయాల్సిన పరిస్థితి నెలకొనడంతో జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. కేంద్ర భాగస్వామ్యంతో అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ (జేజేఎం) పథకానికి రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు సకాలంలో రాక సగం పనులు కూడా పూర్తి కాలేదు. ఇక పశ్చిమప్రాంతంలో దాహార్తిని తీర్చేందుకు గత టీడీపీ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో చేపట్టిన వాటర్‌గ్రిడ్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది. తూర్పు ప్రాంతంలో ప్రత్యేకించి ఒంగోలుకు 2020 అక్టోబరులో రూ.410 కోట్లతో భారీ పథకాన్ని మంజూరు చేసినా ఇంత వరకూ పనులు ప్రారంభించ లేదు. కొత్తపట్నం ప్రాంతంలో రూ.35 కోట్లతో ప్రకటించిన పథకానికి మంజూరు ఉత్తర్వులు రాలేదు.

పడకేసిన పారిశ్రామిక రంగం

జిల్లాలో ఉపాధి అవకాశాలు ఏమాత్రం లేక వలసలు తీవ్రమైన నేపథ్యంలో గతంలో కాంగ్రెస్ కాలంలో కనిగిరి ప్రాంతంలో నిమ్జ్, టీడీపీ హయాంలో దొనకొండ పారిశ్రామిక కారిడార్, ఎంఎస్ఎంఈ పార్కులు, ఇతరత్రా మంజూరయ్యాయి. భూసేకరణ ప్రక్రియ జరిగింది. పలు కంపెనీల వారు పెట్టుబడులు పట్టేందుకు పరిశీలన చేశారు. ఉమ్మడి జిల్లాలో రామాయపట్నం పోర్టు నిర్మాణంతోపాటు భారీ పేపర్ మిల్లు ఏర్పాటుకు గత టీడీపీ శ్రీకారం చుట్టింది. పరిమిత బెర్తులతో పోర్టు పనులు తప్ప ఇతర ఏ ఒక్కదాన్నీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. అంతో ఇంతో ఉపాధి కల్పిస్తున్న గ్రానైట్ పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టారు,

విద్య, వైద్యంపై చిన్నచూపు

ఉన్నత స్థాయి విద్య, వైద్య సౌకర్యాలు లేక పొరుగు నగరాలకు, ఇతర రాష్ట్రాలకు విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో గత టీడీపీ ప్రభుత్వ కాలంలో జిల్లాకు ట్రిపుల్ ఐటీ, యూనివర్సిటీ మంజూరయ్యాయి. వాటి నిర్మాణాలకు అప్పటి సీఎం చంద్రబాబు శంకుస్థాపనలు కూడా చేశారు. అయితే ఈ ఐదేళ్ల కాలంలో వాటికి ఒక్క ఇటుక కూడా పెట్టిన దాఖలాలు లేవు. మార్కాపురంలో రూ.500 కోట్లతో చేపట్టిన వైద్య కళాశాలలో ఈఏడాది తరగతులు ప్రారంభించాల్సి ఉన్నా ఒక్క భవన నిర్మాణం కూడా పూర్తి కాలేదు. దోర్నాలలో చేపట్టిన గిరిజన సూపర్ స్పెషాలిటీ వైద్యశాల పనుల్లోనూ పురోగతి లేదు. ఇక జిల్లాలో రోడ్లు, రవాణా, కమ్యూనికేషన్‌ల అభివృద్ధి ఊసేకరువైంది.

ఒంగోలు డెయిరీకి సమాధి

వ్యవసాయం తర్వాత అంతటి ప్రాధాన్యం ఉన్న పాడి పరిశ్రమను మరింత సంక్షోభంలోకి నెట్టారు. జిల్లాకు తలమానికంగా ఉన్న ఒంగోలు డెయిరీని ఏకంగా మూసేసి సమాధి కట్టారు. తాను అధికారంలోకి వస్తే ఒంగోలు డెయిరీని లాభాల బాటలో నడిపిస్తానని, పాడిరైతులకు బోనస్ ఇస్తానని చెప్పిన జగన్ తీరా అధికారంలోకి వచ్చాక దానికి సమాధి కట్టారు. గుజరాత్‌కు చెందిన అమూల్ సేవలో తరిస్తూ దాదాపు రూ.1,500 కోట్ల ఆస్తులు ఉన్న డెయిరీని కట్టబెట్టారు.

ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా జిల్లా విభజన

జిల్లా విభజన ప్రజల ఆకాంక్షలకు పూర్తి విరుద్ధంగా జరిగిందన్న విమర్శలు అన్ని ప్రాంతాల నుంచి వచ్చాయి. జిల్లా కేంద్రం ఒంగోలుకు 30నుంచి 50 కి.మీ. దూరంలోపు ఉన్న అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ఇతర జిల్లాలోకి చేర్చి 100 నుంచి 150 కి.మీ దూరం ఉండే పశ్చిమ ప్రాంతాన్ని ప్రకాశంలోనే ఉంచారు. గత ఎన్నికలలో పశ్చిమ ప్రాంత ప్రజలు వైసీపీకి పట్టం కట్టారు. అక్కడి ప్రజలు మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా కోసం పోరాడారు. అయినా జగన్ ప్రభుత్వం చెవికెక్కపోవడంతో సుదూర ప్రాంతంలో ఉన్న ఒంగోలుకు ఆప్రాంత ప్రజానీకం రావాల్సి వచ్చి అగచాట్లు పడుతున్నారు. అలాగే రెవెన్యూ పోలీస్ డివిజన్ల ఏర్పాటు పలు ప్రాంతాల ప్రజలకు అసౌకర్యంగానే ఉన్నాయి.

ఉపాధి, మౌలిక సదుపాయాల ఊసే కరువు

మరోవైపు జిల్లా రైతాంగానికి బాగా ఉపకరించిన, గత టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు, జలకళ వంటి కీలక పథకాలను వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది. జిల్లా అభివృద్ధి, ఉపాధి రంగాలు, మౌలిక సౌకర్యాలు మెరుగునకు సంబంధించి ఏఒక్క ప్రాంతంలోనూ అవసరమైన చర్యలు వైసీపీ ప్రభుత్వంలో జరగలేదు. అయినప్పటికీ మరోసారి వచ్చే ఎన్నికల్లో ఓట్ల కోసం 'మేమంతా సిద్ధం' పేరుతో జగన్ ఆది, సోమవారాల్లో జిల్లాలో పర్యటించనున్నారు. నెల్లూరు జిల్లా పర్యటన ముగించుకొని శనివారం రాత్రి పొన్నలూరు మండలం జువ్విగుంట క్రాస్ రోడ్డు వద్ద బస చేసిన జగన్ ఆది, సోమవారాల్లో కనిగిరి, మార్కాపురం, దర్శి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి జగన్ మాయ చేయడానికి వస్తున్నాడని ప్రజలు అంటున్నారు.

అరాచక పాలనను అంతమొందించాలి

» ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, ఏప్రిల్ 6: పర్చూరు ప్రజలే నా బలం, బలగమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ప్రశాంతమైన పర్చూరే తన లక్ష్యమని చెప్పారు. శనివారం పర్చూరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి అశాంతికి తావులేకుండా హింసా సంస్కృతికి చరమగీతం పలుకుదామన్నారు. ప్రజలందరికీ ఏకష్టమొచ్చినా అండగా ఉంటానని చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమన్నారు. భారీ మెజారిటీ లక్ష్యంగా అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలో పార్టీ నాయకులతో ఎన్నికల వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై నాయకులకు పలు చూచనలు చేశారు. పార్టీ నాయకులంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం జనసేన, బీజేపీ కూటమి నాయకులంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.


స్వర్ణలో పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి

కలిసికట్టుగా కూటమి గెలుపునకు కృషిచేయాలి

మార్టూరు, ఏప్రిల్ 6: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపునకు కలిసికట్టుగా కృషిచేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని పలుగ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతున్నది. ఇప్పటికే మార్టూరు, కోనంకి, కోలలపూడి, జొన్నతాళి, తదితర గ్రామాల నుంచి వైసీపీ మద్దతు దారులు, నాయకులు టీడీపీలో చేరారు. శనివారం మండలంలోని చిమ్మిరిబండ గ్రామానికి చెందిన ఎస్సీ నాయకులు దుడ్డు అయ్యన్న, దుడ్డు ఇమ్మాను యేలు, తాళ్లూరి పవన్ కుమార్, తాళ్లూరి నందయ్య తదితర కుటుంబాలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు మెడలో వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఏలూరి మాట్లాడుతూ అందరూ కలిసి ఐక్యంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాగా, మార్టూరు గ్రామానికి చెందిన వైసీపీ మద్దతుదారులైన కాపు నేతలు రెండు రోజులక్రితం భారీగా తెలుగుదేశం పార్టీలో చేరిన విషయం విదితమే. శనివారం కూడా బలరాం కాలనీ సమీపంలోని మరికొంత మంది కాపు కుటుంబాల నాయకులు పార్టీలో చేరారు. క్యాంపు కార్యాలయంలో ఏలూరి సాంబశి వరావు సమక్షంలో వారు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పెంట్యాల కాశి, పెంట్యాల రమేష్, రామిశెట్టి వెం కటనారాయణ, పానుగంటి హనుమంతరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకుడు సకల అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.


ఏలూరి సమక్షంలో పార్టీలో చేరిన చిమ్మిరిబండ వైసీపీ నాయకులు

మార్టూరులో ఎన్నికల ప్రచారం

మార్టూరు, ఏప్రిల్ 6: రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి.. పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ శనివారం రాత్రి మార్టూరులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కామినేని జనార్దన్, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు ఉప్పుటూరు రమాదేవి, తదితరుల పర్యవేక్షణలో సుగాలి కాలనీ నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. కాలనీలో ఇంటింటా తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో షేక్ రజాక్, కమ్మ శివనాగేశ్వరరావు, తొట్టెంపూడి భుజంగరావు, కన్నెగంటి శ్రీను, జంపని శ్రీను, కాకోలు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు టీడీపీ లో చేరిక

మార్టూరు, ఏప్రిల్ 6: మండలంలోని నాగరాజుపల్లి గ్రామం నుంచి వైసీపీ మద్దతుదారులైన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మువ్వా వెంకటేశ్వర్లు, పసుపులేటి రాంబాబు, చొప్పరపు హరిబాబు, బద్దేటి వెంకటేశ్వర్లు, మిరియాల శ్రీనివాసరావు, బడేటి వెంకట్రావు, తెల్లపాటి అంకమ్మ రావు, బద్దేటి వెంకటేష్, కుందేటి నాగేశ్వరరావు, మిరియాల ఏడుకొండలు, సత్తెనపల్లి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు. అలాగే, పసుపులేటి రామాంజనేయులు, అన్నంగి లక్ష్మీనారాయణ, కొండెబోయిన హరికేశవ, షేక్ ముస్తాఫా, మాగులూరి పెదవెంకయ్య, కుడుములపల్లి రామారావు, కళ్లేపల్లి కృష్ణంరాజు, కుడుములపల్లి బాలకృష్ణ, కోటగిరి హరిబాబు తదితరులు పార్టీలో చేరారు.

అరాచక వైసీపీని సాగనంపాలి

పర్చూరు, ఏప్రిల్ 6: అరాచక వైసీపీని సాగనంపేందుకు తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి కట్టాయని ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం పర్చూరు దళిత కాలనీలో కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. కూటమి అభ్యర్థి ఏలూరి సాంశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, కొల్లా శివరాంప్రసాద్, కొండ్రగుంటి శివనాగేశ్వరరావు, మార్క్, వడ్డెముక్కల అబ్రహాం, గడ్డిపాటి శ్రీనివాసరావు, జనసేన నాయకులు కారంపూడి సందీప్ తేజ, మణి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


రాత్రి 7 గంటల వరకు రాజుపాలెం రెస్ట్ ఏరియా వద్ద పోలీసులు ఆపిన వాహనాలు

భారీ వాహనాలు నిలిపివేత

» వేసవితాపానికి అల్లాడిన డ్రైవర్లు

మార్టూరు, ఏప్రిల్ 6: నెల్లూరు జిల్లా కావలిలో శనివారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభ జరగడంతో ఒంగోలు వైపు వెళ్లే భారీ వాహనాలను మండల పరిదిలో రాజుపాలెం రెస్ట్ ఏరియా వద్ద పోలీసులు నిలిపివేశారు. మార్టూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐ సైదా పర్యవేక్షణలో పోలీసులు వాహనాలను నిలిపివేశారు. ఉదయం నుంచి లారీలను, భారీ ట్రక్‌లను రెస్ట్ ఏరియాలో నిలిపివేశారు. దాంతో ఆ ప్రాంగణమంతా వాహనాలతో నిండి పోయింది. రాత్రి 7 గంటల వరకు పోలీసులు వాహనాలను వదలలేదు. విషయం తెలియని పలువురు వాహనదారులు, లారీల డ్రైవర్లు పోలీసులు ఒక్క సారిగా వాహనాలను నిలిపి వేయడంతో ఇబ్బందులకు గురయ్యారు. ఎండ విపరీతంగా ఉండటంతో వాహనాల డ్రైవర్లు మంచినీరు, మధ్యాహ్నం భోజనం కోసం ఇబ్బందులు పడ్డారు. ఎండ 40 డిగ్రీలు మించి ఉండటంతో వేసవి తాపానికి తట్టుకోలేక అల్లాడిపోయారు.

అరకొర బస్సులతో ప్రయాణికుల అవస్థలు


పర్చూరు బొమ్మల సెంటర్ కూడలిలో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

పర్చూరు, ఏప్రిల్ 6: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన మేమంతా సిద్ధం కావలి సభకు ఆర్టీసీ బస్సులను శనివారం తరలించటంతో ఉన్న అరకొర బస్సులతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఒకపక్క మండుటెండలు, మరోపక్క ఉక్కపోతతో బస్సుల కోసం నిరీక్షిస్తూ ప్రయాణికులు అవస్థలు పడ్డారు. పర్చూరు కేంద్రంగా ప్రధాన పట్టణాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు స్థానిక బొమ్మల సెంటర్లో గంటల తరబడి వేచిఉన్నారు. గత్యంతరం లేక అధిక చార్జీలు చెల్లించి ఆటోలు, ప్రయివేట్ వాహనాల్లో తరలివెళ్లారు. సీఎం సభతో మాకు ఈపరిస్థితి ఏమిటని ప్రయాణికులు వాపోయారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం


మాట్లాడుతున్న చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

చీరాల, ఏప్రిల్ 6: పురప్రజల సమస్యల పరిష్కారం, పట్టణాభివృద్ధి లక్ష్యంగా కౌన్సిల్ తీర్మానాలు ఉంటున్నాయని చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈసందర్భంగా అజెండాలో పొందు పరిచిన 13 అంశాలను కొద్దిపాటి చర్చతో ఆమోదించారు. ప్రాథమికంగా మున్సిపల్ దుకాణాల రెన్యూవల్స్, కూరగాయల మార్కెట్‌కు సంబంధించిన అంశాలు, బడ్జెట్‌కు సంబంధించిన పరిపాలన అమోదం తదితరాలను అజెండాలోని అంశాలుగా పొందుపరిచారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పురప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో కమిషనర్ చక్రవర్తి, డీఈ ఏసయ్య, తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో పోలీసుల కవాతు


పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న వన్‌టౌన్ పోలీసులు

చీరాలటౌన్, ఏప్రిల్ 6: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చీరాల పట్టణంలో శనివారం ప్రత్యేక పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ భవన్ నుంచి గడియార స్తంభం సెంటర్, కూరగాయల మార్కెట్, మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా వన్‌టౌన్ ఎస్సైలు వేమన, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పట్టణమంతా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచినట్లు చెప్పారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసరాల్లో అనుమానితుల గుర్తింపు, వాహనాల తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, ప్రత్యేక పోలీసు బలగాలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

చినగంజాం, ఏప్రిల్ 6: మండలంలోని పల్లెపాలెం సముద్రతీర ప్రాంతంలో ఉపాధిహామీ పథకం ద్వారా జరుగుతున్న కమ్యూనిటీ పాండ్స్, వరద కట్టల పనులను ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.రాజేష్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా ఉదయం 5.30గంటలకే పనికి వచ్చి 10గంటలకల్లా పని ముగించుకుని వెళ్లాలని కూలీలకు సూచించారు.

పని ప్రదే శం వద్ద కూలీలకు వసతులను ఏర్పాటుచేయాలని మేట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో యూబీ వరప్రసాద్, ఏపీవో గోలి లక్ష్మీదేవి, ఈసీ సురేష్, గ్రామ కార్యదర్శి కె.నాగేంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి పూర్వవైభవం

» ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


కొణిదెన ఎస్సీ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

బల్లికురవ. ఏప్రిల్ 6: చంద్రబాబుతోనే రాష్ట్రానికి పూర్వవైభవం వస్తుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో నిరుపేదలు ఆర్థికంగా బలపడతారని చెప్పారు. శనివారం రాత్రి మండలంలోని కొణిదెన ఎస్సీ కాలనీ, ముస్లిం కాలనీ, గంగపాలెం గ్రామంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి వివరించారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్ల వెనకబడిందన్నారు. పరిశ్రమలు లేవు, అభివృద్ధి పనుల లేవన్నారు. దీంతో యువత పనులు లేక వలస పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం అన్నిరంగాలను కుదేలు చేసిందన్నారు.

ఎంతో అనుభవ శాలి, సంపద సృష్టించే సత్తా ఉన్న చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేస్తేనే ఈ రాష్టం మరలా పూర్వ వైభవం సాధిస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు. మాయమాటలు, అబద్ధాలతో, ఒక్క చాన్స్‌తో అధికారంలోకి వచ్చిన జగన్ మాట తప్పటం తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఉద్యోగులకు వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి ఇప్పుడు మాట మార్చారని ధ్వజమెత్తారు. సామాన్యులు బతకటం చాలా కష్టంగా ఉందన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో రోజువారీ కులీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సర్వనాశనం అయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిగా ఏర్పాటు అయ్యాయని చెప్పారు. ప్రజలందరూ ఆదరించాలన్నారు. కార్యక్రమంలో మండల నేతలు కొండేటి ఇజ్రాయల్, మలినేని గోవిందరావు, గొట్టిపాటి శంకర్, గుంజి సుబ్బారావు, చెరుకూరి ఆంజయ్య, తన్నీరు ఏడుకొండలు, ఇన్నమూరి ఉమమహేశ్వరరావు, కోసనం జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు.

కాగా, మండలంలోని కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బొజ్జా సామ్రాజ్యం ఇటీవల ప్రమాదంలో మృతి చెందింది. శనివారం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నేతలు పాల్గొన్నారు.

కూటమి గెలుపే లక్ష్యంగా ముందుకుసాగాలి

» అభ్యర్థులు కొండయ్య, కృష్ణప్రసాద్ పిలుపు


కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎంఎం కొండయ్య, తెన్నేటి కృష్ణప్రసాద్‌ను సన్మానిస్తున్న మాజీమంత్రి పాలేటి రామారావు

చీరాల, ఏప్రిల్ 6: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల శ్రేణులు ఉమ్మడి ప్రణాళికతో పనిచేయాలని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎంఎం కొండయ్య, తెన్నేటి కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయానికి బాపట్ల ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ వచ్చారు. ఈసందర్భంగా కృష్ణప్రసాద్‌తో స్థానిక నాయకులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను సత్కరించారు. శ్రేణులను కొండయ్య ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌కు పరిచయం చేశారు. భవిష్యత కార్యాచరణపై ఇరువురు శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో తటస్థులు, భావసారూప్యం కలిగిన ప్రతిఒక్కరిని కలుపునకుపోయే విధంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో ప్రచారం.. చీరాల, ఏప్రిల్ 6: కూటమి అభ్యర్థి కొండయ్య ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. మండుటెండలో కూడా కొండయ్య కూటమి శ్రేణులతో కలసి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణ పరిధిలోని ఆంధ్రరత్న రోడ్డు, కూరగాయల మార్కెట్ సెంటర్ తదితర ప్రాంతాల్లో ఓటర్లను కలిశారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ చిరువ్యాపారులకు క్షేత్రస్థాయిలో తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, మామిడిపాక హరిప్రసాద్, గౌరీఅమర్నాథ్, బీజేపీ నేత మువ్వల వెంకటరమణారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, జనసేన వీరమహిళ పద్మిని, కొండ్రు రత్నబాబు, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడుతున్నకొండయ్య

రాష్ట్రానికి చంద్రబాబు అవసరం

చీరాల, ఏప్రిల్ 6: మనిషి ఆరోగ్యకరంగా ఉండాలంటే దేహానికి వ్యాయామం అవసరమని కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో శనివారం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రం సంక్షేమంగా, అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు అవసరమని చెప్పారు. ఆయనను ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రతిఒక్కరూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

అగ్నిప్రమాదంలో జామాయిల్ తోటలు దగ్ధం


చక్రాయపాలెం వద్ద తగులబడుతున్న జామాయిల్ తోటలు

అద్దంకి, ఏప్రిల్ 6: అగ్నిప్రమాదం చోటుచేసుకొని సుమారు 15 ఎకరాల జామాయిల్ తోటలు దగ్ధమయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని చక్రాయపాలెంలో గుండ్లకమ్మ వైపు పొలాలలో శనివారం మధ్యాహ్నం జామాయిల్ తోటలకు నిప్పంటుకుంది. దీంతో అంజయ్య, శేషయ్య, సుబ్బారావు తదితరులకు చెందిన సుమారు 15 ఎకరాల జామాయిల్ తోటలు దగ్ధమయ్యాయి. సుమారు రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్టు అంచనా. పక్కనే ఉన్న మొక్కజొన్న పొలంలోకి మంటలు వచ్చి కొద్దిమేర కాలేసరికి అద్దంకి నుంచి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను అదుపుచేశారు. దీంతో భారీ ఆస్తి నష్టం తప్పింది.

శుక్రవారం ఉప్పలపాడులో సుమారు 25 ఎకరాలలో జామాయిల్ తోటలు దగ్ధం కావటం, మరుసటిరోజే చక్రాయపాలెంలో చోటు చేసుకోవటం చర్చనీయాంశంగా మారింది. ఆకతాయిలు పొలంలో సిగరెట్‌లు తాగి అగ్గి పుల్లలు పడవేసి ఉంటే ప్రమాదం జరిగి ఉంటుందా లేక వేరే కారణాల వల్ల అగ్ని ప్రమాదాలు జరిగాయా అన్న చర్చ సాగుతుంది.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న కరణం వెంకటేష్


ఇఫ్తార్ విందులో వైసీపీ అభ్యర్థి వెంకటేష్

కొత్తపేట(చీరాల), ఏప్రిల్ 6 : రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష చేపట్టి, దీక్ష అనంతరం స్వీకరించే ఇఫ్తార్ విందులో తాను పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. స్థానిక ముస్లింలు శనివారం ఏర్పాటుచేసిన విందులో వెంకటేష్ పాల్గొన్నారు. వారికి అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో షేక్ హుమాయూన్ కబీర్, షేక్ సుభాని, షేక్ ఇలియాస్, వాహబ్, సలామ్, షేక్ మీరావలి, తదితరులు పాల్గొన్నారు.

మండు వేసవిలో మంచు


బల్లికురవ మండలం కొప్పెరపాడు వద్ద నామ్ రోడ్డు పై దట్టంగా ఉన్న మంచు

అద్దంకి, ఏప్రిల్ 6: వేసవి ఎండలు ఒకవైపు మండుతుంటే.. మరోవైపు మంచు పడుతుంది. మండు వేసవిలో మంచు పట్టడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

శనివారం ఉదయం 8 గంటల వరకు మంచు పట్టింది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకే ఎండ తీవ్రత ఎక్కువైంది. దీంతో ప్రజలు రోడ్లపైకి రావాలంటే భయపడ్డారు.

టీడీపీతోనే బీసీలకు గుర్తింపు


జయహో బీసీ సదస్సులో మట్లాడుతున్న గుంజి వెంకట్రావు

యద్దనపూడి(మార్టూరు), ఏప్రిల్ 6: తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీ నాయకులకు, కుటుంబాలకు గుర్తింపు వచ్చిందని ఆపార్టీ రాష్ట్ర బీసీ నాయకుడు గుంజి వెంకట్రావు అన్నారు. శనివారం రాత్రి యద్దనపూడి మండలం యనమదల గ్రామంలో జరిగిన జయహో బీసీ సదస్సుకు టీడీపీ మండల అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య చౌదరి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంజి వెంకట్రావు మాట్లాడుతూ బీసీ కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని ఎన్‌టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. రాజకీయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కల్పించినట్టు చెప్పారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. బీసీలు అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పాలన తో వైసీపీ అరాచక పాలనకు అంతం పలుకుదామన్నారు. పర్చూరు నియోజకవర్గ బీసీ నాయకులు శివరాత్రి శ్రీను మాట్లాడుతూ పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును భారీ మెజారిటీతో గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పోలూరి సింగయ్య, గుదే తారకరామారావు, రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, బోయపాటి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని యువకుడికి గాయాలు

చీరాలటౌన్, ఏప్రిల్ 6: ప్రయివేట్ స్కూల్ బస్సు ఢీకొని యువకుడు గాయపడిన సంఘటన శనివారం మండల పరిధిలోని విజయనగర్ కాలనీలో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. ఈపూరుపాలెంకు చెందిన ప్రయివేట్ స్కూల్ బస్ మధ్యాహ్నం సమయంలో పిల్లలను దించేందుకు కాలనీకి వచ్చింది. అనంతరం రివర్స్ చేసుకునే సమయంలో ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన రిషిత్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఢీకొంది. ప్రమాదంలో అతను క్రిందపడగా కంటికి రక్తగాయమైంది. స్థానికులు సపర్యలు చేసి చీరాలలోని ఓప్రయివేట్ వైద్యశాలకు తరలించారు.

ఆటో ఢీకొని..

మార్టూరు, ఏప్రిల్ 6: మండల పరిదిలో కోనంకి - ఇసుకదర్శి గ్రామాల మధ్య జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన సుఖదేవ్ అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. అతనిని హైవే అంబులెన్స్‌లో ఒంగోలులోని రిమ్స్‌కు తరలించారు. కోనంకి గ్రామంలో మిఠాయి బండి పెట్టుకొని వ్యాపారం చేసుకునే సుఖదేవ్ మధ్యాహ్న సమయంలో మిఠాయి బండిని నెట్టుకుంటూ ఇసుక దర్శి గ్రామానికి వస్తున్నాడు. ఈక్రమంలో వెనుక వైపు నుంచి మూడు చక్రాల ఆటో వేగంగా మిఠాయి బండిని ఢీకొంది.

ఈప్రమాదంలో మిఠాయి బండి రోడ్డుపై పడిపోగా సుఖదేవ్‌కు తీవ్రగాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లి పోయాడు. మిఠాయి బండి పూర్తిగా దెబ్బ తింది. అందులోని మిఠాయిలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి బాధితుడిని హైవే అంబులెన్స్‌లో ఒంగోలుకు తరలించారు.

అత్తపై అల్లుడు దాడి.. తీవ్రగాయాలు

అద్దంకి, ఏప్రిల్ 6: అత్తపై అల్లుడు రోకలిబండతో దాడి చేయటంతో తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పలపాడులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. కుటుంబకలహాల నేపథ్యంలో భార్య ప్రసన్న కొంతకాలంగా పుట్టింటి వద్ద ఉంటుంది. ఈనేపథ్యంలో శనివారం సాయంత్రం శివన్నారాయణ అత్త నాగలక్ష్మిపై రోకలిబండతో దాడి చేశాడు. తీవ్రగాయాలయిన నాగలక్ష్మిని 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తాళంవేసి ఉన్న ఇంట్లో చోరీ

తిమిడితిపాడు(పర్చూరు), ఏప్రిల్ 6: తాళంవేసి ఉన్న ఇంట్లో చోరీకి పాల్పడిన సంఘటన కారంచేడు మండలం తిమిడితిపాడులో శనివారం చోటుచేసుకుంది. బాధితులు కంచర్ల రవీంద్ర దంపతులు ఇంటికి తాళంవేసి పొలానికి వెళ్లారు. మధ్యాహ్నం పాఠశాల నుంచి పిల్లలు భోజనానికి వస్తారని తాళాన్ని కిటికీలో ఉంచి వెళ్లారు. పొలం నుంచి తిరిగి ఇంటికి వచ్చేసరికి బీరువా తాళం తీసి ఉంది. బీరువాలో ఉన్న రూ.40వేల నగదు, అర సవరు ఉంగరం చోరీకి గురయిందని పోలీసులు సమాచారం అందించారు.

బాలికా విద్యకు ప్రోత్సాహం

బల్లికురవ, ఏప్రిల్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో బాలికా విద్యకు అసిస్టు తమ వంతు ప్రోత్సహిస్తుందని ఆసంస్థ అసోసియేట్ డైరెక్టర్ జాష్టి విష్ణుప్రియ అన్నారు. శనివారం బల్లికురవ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతులు చదువుతున్న 16 మంది బాలికలకు సైకిళ్లను అందజేశారు. ఈసందర్భంగా విష్ణుప్రియ మాట్లాడుతూ బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాష్టి దుర్గారాణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

బల్లికురవ, ఏప్రిల్ 6: సార్వత్రి ఎన్నికలలో ఘర్షణలకు దిగితే కఠిన చర్యలు తప్పవని సీఐ నరసింహారావు హెచ్చరించారు. శనివారం మండలంలోని వేమవరం, వల్లాపల్లి, వైదన, గొర్రెపాడు, కూకట్లపల్లి, కొప్పెరపాడు గ్రామాలలో ప్రశాంతగా ఎన్నికలు జరిగేందుకు ప్రత్యేక పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోనేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బలరాంను కలిసిన మత్స్యకారులు


ఎమ్మెల్యే బలరాంను కలసి మద్దతు తెలుపుతున్న వాడరేవు మత్స్యకారులు

చీరాల, ఏప్రిల్ 6: మండలంలోని వాడరేవు మత్స్యకారులు శనివారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని కలిశారు. తమ మద్దతును తెలిపారు. ఈసందర్భంగా వారు తమ సమస్యలను పరిష్కరించి అండగా నిలవాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే బలరాం సానుకూలంగా స్పందించారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తాము అండగా నిలుస్తామని వారికి భరోసా కల్పించారు. మచ్చా సువార్త తదితరుల ఆధ్వర్యంలో మత్స్యకారులు కలిశారు.

నాగులపాడు ఉపసర్పంచ్ రాజీనామా

అద్దంకి, ఏప్రిల్ 6: మండలంలోని నాగులపాడు ఉపసర్పంచ్, 6వ వార్డు సభ్యురాలు మంగమూరి వెంకటవరలక్ష్మి శనివారం రాజీనామా చేశారు. వార్డు సభ్యురాలు, ఉపసర్పంచ్ పదవులకు కుటుంబ, ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఎంపీడీవోకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. వెంకటవరలక్ష్మి రాజీనామాను ఆమోదించినట్లు ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. పంచాయతీ ఎన్నికల సమయంలో జరిగిన ఒప్పందాల అమలులో వచ్చిన తేడాల వల్ల రాజీనామా చేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఐదుగురు వలంటీర్లు రాజీనామా

వేటపాలెం(చీరాల), ఏప్రిల్ 6: వేటపాలెం మండలం కొత్తరెడ్డిపాలెంలో ఐదుగురు వలంటీర్లు శనివారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీవో మార్తమ్మకు అందజేశారు. దీంతో వారి వద్ద ఉన్న ప్రభుత్వ రికార్డులను, పరికరాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఎంపీడీవో గ్రామ కార్యదర్శిని ఆదేశించారు.

మార్టూరులో ఐదుగురు..

మార్టూరు, ఏప్రిల్ 6: మండలంలోని వలపర్ల గ్రామానికి చెందిన నలుగురు వలంటీర్లు, ఇసుకదర్శి గ్రామానికి చెందిన ఒకరు రాజీనామాలు చేసినట్టు ఎంపీడీవో నితిన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీనామా చేసిన వారిలో వలపర్ల గ్రామానికి చెందిన చేబ్రోలు శివ, కనమర్లపూడి శ్రీలత, తవ్వా లక్ష్మి, వాగిచర్ల వెంకట వసంత, ఇసుకదర్శికి చెందిన కోలా ఏసుబాబు ఉన్నారు.


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
ఆదివారం 7 ఏప్రిల్ 2024



రంజాన్ వేళలు
ఇఫ్తార్ (ఆదివారం) : 6.23
సహరి (సోమవారం) : 4.40

ఉష్ణోగ్రతలు

ప్రాంతం	గరిష్ఠం	కనిష్ఠం
నెల్లూరు	40.5	26.0
కావలి	39.0	27.0
కందుకూరు	39.0	28.0
ఆత్మకూరు	42.0	28.0
ఉదయగిరి	43.0	26.0




వందలాదిగా ఆర్టీసీ బస్సులు.. అంతే సంఖ్యలో చిన్నాపెద్ద ప్రైవేటు వాహనాలు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల నుంచి కూడా జన సమీకరణ.. అయినా లక్షన్నర మందిని తీసుకురావలన్నది లక్ష్యం. అయితే 40 వేల నుంచి 50 వేలకు మించని జనం. వచ్చిన వారిలోనూ మొక్కుబడి స్పందన. జగన్ ప్రసంగం పట్ల నిరాసక్తి. ప్రతిపక్ష నేత చంద్రబాబుపై విమర్శల సందర్భంగా ప్రజా స్పందనకు తాపత్రయపడిన జగన్. అయినా స్పందనలేని వైనం. ఏం చేశాడో చెప్పమని చంద్రబాబుపై విమర్శలు సంధించిన జగన్ జిల్లాకు తానేమి చేశాడో, ఏం చేస్తారో చెప్పకుండానే ప్రసంగాన్ని ముగించారు. ఇదీ కావలిలో శనివారం సాయంత్రం జరిగిన సిద్ధం సభ తీరు.


ముఖ్యమంత్రి జగన్ ప్రసంగిస్తున్న సమయంలో జనం లేక ఖాళీగా ఉన్న గ్యాలరీ

పేలని జ'గన్'

- 'సిద్ధం' సభలో ప్రజాస్పందన నిల్
- సీఎం ప్రసంగంపై జనం నిరాసక్తి
- జిల్లాకు తానేం చేశాడో.. ఏం చేస్తాడో చెప్పని వైనం
- చేతులెత్తి ఇలా.. ఇలా అనాలన్నా ప్రజల్లో ముభావం
- జన సమీకరణకు సర్వశక్తులూ ఒడ్డిన వైసీపీ

నెల్లూరు, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : కావలిలో శనివారం సాయంత్రం మేము సిద్ధం సభకు 1.5లక్షల మందిని తరలించి రికార్డు సృష్టించాలని వైసీపీ నాయకులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, నెల్లూరు జిల్లాతో పాటు రాయలసీమ, ప్రకాశం జిల్లాల నుంచి కూడా జనాలను తరలించినా అనుకున్నంత మందిని తరలించలేకపోయారు. కావలి సభకు తోలిన జనం మహా అయితే 50వేల మందికి మించి లేరన్నది ప్రజావాక్కు. ఇప్పటికే పలు సిద్ధం సభలకు తరలించిన వారినే కావలి సభకూ తీసుకొచ్చారు. ఉదాహరణకు గత నెల మేదరమిట్లలో జరిగిన సిద్ధం సభకు కందుకూరు నియోజకవర్గం నుంచి భారీగా జనాలను తరలించారు. ఈ రోజు కావలి సభకు 170 ఆర్టీసీ బస్సులు, అంతకన్నా ఎక్కువ సంఖ్యలో ప్రైవేటు వాహనాల్లో మేదరమిట్లకు తోలినవారినే మళ్లీ కావలి సభకు తోలుకొచ్చినట్లు చెబుతున్నారు. రాయచోటి మొదలు పలమనేరు, చిత్తూరు, తిరుపతి ప్రాంతాల నుంచి కూడా జనాలను తీసుకొచ్చారు. వీరిలో అత్యధికులు ఇదివరకే ఆయా ప్రాంతాల్లో సిద్ధం సభలకు తరలించినవారుగా తెలిసింది.


జాతీయ రహదారిపై ఉన్న ఆర్టీసీ బస్సులు

● కనిపించని జనస్పందన

చంద్రబాబును విమర్శిస్తూ మాట్లాడిన ప్రతి మాటకు జగన్ ప్రజల నుంచి స్పందన ఆశించారు. కానీ ప్రజలు మాత్రం స్పందించలేదు. 2014, ఎన్నికల సందర్భంగా చంద్రబాబు కూటమి ఇచ్చిన హామీలు చదివి వినిపిస్తూ వాటిని చంద్రబాబు నెరవేర్చారా!? అని పలుమార్లు ప్రశ్నించారు. లేదు.. లేదు అని ప్రజల నుంచి స్పందన వస్తుందని ఆశించారు. ఇలా ఇలిలా ఇలిలా చేతులూపాలి అని మాటిమాటికి ఎడమ చెయ్యి పైకెత్తి అడ్డంగా ఊపుతూ అభినయించినా ప్రజలు మాత్రం ఎందుకనో ముభావంగా ఉండిపోయారు. జగన్ ముందు ఉన్న కొంత మంది మాత్రమే జగన్ సంజ్ఞలకు స్పందిస్తూ చేతులు ఊపారు. ఈసారి గట్టిగా రెండు చేతులు పైకెత్తి ఊపాలబ్బా అని జగన్ గట్టిగా కోరినా సభకు హాజరైన ప్రజలు పెద్దగా పట్టించుకోలేదు. ఈ ఎన్నికల యుద్ధంలో మీ బిడ్డ జగన్‌కు తోడుగా ఉండటానికి సిద్ధమేనా! అని అడుగుతున్నా! అని పెద్ద గొంతుకతో జగన్ కోరినా సభికుల నుంచి సిద్ధమే అనే మాట చాలా బలహీనంగా వినిపించడం కొత్త అంచనాలకు ఆస్కారం కలిగించింది.

● జిల్లా గురించి ప్రస్తావన ఏదీ!?

14 సంవత్సరాలు సీఎంగా పని చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలకు ఏం చేశాడని పదే పదే ప్రశ్నించిన జగన్ ఐదేళ్ల సీఎంగా తను నెల్లూరు జిల్లాకు ఏం చేశాడో మాట మాత్రం కూడా చెప్పలేకపోయారు. భవిష్యత్తులో ఏం చేస్తాడో కూడా హామీ ఇవ్వకుండానే సభ ముగించేశారు. వాస్తవానికి గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అమలైన సంక్షేమ పథకాలు మినహా జగన్ హయాంలో జిల్లాలో ప్రత్యేకంగా జరిగిన అభివృద్ధి అంటూ ఏమీలేదు. ఒక్కటంటే ఒక్క మంచి పరిశ్రమ కూడా జిల్లాకు రాలేదు సరికదా కృష్ణపట్నం పోర్టు పరిధిలోని కంటైనర్ టెర్మినల్ కూడా మూతపడి వేలాది కార్మిక కుటుంబాలు వీధినపడే పరిస్థితి వచ్చింది. టీడీపీ హయాంలో 90 శాతానికిపైగా పూర్తయిన ఒకటి రెండు సాగునీటి ప్రాజెక్టులు పూర్తయ్యాయి తప్ప ప్రధాన సాగునీటి కాలువల పనుల పరిస్థితి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అనే చందంగా తయారయ్యింది. జిల్లాలో ఏమి జరగలేదన్న సత్యం బాగా గుర్తెరిగిన కారణంగానేమో జగన్ జిల్లా ప్రస్తావనే ఎత్తకుండా సిద్ధం సభను ముగించారు.


సీఎం జగన్ ప్రసంగిస్తుండగా గ్యాలరీ గేట్లు ఎక్కి వెళ్లిపోతున్న మహిళలు


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

ఎన్నికలను సజావుగా నిర్వహిస్తాం!

- 445 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు
- సీ విజిల్ యాప్‌లో 275 ఫిర్యాదు
- రాష్ట్ర ఎన్నికల అధికారితో కలెక్టర్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), ఏప్రిల్ 6 : జిల్లాలోని 445 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ఎం హరినారాయణన్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1223 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేశామన్నారు. 18 ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నగదు, మద్యం, డ్రగ్స్ అక్రమ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. నిబంధనలు పాటించని 22 మంది వలంటీర్లను తొలగించామని, 9 మంది వలంటీర్లపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అంతేగాక 29 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించామని, 8 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. కోడ్ ఉల్లంఘించిన నలుగురు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని, మరో నలుగురుపై కేసులు నమోదు చేసి, ఒకరిని సస్పెండ్ చేశామన్నారు. ఇక సివిజిల్ యాప్ ద్వారా 275 ఫిర్యాదులు వచ్చాయని, వీటన్నిటిని పరిష్కరించినట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ లవన్న, ఏఎస్పీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

● రాజకీయ ప్రకటనలకు డిక్లరేషన్ తప్పనిసరి

రాజకీయ ప్రకటనలు ప్రచురించే ప్రింటర్లు, కరపత్రాలు, పోస్టర్లు ప్రచురించిన 48 గంటల్లో డిక్లరేషన్ ఫారాలను జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో అందజేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పెద్ద పత్రికలు, చిన్న పత్రికలు రాజకీయ ప్రకటనలు ప్రచురిస్తున్నాయని, అందుకు సంబంధించిన ఎంపెండిక్స్-ఎ, బి, పబ్లిషర్ ఆధార్ కార్డు, ప్రకటన, పాంప్లెట్, పోస్టర్ కాపీలతోపాటు సంబంధిత బిల్లు కాపీ జతపరచాలని పేర్కొన్నారు. జతపరిచిన వాటిని ఎన్నికల అధికారి కార్యాలయం లేదా, ఎంసీఎంసీ కార్యాలయంలో అందజేయాలని, లేకుంటే సెక్షన్ 127ఎ ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

● ఎన్నికల అధికారులతో సమీక్ష

నెల్లూరు(సిటీ) : నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో సిటీ, రూరల్, సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో కలెక్టర్ హరినారాయణన్ శనివారం సమీక్ష నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. జాగ్రత్తగా మాక్ పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్నాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూడాలని చెప్పారు. సెక్టోరల్ అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గాల ఆర్వోలు పాల్గొన్నారు.

పెన్షన్ పడలేదబ్బా!

- బ్యాంకుల చుట్టూ విశ్రాంత ఉద్యోగుల ప్రదక్షిణలు



ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 6 : పెన్షన్ నగదు కోసం విశ్రాంత ఉద్యోగులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మాసం ప్రారంభమై ఆరు రోజులు గడిచినా మార్చి నెల పెన్షన్ నగదు ఇంకా పలువురి ఖాతాల్లో జమ కాలేదు. ఎందుకు జమ కాలేదో తెలుసుకొనేందుకు ప్రతి రోజు బ్యాంకులు, సబ్ ట్రెజరీ కార్యాలయాలకు మండుటెండలో తిరగాల్సిన దుస్థితి నెలకొందని వృద్ధులు వాపోతున్నారు. సకాలంలో ప్రభుత్వం పెన్షన్ నగదు జమ చేయకపోవడంతో నెలవారి మందులు, ఇతరత్రా అవసరాలకు అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయగిరి సబ్ ట్రెజరీ పరిధిలో 784 మంది విశ్రాంత ఉద్యోగులు ఉన్నారు. ఇప్పటి వరకు 50 శాతం మందికి మాత్రమే ప్రభుత్వం పెన్షన్ నగదు వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలుపుతున్నారు. విషయం తెలుసుకొందామని కొందరు విశ్రాంత ఉద్యోగులు సబ్ ట్రెజరీ కార్యాలయానికి వెళ్లగా అక్కడ బిల్ స్టేటస్ సైతం ఓపెన్ కాకపోవడంతో ఊసూరుమంటూ ఇళ్లకు వెనుతిరుగుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెన్షన్ నగదు జమ చేయాలని పింఛనుదారులు కోరుతున్నారు.



తప్పని ప్రయాణ కష్టాలు

ఉదయగిరి ప్రాంతంలో వివిధ మార్గాలకు వెళ్లేందుకు బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కావలిలో సీఎం జగన్ సభకు ఉదయగిరి డిపో నుంచి 30 బస్సులను కేటాయించారు. దీంతో కావలి, నెల్లూరు, పామూరు, ఆత్మకూరు, బద్వేల్, విజయవాడ తదితర ప్రాంతాలకు బస్సులు లేక ప్రజలు బస్టాండ్ సెంటర్‌లో మండుటెండలో వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది.

- ఉదయగిరి



డివైడర్‌నే కాదు.. దేన్నైనా కూలుస్తాం !

కావలి : 'వేమంతా సిద్ధం' సభ సభ కోసం జాతీయ రహదారి డివైడర్‌ను ధ్వంసం చేశారు. కావలి సమీపంలోని జాతీయరహదారి పక్కన ఓ లేఅవుట్‌లో సీఎం జగన్ సభ నిర్వహించారు. అయితే ఆ లేఅవుట్‌లో హద్దు రాళ్లను తొలగించటంతో అక్కడ ప్లాట్లు కొన్నవారు తమ ప్లాటు ఎక్కడుందో తెలుసుకునేందుకు నానా తంటాలు పడక తప్పదు. మరోవైపు సీఎం కాన్వాయి కోసం హైవేలోని డివైడర్‌ను 30 అడుగుల దూరం పగలగొట్టారు. సీఎం సభ కోసం మేం దేన్నికైనా సిద్ధమంటూ కావలి నేతలు మరోసారి రుజువు చేశారు.


చిన్నారులతోపాటు సుమారు 30 మందిని ఎక్కించుకుని సీఎం సభకు వెళుతున్న ట్రక్కు

తీవ్ర ఒత్తిడితో చిన్నారుల విలవిల

కావలి రూరల్, ఏప్రిల్ 6 : సీఎం జగన్మోహన్ రెడ్డి శనివారం కావలిలో నిర్వహించిన సిద్ధం సభకు ప్రమాదమని తెలిసినా ఆటోలు, వ్యాన్లు, ట్రక్ ఆటోల్లో పరిమితికి మించి జనాలను ఎక్కించి తరలించారు. ఈ సభకు నగదు, మద్యం ఎరచూపి జిల్లా నలుమూలల నుంచి బస్సులు, ఇతర వాహనాల్లో ప్రజలను తరలించారు. సభకు తరలించేటప్పుడు పేర్లు రాసుకుని నగదు పంపిణీ చేస్తుండటంతో చంటి బిడ్డలను సైతం ఎత్తుకుని, ఎండన బడి వాహనాల్లో మహిళలు వచ్చారు. ప్రయాణంలో తీవ్ర ఒత్తిడితో చిన్నారులు విలవిల్లాడిపోయారు. బస్సుల్లో వచ్చిన మరికొందరు చిన్నారులు బస్సులపైకి ఎక్కి సెల్ఫీలు తీసుకున్నారు.

● చిన్నారులకు ట్యాటూలు

సభకు వచ్చిన పెద్దలతోపాటు చిన్నారులకు సిద్ధం... అంటూ ఉండే ట్యాటూ ముద్రలను వారి గుండెలపై అక్కడ వలంటీర్లుగా వ్యవహరించిన వారు ముద్రించారు. ప్రభుత్వ పథకాలతో ఉన్న క్యాలెండర్లు, జగన్ బొమ్మ ముద్రణతో అట్టకు ఏర్పాటు చేసిన బొట్టుబిళ్లలను కూడా పంపిణీ చేశారు.

ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వండి

- జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి

నెల్లూరు (వ్యవసాయం), ఏప్రిల్ 6 : రెండో పంటకు సాగునీటి లభ్యత లేకపోవడంతో జిల్లా రైతాంగం వరికి బదులుగా ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా వ్యవసాయాధికారి పి.సత్యవాణి సూచించారు. ఈ విషయమై శనివారం నెల్లూరులోని తన కార్యాలయంలో వ్యవసాయాధికారులతో ఆమె సమావేశమై మాట్లాడారు. డెల్టా ప్రాంతంతోపాటు బోర్ల కింద ఈ సీజన్‌లో జొన్న, మొక్క జొన్న, సజ్జ, వేరుశనగ, నువ్వులు, పెసర, మినుము, అలసంద తదితర అరుతడి పంటలను సాగు చేసుకోవాలని అన్నారు. ఆయా పంటలకు నీటి ఖర్చు 5 నుంచి 6 రెట్లు తక్కువగా ఉంటుందని, సాగు ఖర్చులుగా కూడా తక్కువన్నారు. ఆదాయం మాత్రం ఎకరాకి వరికి సమానంగా లేదంటే ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని చెప్పారు. వేరుశనగలో టాగ్-24, కదిరి లేపాక్షి 1812, టీసీజీఎస్-1694 రకాలు అనువైనవని చెప్పారు. పెసరలో పల్లాకు తెగులు తట్టు కునే రకాలైన డబ్ల్యు జిజి-42, ఎల్‌జిజి- 574, 607, ఐపీఎం-2-14 రకాలు అనుకూలమని నువ్వుల పంటలో వైఎల్‌ఎం-66, మినుములో టిబిజి-104, 129, ఎల్‌బిజి-632 రకాలు సాగు చేసుకోవచ్చని తెలియజేశారు. జొన్న, మొక్క జొన్న, సజ్జ పంటలు సాగు చేసుకునే రైతులు ఈసీజన్‌లో హైబ్రీడ్ రకాలను ఎంచుకోవాలని సూచించారు.

క్షేత్రస్థాయిలో అవగాహన

ఆరుతడి పంటలపై వచ్చే వారం నుంచి క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు సత్యవాణి చెప్పారు. జిల్లా వనరుల కేంద్రం అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతులతో కలిసి శిక్షణ, అవగాహన కార్యక్ర మాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒకే పంటను ముఖ్యంగా వరిని పదే పదే వేయడం వల్ల చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుందని అంతే కాకుండా సాగు ఖర్చులు పెరి గి దిగుబడులు తగ్గుతాయని చెప్పారు.


వ్యవసాయాధికారులకు సూచనలిస్తున్న డీఏవో సత్యవాణి

జగన్ భాయ్.. రంజాన్ తోఫా కహా!?

- టీడీపీ హయాంలో 'చంద్రన్న' పేరుతో పంపిణీ
- వైసీపీ ప్రభుత్వంలో అందని పండుగ సరుకులు

ఉదయగిరి, ఏప్రిల్ 6 : టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రన్న పేరుతో పండుగ రోజు ఇచ్చే నిత్యావసర సరుకులను ముస్లింలు రంజాన్ తోఫా అనేవారు. ఈ పేరు వింటే ముస్లిం మైనారిటీలకు ఎనలేని ఆనందం. రంజాన్ పండుగ రోజు పేద ముస్లింలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఈ కానుక అందజేసేవారు. పండుగను ఉత్సాహంగా జరుపుకునేవారు. అయితే, వైసీపీ ప్రభుత్వం వచ్చాక రంజాన్ తోఫాను ఆపేశారు.

● తోఫాలో ఇచ్చే సరుకులు

నాలుగు రకాల వస్తువులతో పాటు అందించే కిట్టును తెల్ల రేషన్‌కార్డు ఉన్న ముస్లిం మైనారిటీలకు అందించేవారు. అప్పటి ధరలకు అనుగుణంగా ఆ నిత్యావసర సరుకుల విలువ రూ.400 చేసేది. చంద్రన్న కిట్టులో ఐదు కేజీల గోధుమపిండి, రెండు కేజీల చక్కెర, కేజీ సేమియా, 100 గ్రాముల నెయ్యి ఉండేది. రాష్ట్ర వ్యాప్తంగా 12లక్షల ముస్లిం మైనారిటీ కుటుంబాలకు దాదాపు రూ.48 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

● తోఫాకు మొండిచేయి..

ఐదేళ్ల కిందట అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి గండి కొట్టింది. రంజాన్ తోఫాను రద్దు చేసింది. అంతేకాదండోయ్.. వైసీపీ పాలనలో ఒక్క పండుగకు కూడా తోఫాలు అందించక పోవడంపై ముస్లింలు మండిపడుతున్నారు.



టీడీపీ పాలనలో ముస్లింలకు అందజేసిన రంజాన్ తోఫా కిట్టు

పేదల పొట్ట కొట్టారు

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముస్లిం మైనారిటీలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తోంది. మాకు అందాల్సిన సంక్షేమ పథకాలు, కార్పొరేషన్ల ద్వారా అందాల్సిన సబ్సిడీ రుణాలు రద్దు చేసింది. రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని చంద్రబాబు ప్రవేశపెట్టిన రంజాన్ తోఫా దూరం చేయడం విచారకరం.

- రహంతుల్లా, ఉదయగిరి

తోఫాతో పండుగ చేసుకునే వాళ్లం

టీడీపీ పాలనలో అందించిన రంజాన్ తోఫాతో మాలాంటి పేదలు, ఆర్థిక ఇబ్బందులు పడే మధ్యతరగతి వారు పండుగను బాగా జరుపుకునే వాళ్లం. మంచి పిండి వంటలు చేసుకుని కుటుంబంతో ఆనందంగా గడిపేవాళ్లం. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రంజాన్ తోఫాను నిలిపివేసింది. మంచి పని ఎవరు చేసినా దాన్ని అమలు చేయాలే గాని ఆపకూడదు.

- జన్నత్, ఉదయగిరి

టీడీఆర్ బాండ్లపై ఇప్పుడేమంటారు?

- రూ. 4 వేల కోట్ల అవినీతిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి
- నిందితులను వెంటనే అరెస్టు చేయాలి : టీడీపీ నేత ఆనం


టీడీఆర్ పత్రాల నకళ్లను దహనం చేస్తున్న ఆనం వెంకటరమణారెడ్డి

నెల్లూరు(వైద్యం) ఏప్రిల్ 6 : తిరుపతి రోడ్ల విస్తరణలో టీడీఆర్ బాండ్లపై వస్తున్న అవినీతి ఆరోపణలపై స్పందించిన మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మి వెంటనే భూసేకరణను ఆపేయాలని నోటీసులు జారీ చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తెలిపారు. నెల్లూరు లోని టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, ఆయన కుమారుడు అభినయ్‌రెడ్డి ఈ వ్యవహారంలో రూ. 10వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని గతంలో తాను వెల్లడించానన్నారు. అయితే ఇప్పుడు శ్రీలక్ష్మి ఇచ్చిన నోటీసులకు వారు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. 17 రోడ్ల కోసం 376 టీడీఆర్ బాండ్లు తయారు చేసి రూ. 4వేల కోట్లు అవినీతికి శ్రీకారం చుట్టారని ఆనం ఆరోపించారు. ఇందులో రూ. 2వేల కోట్లు ఇప్పటికే బాండ్ల రూపంలో కొనుగోలు చేశారని వెల్లడించారు. జరిగిన అవినీతిపై విచారణ చేయించి దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కరుణాకరరెడ్డి, అభినయరెడ్డిపై రెవెన్యూ రికవరీ యాక్టు అమలు చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఇందులో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు రోహిత్‌రెడ్డిల ప్రమేయం కూడా ఉందని చెప్పారు. అప్పటి కలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరిత కూడా అవినీతిలో భాగస్తులేనని తెలుస్తోందన్నారు అలాగే ఆర్డీవో నరసారెడ్డి, రిజిస్ట్రార్, సర్వేయర్‌లకు ఇందులో ప్రమేయం ఉన్నట్లు తెలుస్తున్నదని ఆయన విమర్శించారు. కాగా మరో 2 నెలల్లో టీడీపీ కూటమి అధికారంలోకి రావటం ఖాయమని, తిరుపతి టీడీఆర్ బాండ్లపై పూర్తిస్థాయి విచారణ చేపడతామని ఆనం హెచ్చరించారు. భూములు ఇచ్చి నష్టపోయిన బాధితులకు తమ ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని ఆనం భరోసా ఇచ్చారు.

మన ప్రభుత్వమే వస్తుంది.. అందరి కష్టాలు తీరుతాయి !



సంగసానిపల్లెలో మహిళలకు కరపత్రాలను అందజేస్తున్న కాకర్ల సురేష్



సీతారామపురంలో దుస్తులు ఇస్త్రీ చేస్తూ...

● ఉదయగిరికోటను పర్యాటక కేంద్రంగా మారుద్దాం
● నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్

సీతారామపురం, ఏప్రిల్ 6: ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఈ మారు వచ్చేది చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ అని.. అనంతరం మనందరి కష్టాలు తీరి ఉపాధి దొరుకుతుందని ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన సంగసానిపల్లెలో పర్యటించి ఎస్సీ ఎస్టీ కాలనీలలో గడపగడపకు తిరిగారు. వారి ఇంటిలోపలికి వెళ్లి కింద కూర్చొని వారి కష్టాలను విన్నారు. అవ్వ, తాతలను ఆప్యాయంగా పలకరించారు. తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించండి అని వేడుకున్నారు. నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఈ ఎన్నికలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం సీతారామపురం పట్టణంలో ప్రధాన రహదారి వెంబడి ప్రచారం నిర్వహిస్తూ ప్రతి దుకాణందారుడు వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వ్యాపార కష్టనష్టాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇస్త్రీ తోముతున్న తమ్ముడు వద్దకు వెళ్లారు. సురేష్ అన్న.. ఇది చంద్రన్న ఇచ్చిందే అని తెలిపాడు. టీడీపీ ప్రభుత్వంలో రజకులకు చంద్రబాబునాయుడు అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేశాడు. ఇప్పుడు మమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడని వాపోయారు. త్వర లో మన టీడీపీ ప్రభుత్వం వస్తుందని దిగులు చెందకని ఆయనకు సర్దిచెప్పుకుంటూ ముందుకు ప్రచారం నిర్వహించాడు. కొంచెం ముందుకు వెళ్లగానే చికెన్ దుకాణంలో తమ్ముడికి సహాయంగా చికెన్ కొట్టి, అక్కకు సహాయంగా గరిట తిప్పారు కాకర్ల సురేష్ ఈ విధంగా ఎర్రటి ఎండను సైతం లెక్క చేయక ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. పల్లె జనం ఆయన వెంట నడుస్తూ జై చంద్రన్న.. జైజై కాకర్ల సురేష్ అంటూ జేజేలు కొట్టారు. కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు చింతల శ్రీనువాసులు, మండల కన్వీనర్ కప్పా ప్రభకర్ రాజు, సీతారామపురం ఎంపీటీసీ తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, చేన్నకేశవులు, జనసేన నియోజకవర్గ నాయకులు బోగినేని కాశిరావు, సీతారామపురం సర్పంచ్ భాగ్యకుమారి, జనసేన మండలాధ్యక్షుడు పాలిశెట్టి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ కలివెల జ్యోతి, జాషువా, సర్పంచ్‌లు వెంకటసుబ్బయ్య, ఆదినారాయణ, చంద్రరెడ్డి, వార్డు నెంబర్ తోట మనోజ్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా..

ఉదయగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదిస్తే అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం రాత్రి పుల్లాయపల్లి, బోడబండ, అన్నంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో సాగు, తాగునీటి కష్టాలు తీర్చడంతో పాటు వలస నివారణకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు తనకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్, టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న, నాయకులు పోకల ప్రభాకర్‌రెడ్డి, చింతల శ్రీను, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుల్లాయపల్లిలో కరపత్రాలు పంచుతున్న కాకర్ల సురేష్

టీడీపీలోకి సాగరం ఎంపీటీసీ

అనంతసాగరం, ఏప్రిల్ 6: స్థానిక బీట్-1 ఎంపీటీసీ సభ్యురాలు రాపూరు సుజాతమ్మ శుక్రవారం తన అనుచరులతో కలిసి టీడీపీలో చేరారు. ఆత్మకూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.

నేడు ఆత్మీయ సమావేశం

మర్రిపాడు, ఏప్రిల్ 6: టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు ఆరికట్ల జనార్దన్‌నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. మర్రిపాడులోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నివాసంలో జరిగే సమావేశానికి మాజీ మంత్రి, ఆత్మకూరు టీడీపీ అభ్యర్థి ఆనం, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



నగదును అందజేస్తున్న కంచి పరమేశ్వరరెడ్డి

ఆత్మకూరు, ఏప్రిల్ 6: మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన మూడు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.30వేలను శనివారం కంచి పరమేశ్వరరెడ్డి అందజేశారు. అంతకుముందు 11వ వార్డు పరిధిలోని పులిమి నారాయణరెడ్డి, 22వ వార్డులో పొంగూరు రమణమ్మ, 23వ వార్డులో తాళ్ల వెంగయ్య కుటుంబాల సభ్యులను పరామర్శించారు. కష్టకాలంలో తమకు ఆర్థిక సాయం అందజేసిన సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వరరెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.

రోడ్లపైనే మురుగునీరు

● పట్టించుకోని పంచాయతీ అధికారులు

ఏఎస్ పేట: దోమల నివారణకు గతంలో మండలానికి రెండు ఫాగింగ్ యంత్రాలను ఏర్పాటు చేశారు. వచ్చిన ఏడాది మాత్రమే కొద్ది రోజులు గ్రామాల్లో ఫాగింగ్ నిర్వహించారు. అనంతరం ఆ యంత్రాలు మాయం అయ్యాయి. దీంతో దోమలు ప్రబలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో పరిశుభ్రత లోపించడంతో ఫాగింగ్ లేకపోవడంతో దోమలు ప్రబలుతున్నాయి.దోమలు ఎక్కువగా నిల్వ నీటిలో గుడ్లు పెట్టి సంతానాన్ని ఉత్పత్తి చేస్తాయి. దీంతో గ్రామాల్లో ఇళ్లలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటుంటారు.కానీ ఏ ఎస్‌పేటలో రోడ్డు విస్తరణలో భాగంగా ఆరునెలలు క్రితం రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురికి కాలువలను ధ్వంసం చేశారు.దీంతో మురుగు నీరు రోడ్లపై చేరింది. కాలువల కోసం తవ్విన గుంతలతో మురుగు నీరుపారే అవకాశం ఉండడంతో దోమలు ప్రబలుతున్నాయి. ఇటీవల వాటి బెడద ఎక్కువగా ఉందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు.

సహకార సంఘాల్లోనూ ఆన్‌లైన్ సేవలు



కంప్యూటరీకరణ పనులను పరిశీలిస్తున్న తిరుపతయ్య

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 6: జిల్లాలోని 78 ప్రాథమిక సహకార సంఘాల్లో త్వరలో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు జిల్లా కోఆపరేటివ్ ఆడిట్ అధికారి కె.తిరుపతయ్య తెలిపారు. శనివారం స్థానిక కొట్టాలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించి కంప్యూటరీకరణ పనులు తనిఖీ చేసి మాట్లాడారు. సంఘం లావాదేవీలన్నీ ఆన్‌లైన్ ద్వారా జరుగుతాయన్నారు. సహకార సంఘాల రిజిస్టర్ ఆదేశాల మేరకు ర్యాండమ్ తనిఖీలో భాగంగా రికార్డుల కంప్యూటరీకరణను చేపడతామని చెప్పారు. కార్యక్ర మంలో సబ్ డివిజనల్ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ పి.శ్రీనివాసరెడ్డి, ఆడిటర్ కె.సుబ్రహ్మణ్యం, సీఈవోలు పోలయ్య, రత్తయ్య, శ్రీను, సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉదయగిరి కాంగ్రెస్ అభ్యర్థిపై ఫిర్యాదు



ఏఐసీసీ పరిశీలకుడికి వినతిపత్రం అందజేస్తున్న రమేష్‌నాయుడు

ఉదయగిరి రూరల్, ఏప్రిల్ 10: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సోము అనిల్‌కుమార్ రెడ్డిపై ఆ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు దుద్దుకూరి రమేష్ నాయుడు శనివారం నెల్లూరు ఇందిరాభవన్‌లో ఏఐసీసీ పరిశీలకుడు శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల నుంచి అధిష్ఠానం సూచిస్తున్న కార్యక్రమాలను నియోజకవర్గంలో చేపడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి టిక్కెట్టు ఇవ్వకుండా ఇటీవల పార్టీలో చేరిన వారికి టిక్కెట్టు ఇవ్వడం దారుణమన్నారు. రూ.25లక్షలు వెచ్చించి టిక్కెట్టు కొనుగోలు చేశానని అభ్యర్థే చెప్పడం దారుణమన్నారు. నియోజకవర్గ సరిహద్దులు తెలియని వ్యక్తికి టిక్కెట్టు ఇస్తే ఎలా విజయం సాధిస్తారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జాబితాను పునఃపరిశీలించి కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న నిజమైన కాంగ్రెస్ నాయకులకు టిక్కెట్టు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.



మండువేసవిలో మంచుకురిసెను!

పగలంతా భానుడు భగ్గుమంటున్నా ఉదయంపూట మంచుదుప్పటి ఆహ్లాదపరుస్తోంది. శనివారం తెల్లవారుజామున 4 నుంచి మంచు కురుస్తుండగా ఉదయం 7 గంటలకు కూడా మంచుతెరలు వీడటం లేదు. మంచు ప్రభావంతో లింగసముద్రంలో రోడ్లపై ఎదురుగా ఏముందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో వాహనదారులు లైట్ల వెలుగుల్లో రాకపోకలు సాగించాల్సి వచ్చింది. ఈ చల్లటి వాతావరణంలో ప్రజలు సేద తీరారు. అయితే పగలు వేడిగాలులతో కూడిన ఎండ, రాత్రి వేళ సెగ ఉండటంతో ఇబ్బంది పడ్డారు.

- లింగసముద్రం

భక్తిశ్రద్ధలతో షబ్-ఏ-ఖదర్



ఉదయగిరి, ఏప్రిల్ 6: పట్టణంతోపాటు బిజ్జంపల్లి, పుల్లాయపల్లి, వెంగళరావునగర్, గండి పాళెం, దాసరిపల్లి, అయ్యవారిపల్లి గ్రామాల్లోని మసీదుల్లో శనివారం ముస్లిం సోదరులు షబ్-ఏ-ఖదర్ సందర్భగా రాత్రంతా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్దలు ఖురాన్ సందేశం ఇచ్చారు. ఈ పవిత్రమైన రోజున ప్రవక్త మహమ్మద్ అవతరించిన రోజు అని తెలిపారు. అనంతరం మసీదుల్లో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

అనంతసాగరం: పవిత్ర రంజాన్ మాసంలోని షబే ఖదర్ వేడుకలను ముస్లిం సోదరులు శనివారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతేక నమాజులో పాల్గొన్నారు. మసీదులకు విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలీమ్, ఇమామ్‌లు రంజాన్ ప్రాముఖత్యను వివరించారు.

బెడుసుపల్లి వద్ద 18 మద్యం సీసాల పట్టివేత

అనంతసాగరం, ఏప్రిల్ 6: మండలంలోని బెడుసుపల్లి రోడ్డు వద్ద శనివారం పోలీసులు చేపట్టిన తనిఖీలో 18 మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. కొత్తపల్లికి చెందిన కే.కిష్టయ్య అనంతసాగరం నుంచి మద్యాన్ని తరలిస్తుండగా అనుమానించి అతన్ని తనఖీ చేసి వాటిని స్వాధీనం చేసు కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మస్తాన్ తెలిపారు.

కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

నృసింహుడి ఆశీస్సులతో విజయం సాధిస్తా : ఇంటూరి

వలేటివారిపాలెం, ఏప్రిల్ 6 : లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో అటు రాష్ట్రంలోనూ ఇటు కందుకూరులోనూ టీడీపీ విజయం సాధిస్తుందని కందుకూరు టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామిని శనివారం ఇంటూరి తన సతీమణి సౌజన్యతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం కొండకింద ముఖద్వారం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలకొండలో ఏళ్లతరబడి నెలకొన్న ఇంటి స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే చిరువ్యాపారుల సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదాల లక్ష్మీనరసింహ, గొట్టిపాటి హరికృష్ణ, పరిటాల భాస్కర్‌రావు, వలేటి నరసింహం, కాకుమాను హర్షకుమార్, పొడపాటి నరసింహం పాల్గొన్నారు.



వలేటివారిపాలెం : మాలకొండలో పూజలు చేస్తున్న నాగేశ్వరావు

● జోరుగా ప్రచారం

మండలంలోని మాలకొండ, అయ్యవారిపల్లె, రామలింగాపురం, చుండి, కాకర్లవారిపాలెం గ్రామాల్లో శనివారం ఇంటూరి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కనిగిరి ప్రజలు బుర్రాను భరించలేక పోవడంతో కందుకూరు పంపించినట్లు ఎద్దేవా చేశారు. కాగా ఇంటూరి నాగేశ్వరావుకు ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు : టీడీపీలో చేరిన వారితో ఇంటూరి

● టీడీపీలోకి వలసలు

కందుకూరు : నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు ఆపార్టీని వీడి శనివారం టీడీపీలో చేరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో వారు టీడీపీలో చేరగా, వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘానికి చెందిన దాసరి వెంకటరావు, పాలకుర్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలు ఎస్సీ, ఎస్టీ కుటుంబాల వారు, కందుకూరుకి చెందిన ఆర్యవైశ్యులు అప్పల సుబ్రహ్మణ్యం, అప్పల మురళీకృష్ణ కుటుంబాలు, వలేటివారిపాలెం మాజీ ఎంపీపీ సలహాదారు బండారు సోమరాజు, నూకవరానికి చెందిన దాచర్ల రాఘవ తదితరులు ఉన్నారు.

● వైసీపీకి పెద్ద షాక్

కందుకూరు మండలంలోని మహదేవపురం గ్రామస్థులు టీడీపీకి జై కొట్టారు. మాజీ ఎంపీపీ సలహాదారు గుళ్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని 120 కుటుంబాల వారు శనివారం సాయంత్రం టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ నాగేశ్వరరావు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా డెయిరీ మాజీచైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, ఎస్వీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ. 8,62,544

వలేటివారిపాలెం, ఏప్రిల్ 6 : మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ. 8,62,544 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కే.బీ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలు.. అష్టోత్తరం టికెట్ల ద్వారా రూ. 6,450, కుంకుమార్చన ద్వారా రూ. 20,680, వివాహాల ద్వారా రూ. 3 వేలు, తలనీలాల ద్వారా రూ. 27,400, వాహనపూజల ద్వారా రూ. 2,960, ప్రత్యేకదర్శనం ద్వారా రూ. 1,81,100, స్థలపురాణం పుస్తకాల విక్రయం ద్వారా రూ. 9,80, రూముఅద్దెల ద్వారా రూ. 26,280, కవర్ల ద్వారా రూ. 4,800, లడ్డూ ప్రసాదం ద్వారా రూ. 1,74,865, అన్నదానం ద్వారా రూ. 3,66,029, విరాళా ద్వారా రూ. 48 వేలు ఆదాయం లభించిందన్నారు.

వలంటీరు రాజీనామా

వలేటివారిపాలెం, ఏప్రిల్ 6 : వలేటివారిపాలెంలో గ్రామ సచివాలయం పరిధిలోని వలంటీర్ కూచిపూడి బ్రహ్మయ్య శనివారం రాజీనామా చేశాడు రాజీనామా పత్రాన్ని పంచాయతీ కార్యదర్శి స్వాతికి అందజేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

రాజీనామా.. అంతలోనే ఉపసంహరణ

కొండాపురం, ఏప్రిల్6: టీడీపీ మండల కన్వీనర్ మామిళపల్లి ఓంకార్ వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. అనంతరం జిల్లా నేతల సూచనలతో పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి చేజెర్ల వెంకటేశ్వర్లు రెడ్డి కొండాపురంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమై చర్చించారు. అందరి అభిప్రాయం మేరకు ఓంకార్ తన రాజీనామాను ఉపసంహరించుకోవాలని కోరగా, ఆయన అంగీకరించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల వెంకట్, గంటా నరసింహులు, యారవ క్రిష్టయ్య, చెరుకూరు వెంకటాద్రి, దామా మహేశ్వరరావు, పోలినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

635 పొగాకు బేళ్ల కొనుగోలు

కలిగిరి, ఏప్రిల్ 6 : స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శనివారం రైతులు మొత్తం 733 పొగాకు బేళ్లను తీసుకువచ్చారు. వేలంలో 11 కంపెనీ ప్రతినిధులు పాల్గొని 635 బేళ్లను కొనుగోలు చేశారు. నోసేల్- 11, నో బిడ్-62, సీఆర్-15, జంపింగ్ లాడ్స్- 10 కారణాలతో 98 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.231, కనిష్ఠ ధర రూ.220 సగటు ధర రూ.229.15గా నమోదయినట్లు వేలం నిర్వహణాధికారి మహేష్ కుమార్ తెలిపారు.

కోవూరుపల్లి పీహెచ్‌సీ తనిఖీ

బిట్రగుంట, ఏప్రిల్ 6: బోగోలు మండలం కోవూరుపల్లి పీహెచ్‌సీని శనివారం జిల్లా క్షయ, కుష్ఠు నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్‌వల్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, ఇతర గదులను ఆయన పరిశీలించారు. ఇంటింటి సర్వేపై వైద్యులు జీ. హారిక, నిత్యప్రశాంతి, సూపర్‌వైజర్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రావణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలను విస్మరించిన వైసీపీ ప్రభుత్వం



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ మైనార్టీ నాయకులు

కావలిటౌన్, ఏప్రిల్ 6: వైసీపీ ప్రభుత్వం ముస్లింలను విస్మరించిందని, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందించింది టీడీపీనేనని పలువురు మైనార్టీ నేతలు పేర్కొన్నారు. శనివారం ముసునూరులోని టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం మైనార్టీలకు ఏం చేసిందో చెప్పాలన్నారు. చెప్పుకునేందుకు ఏమీ లేకనే ఇమామ్‌లకు అర్థం తెలియని వారు, ఉర్దూ తెలియని వారు టీడీపీ నేతలను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. నెల్లూరు సిటీలో నారాయణపై ఎవరైనా ఓడిపోతారన్న భయంతో మైనార్టీకి టికెట్ ఇచ్చి మైనార్టీలపై ప్రేమ ఉన్నట్లు బిల్డప్ ఇవ్వడం ముస్లింలు గమనిస్తున్నారని వారు పేర్కొన్నారు.సమావేశంలో మైనార్టీ నేతలు అబ్దుల్ రహీం, ఖాదర్ బాష, అన్సర్, హజరత్, ఎస్‌కె రఫీ, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

జీతాల బకాయిలు చెల్లించాలి

కావలిటౌన్, ఏప్రిల్ 6: మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నేతలు శనివారం మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. అనంతరం సీఐటీయూ గౌరవాధ్యక్షుడు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మికులకు రెండు నెలల జీతాలు రావాల్సివుందని, సమ్మెకాలం జీతం, పండగ అడ్వాన్స్ ఇంత వరకు ఇవ్వలేదన్నారు. కమిషనర్ జోక్యం చేసుకుని కార్మికుల జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు తురక శీనయ్య, ఒంగోల్ రమేష్, పోలయ్య, కే బాబు తదితరులు పాల్గొన్నారు.

రమేష్ కుటుంబ సభ్యులకు పసుపులేటి పరామర్శ



రమేష్ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న పసుపులేటి సుధాకర్

బిట్రగుంట, ఏప్రిల్ 6: : బోగోలు మండలం ఏబీకండ్రిక పంచాయతీకి చెందిన డమ్ము రమేష్ (42) మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను శనివారం కావలి స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ పరామర్శించారు. రమేష్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రమేష్ ఇద్దరు చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట పసుపులేటి వెంకటేశ్వర్లు, పీ.కృష్ణ, వెంకటరమణయ్య, మాధవ్, ప్రత్యూష్, హర్షవర్ధన్ తదితరులు ఉన్నారు.

నూనె అవినాష్‌కు నివాళులు

కావలిటౌన్ : అభయం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నూనె మోహన్ కుమారుడు నూనె అవినాష్ ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో శనివారం ఆయన నివాసానికి కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవా తత్పరుడు నూనె మోహన్ కుమారుడు అకాల మృతి తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఆయన మృతి తీరని లోటని పేర్కొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : సబ్ కలెక్టరు



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టరు విద్యాధరి

కందుకూరు, ఏప్రిల్ 6: ఎన్నికల కమిషన్ నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని కందుకూరు సబ్ కలెక్టరు జీ విద్యాధరి హెచ్చరించారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో ఆమె గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో, సెక్టార్ ఆఫీసర్లతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. రాజకీయ పార్టీలు స్వీయనియంత్రణతోపాటు నిబంధనలు పాటించాలని సూచించారు. అనంతరం సెక్టార్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎక్కడా నిబంధనల అతిక్రమణ జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నియోజకవర్గంలో 55 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని, అక్కడ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు పోలింగ్‌రోజు పటిష్ఠమైన భద్రతను ఏర్పాటుచేస్తామని ఆమె తెలిపారు.

వైసీపీ నుంచి జనసేనలో చేరిక



జనసేనలో చేరిన వారితో మనుక్రాంత్‌రెడ్డి

జలదంకి, ఏప్రిల్6: మండలంలోని దాసరిఅగ్రహారం గ్రామానికి చెందిన 30కుటుంబాలు జనసేనలో చేరాయి. నెల్లూరులోని జనసేన కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి సమక్షంలో వీరు పార్టీ కండువాలు వేసుకున్నారు. వైసీపీ నుంచి జనసేనలో చేరిప వారిలో క్రిష్ణారావు, మాధవరావు,, తోట మాల్యాద్రి, పవన్, సురేష్, రామయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నేతలు కొట్టే వెంకటేశ్వర్లు, నిమ్మలపల్లి రామ్‌చైతన్య పాల్గొన్నారు.

మౌలిక వసతులు లేక ప్రజల ఇక్కట్లు



ఎన్నికల ప్రచారంలో బీద గిరిధర్ తదితరులు

అల్లూరు, ఏప్రిల్ 5 : మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన అల్లూరు బీసీ కాలనీ, రజక కాలనీ, గాంధీకాలనీ, కట్టకింద అరుంధతీయవాడల్లో పర్యటించారు. ఆయన వెంట కావ్య కృష్ణారెడ్డి అల్లుడు వాకాటి బినీత్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మేనల్లుడు ఎ.చందన్‌రెడ్డి కూడా ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బండి శ్రీనివాసులురెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, సామంతుల పరంధామరెడ్డి, కత్తుల శ్రీకాంత్, నజీర్‌బాషా పాల్గొన్నారు.

మాలేపాటి ఎన్నికల ప్రచారం



ప్రచారంలో మాలేపాటి తదితరులు

బిట్రగుంట (దగదర్తి) ఏప్రిల్ 6: కావలి నియోజకవర్గ టీడీపీ నాయకుడు మాలేపాటి సుబ్బానాయుడు శనివారం దగదర్తి మండలంలోని పలు పంచాయతీల్లో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి టీడీపీ కరపత్రాలు అందచేశారు. ఆయన వెంట నాయకులు అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరినాయుడు, మల్లికార్జునరెడ్డి, పలువురు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు. కాగా మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, మండల ఇన్‌చార్జి దగ్గుమాటి వేణుగోపాల్‌రెడ్డిలు శనివారం బోగోలు మండలం ఏనుగులబావి పంచాయతీలో ప్రచారం చేశారు. నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యేగా కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వంటేరు ప్రసన్న, పంది శ్రీనివాసులు, వెంకయ్య, యల్లమ్మ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.